


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 260 వెల : 4 సోమవారం 08 సెప్టెంబర్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# రైతులను పరామర్శించేందుకు
# పంజాబ్‌లో 9న మోదీ పర్యటన



**న్యూఢిల్లీ:** పంజాబ్‌లో గత ఏభై ఏళ్లలో కనీవినీ ఎరుగని విధంగా వరదలు బీభత్సం సృష్టించడం, పెద్దఎత్తున ఆస్తి, పంటనష్టం సంభవించడం, లెక్కకు మిక్కిలిగా నిరాశ్రయులు కావడంతో ఆ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. సహాయ, పునరావాస కార్యక్రమాలు, అక్కడి పరిస్థితిని సమీక్షించేందుకు సెప్టెంబర్ 9న ఆయన పంజాబ్‌లో పర్యటించనున్నట్టు బీజేపీ పంజాబ్ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. గురుదాస్‌పూర్‌లో ప్రధాని పర్యటించి వరద బాధిత ప్రజలు, రైతులను కలుసుకుంటారని పేర్కొంది. బాధితులను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటారని వివరించింది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పంజాబ్ ప్రజలకు అండగా నిలుస్తుందని, కష్టకాలంలో పూర్తి సహకారాన్ని అందిస్తుందని, ఇందుకు ప్రధాని పంజాబ్‌లో పర్యటించనుండటమే నిదర్శనమని బీజేపీ పంజాబ్ యూనిట్ తెలిపింది.పంజాబ్ వరదలుకాగా, ప్రధాన మంత్రి వర్షబాధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పర్యటించనున్నట్టు ప్రభుత్వ వర్గాలు ఇంతకుముందు తెలిపాయి. జమ్మూకశ్మీర్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో పర్యటించి వరద పరిస్థితి, సహాయ కార్యక్రమాలను సమీక్షిస్తారని పేర్కొన్నాయి. తూర్పు భారతదేశంలో ఎడతెరిపి లేని వర్షాలు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడి 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. కాగా, వరదల ప్రభావం పంజాబ్ రాష్ట్రంపై తీవ్రంగా ఉంది. సుమారు 1,650 గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నారు. 1.75 లక్షల హెకార్ట పంట దెబ్బతింది. బియాస్, సట్లజ్, రావి, ఘగ్గర్ నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. గురుదాస్‌పూర్ జిల్లాపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. 1.45 లక్షల నివాసులపై ప్రభావం పడింది. ఆ తర్వాత వరదల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్, ఫజిల్కా ఉన్నాయి. పంజాబ్‌లో 37 మంది మరణించగా, ముగ్గురి జాడ గల్లంతైంది. సెప్టెబర్ 7 వరకూ అన్ని విద్యాసంస్థలను మూసేశారు. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ యుద్ధ ప్రాతిపదికన సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. గత ఐదురోజులుగా పంజాబ్‌లో వర్షాలు పడుతుండటంతో పరిస్థితి మరింత విషమిస్తోంది.

# ఈసీ పదేళ్లుగా ఓట్ల చోరులను
# కాపాడుతూ వస్తోంది



**న్యూఢిల్లీ:** భారత ఎన్నికల సంఘం పై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పదేళ్లుగా ఈసీ ఓట్ల చోరులను కాపాడుతూ వస్తోందని, కీలక సమాచారాన్ని దాచి పెట్టిం దని ఆరోపించారు. 2023లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కు ముందు ఓటరు జాబితా నుంచి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలక డేటాను ఇప్పటికీ ఎన్నికల సంఘం బయటపెట్టలేదన్నారు.మే 2023 కర్ణాటక ఎన్నికలకు ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నా లను తమ పార్టీ బయటపెట్టిందని ఖర్గే చెప్పారు. అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారన్నారు. ఓటర్లను మోసం చేయడానికి జరిగిన భారీ ప్రయత్నానికి స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి, ఓట్ల చోరీ వెనక ఉన్న వారిని ఈసీ సమర్థంగా రక్షించిందన్నారు .ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోందని ఖర్గే చెప్పారు. అందుకు చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదని విమర్శించారు. నాడు కర్ణాటకలో చేసిన విధంగా ప్రస్తుతం బీహార్‌లోనూ ఓట్ల చోరీకి పాల్పడేందుకు కేంద్రం, ఈసీ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఓట్ల చోరీ ద్వారా గెలిచేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు.మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఓట్ల చోరీ చేసిందని, బీహార్‌లో మాత్రం బీజేపీ, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయని వ్వబోమని అన్నారు. త్వరలో ఎన్డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం చెప్పారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బీహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతున్నదని తెలిపారు.

## మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ బృహత్ ప్రక్రియకు పునాది: ఆర్థిక మంత్రి నిర్మలా



**న్యూఢిల్లీ:** సంక్లిష్టంగా ఉన్న జీఎస్టీని సరిదిద్దాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ సంస్కరణలనే బృహత్ ప్రక్రియకు పునాది పడిందని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల పరోక్ష పన్ను విధానాన్ని సమూలంగా మార్చడం కోసం బ్యాక్‌గ్రౌండ్‌లో తమ బృందం చేసిన సమాంతర పనుల్ని గుర్తుచేసుకున్నారు.2024 జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సమయంలో జీఎస్టీపై తొలిసారి మోదీ తనకు సూచన చేశారని నిర్మల తెలిపారు. 'ఒకసారి జీఎస్టీని పరిశీలించండి, రేట్లలో ఇంత గందరగోళం ఎందుకు ఉంది. వ్యాపారాల్ని ప్రోత్సహించేలా విధానాల్లో మార్పులు తీసుకురండి' అని మోదీ తనకు సున్నితంగా చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాతే 4 శ్లాబ్?ల జీఎస్టీ విధానంలోని లోపాలు, ఎంఎస్?ఎంఈలు, స్టార్టప్‌లకు అనుమతుల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించే పనిలో తమ బృందం నిమగ్నమయ్యిందని వివరించారు.ఇన్‌కమ్ ట్యాక్స్‌లో మార్పులు తెస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపొందిస్తున్న సమయంలోనూ 'మీరు జీఎస్టీపై పనిచేస్తున్నారు కదా' అంటూ మోదీ తనను మరోసారి అడిగారని నిర్మల చెప్పారు.

# కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు
# చెడ్డపేరు తెచ్చారు.



**కామారెడ్డి:** జిల్లా కేంద్రంలో ఐదుగురు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాలను సందర్శించారు. బీసీ డిక్లరేషన్ సభకు ఇందిరా గాంధీ స్టేడియం స్థలం సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా డిగ్రీ కళాశాల మైదానం పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సభా స్థలాన్ని ఫైనల్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారు..ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.. భారీ వర్షాలకు కామారెడ్డిలో చాలా నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద పరిశీలనకు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ గురించి మాట్లాడినట్లు గుర్తు చేశారు. బీసీ డిక్లరేషన్‌కు తానే బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తయిన రోజైనా.. ఈనెల 15న సభ పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డిలోనే భారీ సభకు ప్లాన్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్ని వర్గాల నాయకులు బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.బండి సంజయ్‌కు సవాల్..బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టం కాకుండా.. బీజేపీ నాయకులు ఆపుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ నాయకులు దేవుడి పేరిట ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళని విమర్శించారు. తాము పూజలు చేస్తాం, గుళ్ళకు వెళ్తాం.. కానీ దేవుళ్ళ పేరిట ఓట్లు అడగమని ధీమా వ్యక్తం చేశారు. బీసీల రిజర్వేషన్ వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బండి సంజయ్ నడవడి, నిర్ణయం బీసీ బిడ్డలాగా లేదని మండిపడ్డారు. తనని సెక్యూరిటీ కోసం తిరుగుతున్న అని అంటున్న.. బండి సంజయ్‌కు ఇద్దరం సెక్యూరిటీ వదిలేసి జనంలో తిరుగుదాం రా.. అని సవాల్ విసిరారు. బీసీ బిడ్డగా రిజర్వేషన్లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు.

## మూసీ పునరుజ్జీవన పథకంలో కీలక అడుగు



**హైదరాబాద్, సెప్టెంబర్ 07:** మూసీ పునరుజ్జీవన పథకంలో కీలక అడుగు పడింది. గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్ 2, 3 పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకంలో భాగంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 7,360 కోట్లతో హామ్ విధానంలో ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రప్రభుత్వం చేపట్టనుంది.రెండేళ్లలో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలించనున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు నింపడంతో పాటు మూసీ పునరుజ్జీవనానికి 2.5 టీఎంసీలు కేటాయింపులు జరపనుంది. మిగతా 17.50 టీఎంసీలు హైదరాబాద్ తాగు నీటి అవసరాలకు వినియోగించనున్నారు.ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి వాటా పెడుతుండగా.. 60 శాతం నిధులను కాంట్రాక్ట్ కంపెనీ సమకూర్చనుంది.

# మాకు ఇందిరమ్మ ఇళ్లు వద్దు



**సిద్దిపేట:** తెలంగాణలో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇళ్లు మంజూరైనప్పటికీ.. లబ్ధిదారుల్లో చాలామంది నిర్మాణాలు ప్రారంభించడానికి వెనుకడుగు వేస్తున్నారని తెలుస్తోంది. ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేకపోవడం, ఆర్థిక సమస్యలు, కుటుంబంలో ఒకరిద్దరు అన్నదమ్ముళ్లు ఉంటే.. ఎవరికో విడతలో ఇళ్లు మంజూరైనప్పటికీ.. పలువురు లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించలేదు. ఇందులో ముఖ్యంగా కొంతమంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి సొంత స్థలం లేదు. వెనుకాడుతున్నారు. పునాది తీయడానికి కూడా డబ్బులు లేకపోవడం, నిర్మాణానికి అవసరమైన పెటుబడి సమకూర్చుకోలేకపోవడం వంటివి ముఖ్య కారణాలుగా ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో మొదటి విడతలో మంజూరైన 2,658 ఇళ్లలో 1,008 మంది లబ్ధిదారులు ఇంకా పనులు ప్రారంభించలేదు. దీంతో ప్రభుత్వం వారి ఇళ్లను రద్దు చేయడానికి చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయానికి చాలామంది లబ్ధిదారులు లిఖితపూర్వకంగా తమ సమ్మతిని కూడా తెలియజేస్తున్నారు. రద్దు అయిన వారి స్థానంలో కొత్త అర్హులను గుర్తించడానికి అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో
# బీఆర్ఎస్ మద్దతు ఎవరికి



**హైదరాబాద్, సెప్టెంబర్ 7:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎవరికి మద్దతు ఇస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని పార్టీలు ఈ అంశంపై ఒక నిర్ణయానికి రావడం, తమ మద్దతు ప్రకటించడం జరిగాయి. అయితే, బీఆర్ఎస్ పార్టీ మాత్రం తన స్టాండ్ ఏంటన్నది చెప్పడం లేదు. ఇప్పుడిది తెలంగాణలో చర్చనీయాంశమైంది. ఉప రాష్ట్రపతి అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కొన్ని షరతులు పెట్టారు. ఇది రాష్ట్ర రైతుల సమస్యలతో ముడిపడి ఉందన్న కేటీఆర్.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రధాన విపక్ష పార్టీగా ఉన్నప్పటికీ ఎన్‌డీఏ, ఇండియాఉప రాష్ట్రపతి అభ్యర్థుల్లో కూటమి రెండింటికీ అదే దూరం పాటిస్తోందని చెప్పుకొ చ్చారు. ఆగస్టు 20న కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రైతులకు 2 లక్ష టన్నుల యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చే కూటమికి మాత్రమే తమ మద్దతు ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం 'కృత్రిమంగా' సృష్టించిన సమస్యని కేటీఆర్ ఆరోపించారు. సెప్టెంబర్ 9కు ముందు యూరియా రాష్ట్రానికి రావాలి.. మోదీ ప్రభుత్వం ఇస్తే ఎన్‌డీఏ అభ్యర్థికి, రాహుల్ గాంధీ ఇస్తే ఇండియా అభ్యర్థికి తాము మద్దతిస్తామని కూడా కేటీఆర్ చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీలో చర్చలు జరుగుతున్నాయని, ఈ విషయమై ఇంకా ఎవరూ మాతో సంప్రదించలేదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రైతుల హితమే తమకు ప్రధానమని అదే సమయంలో కేటీఆర్ చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా ఉప రాష్ట్రపతి అభ్యర్థుల్లో కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి తెలుగు వాసి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలుగు గౌరవం' పేరుతో బీఆర్ఎస్ మద్దతివ్వాలని కోరారు. కానీ, కేటీఆర్ దీన్ని తిరస్కరించి, 'రేవంత్ రెడ్డి మూడో తరగతి సీఎం, కాంగ్రెస్ మూడో తరగతి పార్టీ' అని విమర్శించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమని.. అసలు కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించారు.ఇక, బీఆర్ఎస్ ను ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో మద్దతు కోరుతారా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ సూటిగా సమాధానమిచ్చారు. తనను అధిష్టానం ఆదేశిస్తే, తప్పక బీఆర్ఎస్ పార్టీని కోరతానని తేల్చి చెప్పారు. కాగా, బీఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు బీఆర్ఎస్ పార్టీ ఎవరికైనా మద్దతు ఇస్తుందా.. లేక ఎవరికీ ఇవ్వకుండా మిన్నకుంటుందా అనేది తేలాలి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరుగనున్నాయి.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ కీలక సమావేశం.



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసుల జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏం చేయాలనే అంశంపై సీఎం చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో భాగంగా బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ.. పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.కొన్ని గంటలుగా.. వాడీవేడిగా సాగిన ఈ సమావేశం ముగిసినట్లు సమాచారం.ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యేలు విడివిడిగా భేటీ అయ్యినట్లు తెలుస్తోంది. అయితే.. స్పీకర్ నోటీసులకు ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వగా.. మిగతా వారు కూడా వివరణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గొడవలు, నేతల మధ్య విభేదాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గ నేతల మధ్య విభేదాల పరిష్కారం భాధ్యతను పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అప్పగిస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

# తెలంగాణలో మళ్లీ వర్షాలు



తెలంగాణలో వాతావరణ శాఖ కొత్త అంచనాలు విడుదల చేసింది. రాబోయే మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం క్రమంగా పెరుగుతుందని.. రేపటి నుంచి వర్షాల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని సూచించారు. ప్రత్యేకించి మంగళ, బుధ వారాల్లో తుఫాన్ ప్రభావం మరింతగా ఉండే అవకాశముందని తెలిపారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఒక వృద్ధతల్లి శవం

**ముంబయ్ (న్యూస్9)** తన ఫ్లాట్ లో 10నెలల క్రితం చనిపోయింది ముంబయ్ లో కోటీశ్వరరాలు, కొడుకు అమెరికాలో డబ్బు, హోదా, అంతస్తులో గొప్పవాడట, పెద్ద ఇంజినీర్, అమెరికా నుంచి ఇండియా వచ్చాక తన ఇల్లు తెరచి చూడగా సోఫాలో మోకరిల్లి కుళ్ళుతూ ఉన్న శవ దుర్గందం సగంకి పైనే అస్తిపంజరం బయట కనిపించేంత కుళ్ళిపోయి ఉంది, కొడుకు చాలా బిజీలైఫ్, ఎంతంటే తల్లితో ఒక నిమిషంకూడా మాట్లాడలేనంత, ఈ మహానుభావుడిని అడగ్గా వాడు 18నెలల నుండి తల్లికి కాల్ చేయలేదట, ఎటు పోతున్నాయి మానవతా విలువలు నాకైతే అర్థం కావటంలేదు.ఇలాంటి నీచులను ఎలాంటి శిక్ష వేయాలో మీరే చెప్పండి.. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు సేవా, ప్రేమ, క్షమించే అలువాటును నేర్పించాలి. ఈ సంఘటనను తమ పిల్లలకు కూడా వివరించాలి. వారితో కన్నవారి పట్ల ఎలా మెలగాలో నానమ్మ అమ్మమ్మ తాతయ్యలతో ఎలా ఉండాలో కాస్త చెప్పాలి... ఉమ్మడి కుటుంబం అనేది పుస్తకాలలో చదవలసిన రోజు వస్తుంది.



# వరద బాధిత గిరిజన తండాలలో పర్యటించిన మధుయాష్కి గౌడ్



శేషాద్రి ఇండస్ట్రీ సహకారంతో ప్రజలకు దుస్తుల పంపిణీలి...



**హైదరాబాద్ (న్యూస్9)** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల నష్టపోయిన కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం గుండారం, ఎల్లాపూర్ తండ, నడిం తండా, పలుగుట్ట తండాలను టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పర్యటించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని పంటలు, దెబ్బతిన్న ఇళ్లు, రోడ్లు స్వయంగా పరిశీలించారు. తండా లలో నివసించే గిరిజనులతో మాట్లాడి వరదల వల్ల వారు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకున్నారు. పంటలు నష్టపోవడం, పశువులు కొట్టుకుపోవడం, గుడిసెలు, ఇల్లు దెబ్బతిన్న, రోడ్లు, కరెంట్ వ్యవస్థ దెబ్బతిన్న తీరును తెలుసుకొని బాధితులకు ధైర్యం చెప్పారు. అంతేగాకుండా.. విద్యుత్ అధికారులకు అక్కడి నుంచే ఫోన్ చేసిన మధుయాష్కీ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి తండాలకు విద్యుత్ సదుపాయాన్ని పునరుద్ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా శేషాద్రి ఇండస్ట్రీ సహకారంతో ఆయా వరద బాధిత తండాల ప్రజలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారం అందించేలా కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల బాధిత ప్రాంతాలను సందర్శించి నష్టపరిహారం అందించే విషయంపై ఇప్పటికే చర్యలు ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా సహకారం అందించేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. బట్టలను పంపిణీ చేసిన శేషాద్రి ఇండస్ట్రీస్ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఆకుల శ్రీనివాస్, లింగాగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రణీత్ రెడ్డి, నాయకులు సంపత్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సల్మాన్, మదన్ లాల్ పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలో చేద దీరిన సత్యం కమిటి విఘ్నేశ్వరుడు.




**పోచారం 7 సెప్టెంబర్ (న్యూస్9)** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సత్యం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో వినాయక పూజా కార్యక్రమాలు ముగించుకొని నిమజ్జనం కై సిద్ధమైన తరుణంలో విఘ్నేశ్వరుని తోపాటు తొమ్మిది రోజులు పూజలందుకున్న మొదటి లడ్డును వేలంపాటలో 22,000/- రూపాయలకు భక్తులు శివకుమార్ నాయక్, రెండవ లడ్డు 20,500/- రూపాయలకు స్వప్న సంతోష్ పాడుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పాల్గొని లడ్డులను పాడుకున్న వారిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ... తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుని పూజించిన భక్తులందరికీ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరి మీద ఉండాలని ఆయన కోరారు. ఆఖరి రోజు విగ్నేశ్వరుని నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలతో నిమజ్జనంలో పాల్గొనగలరని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంజయ్, జిత్తు, సునీల్, మంగళ్, అజయ్, శ్రావణ్, అరవింద్, సిద్దు, అజయ్, ధీరజ్, ఆశేష్, గౌతమ్, విక్కీ, అమర్, యోగి, నగేష్, శ్రీహరి మరియు కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ విగ్రహం వద్ద అన్నదాత పోరు పోస్టర్ విడుదల.

**- పాల్గొన్న మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి.**

**తనకల్లు సెప్టెంబర్ 7: (న్యూస్9)** కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు తనకల్లు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత పోరు పోస్టర్ విడుదల కార్యక్రమం.తనకల్లు మండలంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు జరుగును.కావున తనకల్లు మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు ,కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు,వార్డు మెంబర్లు మరియు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనాలని కోరుకుంటున్నాము



# గుర్రం గూడా ఆదిత్య నగర్



**ఆదిత్య నగం (న్యూస్9)** గుఱ్ఱంగూడ, ఆదిత్య నగర్ ఫేస్-3 వినాయకుని లడ్డూ శ్రీ మెగావత్ రఘు నాయిక్ 1లక్ష 50,వేలకు దక్కించుకున్నారు కలశం రాగిపని శేఖరా చారి 81, వేలకు దక్కించుకున్నారు.శేష వస్త్రం ఇస్లావత్ శంకర్ భారతి 20,వేలకు దక్కించుకున్నారు. కాలనీ అధ్యక్షులు పగిడోజు ప్రవీణ్, బాలాజీ, సురేందర్,దేవేందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ వాహనం కిందపడి పారిశుద్ధ్య కార్మికురాలు మృతిలి

**హైదరాబాద్ (న్యూస్9)** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వాహనం కిందపడి ఓ జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందింది గుడిమల్కాపూర్ కు చెందిన రేణుక గత 15 ఏళ్లుగా జిహెచ్ఎంసి లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తుందిఆదివారం ఉదయం బషీర్ బాగ్ నుండి లిబర్టీ వెళ్లే మార్గంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో... మూత్రవిసర్జన కోసం రోడ్డును దాటేందుకు యత్నించింది అదే సమయంలో బషీర్ బాగ్ నుండి వస్తున్న ట్రాక్టర్ వాహనం కింద రేణుక ప్రమాదవశాత్తు పడటంతో ఆమెపై నుండి వాహనం వెళ్ళిందిమహిళ తలకు బలమైన గాయం కావడంతో... అక్కడే ఉన్న తోటి పారిశుద్ధ్య కార్మికులు ఆమెను పక్కనే ఉన్న ఓ ప్రేవేట్ హాస్పిటల్ కు తరలించారుఅయితే ఆమె అప్పటికి మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు
దీనితో ట్రాక్టర్ డ్రైవర్ గజానంద్ ను అదుపులోకి తీసుకున్న సైఫాబాద్ పోలీసుకు , కేసు నమోదు చేసి , మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

# తాటి చెట్టు దిగుతూ ప్రమాదవశాత్తు తలికిందులైన చంద్రయ్య .

**నారాయణపురం (న్యూస్9)** సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలో కల్లు గీసేందుకు కొండూరి గీతా కార్మికుడు చంద్రయ్య తాటి చెట్టు ఎక్కి కిందికి దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి తలకిందులయ్యారు. అరగంటపాటు నరకయాతన అనుభవించాడు. ఇది గమనించిన తోటి గీత కార్మికులు చంద్రయ్యను కాపాడారు..

# గొల్లపల్లి లో రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాట

**- రూ 1.51000 వేలకు దక్కించుకున్న పరియాద రాంరెడ్డి :**

**కొండాపూర్ (న్యూస్9):** మండల పరిధిలోని గొల్లపల్లి లో ఘనంగా నవరాత్రి పూజలు అందుకున్న విగ్నేశ్వరుని నిమజ్జనం శుక్రవారం సాయంత్రం గొల్లపల్లిలో ఘనంగా జరిగింది.నవరాత్రులు



పూజలు అందుకున్న మహా ప్రసాదం లడ్డును వేలంపాట నిర్వహించారు.
ఈ వేలం పాటలో లడ్డు రికార్డు స్థాయి ధర పలికింది.పరియాద రాంరెడ్డి వేలం పాటలో పాల్గొని గణనాథుని మహాప్రసాదాన్ని 151000 వేలకు దక్కించుకున్నారు.లడ్డు వేలంపాట అనంతరం లడ్డు ప్రసాదాన్ని నిమజ్జన ఉత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ అందజేశారు.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# నాగార్జునసాగర్ జలాశయం 14 గేట్లను ఎత్తి నీటి విడుదల



**నాగార్జునసాగర్:** నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ భాగం నుంచి వచ్చిన వరద ప్రవాహంతో జలాశయం నిండుకుండను తలపిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 589.80 అడుగుల వరకు నీరు నిల్వ ఉంది. జలాశయం నీటినిల్వ 312.04 టీఎంసీలకు ప్రస్తుతం 311.44 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్‌కు 1,67,702 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8,454 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 32, 967 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

# గణేశ్ నిమజ్జన శోభాయాత్ర సక్సెస్ ఫుల్‌గా నిర్వహించాం: సీవీ ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబరు7:** గణేశ్ నిమజ్జన శోభాయాత్ర ఉదయం 6.30గంటలకు ప్రారంభమైందని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఇంకా 900 వినాయక విగ్రహాల నిమజ్జనం అవ్వాల్సి ఉందని చెప్పుకొచ్చారు. చిన్న గణేశ్ విగ్రహాలను కలుపుకొని ఈరోజు 25 వేల విగ్రహాలు నిమజ్జనం అవ్వాలని తెలిపారు. 40 గంటల పాటు నిమజ్జన శోభాయాత్ర జరిగిందని వివరించారు. 12,034 విగ్రహాలు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించారు. 6,300 విగ్రహాలు నిన్నటి వరకు నిమజ్జనం అయ్యాయని తెలిపారు. ఇవి కాకుండా లక్ష 20 వేల విగ్రహాలు హైదరాబాద్‌లోని బేబీ పాండ్స్, ఇతర చెరువుల్లో నిమజ్జనం అయ్యాయని పేర్కొన్నారు సీవీ ఆనంద్.లక్షా 40 వేల గణేశ్ విగ్రహాల నిమజ్జనం. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మొత్తం లక్షా 40 వేల విగ్రహాలు నిమజ్జనం అయినట్లు జీహెచ్‌ఎంసీ చెబుతోందని అన్నారు. పోలీసులు రెండు రోజులు నిద్ర లేకుండా 40 గంటల బందోబస్తు చేశారని తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యుల సమన్వయంతో అనుకున్న టైమ్ కంటే ముందే నిమజ్జనం పూర్తి చేశామని వివరించారు. పదిరోజులుగా గణేష్



మండపం నిర్వాహకులను ఒప్పించి ఈసారి ముందుగానే వినాయకులను తీయించామని చెప్పుకొచ్చారు. ముందు సౌత్ ప్రాంతాలు ఉన్నాయని.. లా అండ్ ఆర్డర్ సమస్యతో ముందు సౌత్ జోన్‌లో విగ్రహాలు నిమజ్జనానికి తరలించామని తెలిపారు. ఆ తర్వాత మిగతా ప్రాంతాల విగ్రహాలను తీయించి నిమజ్జనం చేయించామని పేర్కొన్నారు సీవీ ఆనంద్.సీఎం రేవంత్ సర్‌ప్రైజ్ విజిట్ మంచిదే..'ఈసారి గణేష్ విగ్రహాల ఎత్తు ఎక్కువగా ఉంది.. 40 ఫీట్ల కన్నా ఎత్తు ఉన్న విగ్రహాలు ఈసారి పెరిగాయి. దీంతో శోభాయాత్ర ఆలస్యమైంది. నిన్న రాత్రి శోభాయాత్రలో చిన్న చిన్న గొడవలు జరిగాయి. ఐదు కేసులు నమోదు చేశాం. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేసినందుకు తమ పోలీసులకు అభినందనలు తెలుపుతున్నా. ఒక ప్రణాళిక బద్ధంగా నిమజ్జన శోభాయాత్ర జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి వినాయక శోభాయాత్రలో సర్‌ప్రైజ్ విజిట్ చేయడం మంచిదే. వీఐపీ విజిట్స్‌తో ఎలాంటి సమస్య లేదు. మమ్మల్ని అప్రిషియేట్ చేయడం ప్రోత్సాహకంగా ఉంది. జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, ఆర్టీఏ, హెచ్‌ఎండీఏ అధికారుల సమన్వయంతో సక్సెస్ ఫుల్‌గా నిమజ్జనం పూర్తయింది. ఖైరతాబాద్ గణేశ్ దగ్గర నిన్నటి వరకు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 1,070 మంది ఆకతాయిలను పట్టుకున్నాం. పిక్ పాకెటింగ్ కేసులు కూడా నమోదు చేశాం. గతేడాదితో పోలిస్తే సమన్వయంతో ఈసారి క్రైమ్ రేట్ తగ్గింది. ఈసారి నిమజ్జనం లో టెక్నాలజీ వాడాం. 9 డ్రోన్లు యూజ్ చేశాం. వీటి ద్వారా మాకు మంచి వ్యూ తెలిసింది. 35 హై రైజ్ బిల్డింగ్స్‌పైన కెమెరాలు పెట్టి మానిటరింగ్ చేశాం' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో జిల్లా ఆసుపత్రిలో తాగునీటి కొరత



**ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ :** జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్‌జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో అధికారుల నిర్లక్ష్యంతో తాగు నీటి కొరత ఏర్పడింది. రోగులకు తాగు నీరు లేక ఆసుపత్రిలో రోగులు, రోగి బంధువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంత పెద్ద ఆసుపత్రిలో కేవలం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట తాగు నీటి వసతి ఉండటంతో మూడో అంతస్తులో ఉన్న రోగులు కింది వచ్చి నీరు పట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.అత్యవసరంగా తాగు నీరు కావలసిన వారు వాటర్ ప్లాంట్ సంబంధించిన మురికి నీరు వెళ్లే పైపుకు లీకేజీ ఉండటంతో నిమిషాల తరబడి అక్కడే నిలబడి లీకేజీ నుంచి నీటిని పట్టుకున్నారు. ఈ నీటిని తాగి అనారోగ్యం బారిన పడే అవకాశం లేకపోలేదని రోగులు వాపోతున్నారు. ఇప్పటికే వైరల్ ఫీవర్ కారణంగా ఆసుపత్రి రోగులతో నిండి ఉంది. ఇదే ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన స్పందించలేదు.

# గురుకులాలంటే ఎందుకంత చిన్నచూపు.. సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు7:** కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు అన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని విమర్శించారు.గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి అని హరీశ్‌రావు విమర్శించారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించమని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నేనే ఇకనుంచి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయయని అన్నారు.కేసీఆర్ హయాంలో గురుకుల



విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని హరీశ్‌రావు విమర్శించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024 కి పెంచిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను కేసీఆర్ అందించారని తెలిపారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కేసీఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపా తాళానికి దిగజారిందని అన్నారు. ఇది మీ అసమ ర్థత పాలనకు మరో నిదర్శనమని పేర్కొన్నారు .గురుకులాలంటే ఎందుకు మీకు అంత చిన్న చూపు అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడిదప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించమని సూచించారు. తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీ కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా



**ములుగు :** మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కార్మికుడి మృతిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు. ఈ మేరకు రెడ్‌కో మాజీ చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవరావుపల్లిలోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలియజేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.డబ్బులు లేక బిడ్డ చనిపోయింది.ఈ మేరకు మృతుని తల్లి కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ.. గత 6 నెలలుగా వేతనం రాకపోవడంతో మన స్థాపం చెంది మృతి చెందాడని తెలియజేశారు. తన కొడుకుకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారని, గతంలో ఒక పాపకు జ్వరం వస్తే కూడా జీతం రాకపోవడంతో..పైసల కోసం తిప్పలు పడితే ఒక రెండు వేలు మాత్రమే ఇచ్చారని, ఆ సమయంలో అవి సరిపోక బిడ్డ చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలులగా జీతం పైసలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ స్మశానంలో పనిచేయించారని, ఇంట్లో భార్య పిల్లలు, తిండి టికాన లేక అవస్థలు పడ్డారని వాపోయింది.కొన్ని రోజుల క్రితం మరో బిడ్డకు జ్వరం వస్తే బయట రెండు వేల రూపాయలు బాకీ తెచ్చి దవాఖానలో చూపించాడని తెలిపింది. జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన నా కొడుకు మున్సిపాలిటీ వాళ్లు స్మశాన వాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయాడని తెలిపింది. దీంతో కేటీఆర్ మనసు చలించిపోయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ తరఫున ముగ్గురు ఆడబిడ్డలను ఆదుకుంటామని, పార్టీ తరఫున పిల్లల పేర్లపై ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు.అధైర్యపడొద్దు అండగా ఉంటా..రెండు రోజుల్లో సతీశ్‌రెడ్డితో సాయం అందిస్తారని అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండేవా? అని కేటీఆర్ అడిగిన క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం కోసం ఇబ్బందులు పడలేదన్నారు. ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం, పైసల కోసం గోస పడ్డాడని తెలిపింది. అనంతరం మృతుని అన్న కుమార్తె మైదం జ్యోతి మహేశ్‌తో చనిపోయే ముందు ఎవరు లేని సమయంలో వచ్చి వీడియో తీయించుకున్నారని, నీళ్లు అనుకొని మందు తాగినట్లు చెప్పించారని సతీశ్‌రెడ్డి దృష్టికి తీసుకుకెళ్లింది.

# తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట :** తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది. మంత్రులకు పాలన చేతకాక పోలీసులను ముందుపెడున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా.. కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం. ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో మాపార్టీ సీనియర్ నాయకున్ని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు




తలొగ్గింద్రు. చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దని హితవు పలికారు. ఇలాంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడతామన్నారు. కేసులు మాకు కొత్త కావు.ప్రజా ఉద్యమాలు మొదలైతే.. పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరన్నారు. ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవని పేర్కొన్నారు. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్న.. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొద్దు. పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చూసుకోవాలన్నారు. ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంది. ముందు వాటిపై దృష్టి పెట్టండి. ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడంపై పెడితే బాగుంటుందన్నారు.

# బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు డ్రగ్స్‌పై వినూత్న అవగాహన

**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఎందరో అమాయకపు యువత మత్తుకు బానిసలవుతున్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో బీఆర్ఆర్ ఫౌండేషన్? ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని యువతకు చెడు వ్యసనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.డ్రగ్స్‌పై అవగాహన : ఈ గణపతి నిమజ్జనోత్సవంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి వాటిపై వినూత్నంగా అవగాహన కల్పించారు. బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలైన ఇనాంగూడ చెరువు, ఇబ్రహీంపట్నం చెరువు, శేరిగూడ, తుర్కయంజాల్‌లోని మాసబ్ చెరువు వద్ద యువతకు డ్రగ్స్, గంజాయి, ప్లాస్టిక్, ఆన్?లైన్ బెట్టింగ్ వంటి వాటిపైఅవగాహన కల్పించారు.భక్తులకు పులి హోర, వాటర్ బాటిల్లను అందజేశారు. ఎల్‌ఈడీ స్క్రీన్లు పెట్టి వాటి వల్ల జరిగే అనర్థాలను వివరించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా మార్పు వస్తుందన్న ఆలోచనతో అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు బీఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ రామ్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలపై వ్యాస రచన పోటీలు, క్రీడా పోటీలను నిర్వహించినట్లు వివరించారు.యువతకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం -



బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవం“వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ప్రాంత యువత చెడు వైపునకు డ్రగ్?, ఆన్?లైన్? బెట్టింగ్, గంజాయి వైపు వెళ్లకుండా ఉండేందుకు అందరికీ దీనిపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంచాము. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కళాశాల విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు. కనుక ఈ ప్రాంతంలో గంజాయి, డ్రగ్? వంటి వాటి వినియోగం ఎక్కువైంది. డ్రగ్స్ అంతమే మన పంతం. చెడు వ్యసనాల అంతమే మన పంతం అనే లక్ష్యంతో పని చేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వమే కాదు, మన వంతు అయినంతగా ప్రతి ఒక్కరం సహకరించి, దీనిని ప్రజా ఉద్యమంలా ముందుకు నడపాలని కోరుకుంటున్నాను.” – రామ్ రెడ్డి, బీఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్నిమజ్జనానికి ఆధునిక సాంకేతికత వినియోగం : హైదరాబాద్? నగరంలో నిమజ్జనానికి కష్టపడిన ప్రతి ఒక్కరికీ నగర సీపీ సీవీ ఆనంద్? అభినందనలు తెలియజేశారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్? మార్గ్, లిబర్టీ మార్గాల్లో రాకపోకల పునరుద్ధరించామని తెలిపారు. ఈ రోజు రాత్రి వరకు నిమజ్జనాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిస్తామని తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి ఆధునిక సాంకేతికను ఉపయోగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 డ్రోన్లు ఉపయోగించామని, హైరైజ్? బిల్డింగ్స్? పైన కెమెరాలతో మానిటరింగ్ చేశామని అన్నారు.అందువల్లే నిమజ్జనం ఆలస్యం : నగరంలో విగ్రహాల నిమజ్జనానికి 12,034 విగ్రహాలు ఆన్?లైన్?లో నమోదు చేసుకున్నారని వెల్లడించారు. కాగా వాటిలో 6,300 విగ్రహాలు శనివారం వరకు నిమజ్జనమయ్యాయని తెలిపారు. ఇవే కాకుండా 1.20 లక్షల విగ్రహాలు బేబీ పాండ్స, ఇతర చెరువుల్లో నిమజ్జనం అయ్యాయని అన్నారు. హైదరాబాద్? కమిషనరేట్ పరిధిలో మొత్తం 1.40 లక్షల గణపతి విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సమన్వయంతో కేటాయించిన సమయం? కంటే ముందుగానే నిమజ్జనం జరిగింది. సౌత్? జోన్? విగ్రహాలను ముందు తీయించాము, 40 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలు ఈ సంవత్సరం పెరిగాయని దీనివల్లే శోభాయాత్ర ఆలస్యమైందని వెల్లడించారు.

# ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక



**కాచిగూడ, సెప్టెంబర్ 7 :** ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ అనుమల శ్రీనివాస్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఫూట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణాలను ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ, ట్రాఫిక్ సిఐ సిబ్బందితో తొలగించారు. అనంతరం ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేసి, నెల రోజులు జైలు శిక్ష విధించబడుతుందని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్‌తో స్థానికులు, వాహనదారులు, బాటసారులు, ఇబ్బందులు పడుతారని పేర్కొన్నారు. పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం కోసం రోడ్లపై వ్యాపారాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే 8712660646కు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# మైలార్ దేవ్ పల్లిలో మళ్లీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్, సెప్టెంబర్ 07:** రంగారెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లిలో మళ్లీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ డివిజన్‌లోని టాటా నగర్‌లో ప్లాస్టిక్ తయారీ సంస్థకు చెందిన గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలతోపాటు భారీగా మంటలు వ్యాపించాయి.మంటలు వ్యాపించాయి దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు.రెండు ఫైరింజన్లతో దాదాపు రెండు గంటలు పాటు శ్రమించి.. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకు



వచ్చారు. అయితే ఈ ప్రమా దానికి గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు ఈ ప్రమా దంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇక ఆదివా రం సెలవు దినం కావడంతో.. గోదాంలో సిబ్బంది ఎవరు లేరని తెలుస్తోంది. ఈ ప్రమా దానికి గల కారణాలను పోలీసులు అన్వేషి స్తున్నారు. అందులో భాగంగా ఈ ఘటన జరిగిన సమయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అమరావతిపై దుష్ప్రచారం జగన్ అండ్‌కోకు నారాయణ స్ట్రాంగ్ వార్నింగ్



**అమరావతి, సెప్టెంబరు7:** అమరావతి మునిగిపోయిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అతని అనుచరులు దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారని హెచ్చరించారు. అమరావతి గురించి ఏసీ రూముల్లో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అథారిటీ ఆమోదించిందని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ.(ఆదివారం) అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారుల టైప్ -1,టైప్ 2 ఇళ్లను పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్డీయే ఇంజినీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. భూ సమీకరణతో రైతులకు ఎక్కువ లాభమని ఉద్ఘాటించారు. అమరావతిలో గెజిటెడ్, గ్రూప్–డీ అధికారుల కోసం మొత్తం 14 టవర్స్‌లో 1440 ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు మంత్రి నారాయణ.టైప్ -1లో 384 ఇళ్లు, టైప్ - 2లో 336 ఇళ్లు, గ్రూప్ -డీ అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ 31వ తేదీలోగా అన్ని టవర్లను పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఫిబ్రవరి ఒకటో తేదీకి నిర్మాణాలను పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయిందని వెల్లడించారు. మొత్తం 4400 ఇళ్లలో 3750 ఇళ్లను వచ్చే మార్చి నాటికి అధికారులకు, ఉద్యోగులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ట్రంక్ రోడ్లను ఏడాదిలో, లే అవుట్ రోడ్లను రెండున్నరేళ్లలో, ఐకానిక్ టవర్లను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## జగన్ పాలనలో ఏపీకి తీరని నష్టం.



**పశ్చిమగోదావరి, సెప్టెంబరు7 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి, అప్పుల పాల్జేశాడని ధ్వజమెత్తారు.(ఆదివారం) పాలకొల్లు నియోజకవర్గంలో 53 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దు చేయగా, చంద్రబాబు మానవత్వంతో పునరుద్ధరించారని ఉద్ఘాటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా, జగన్ ఐదేళ్ల పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని నొక్కిచెప్పారు. తమ ప్రభుత్వంలో పెన్షన్ సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 13 వేలు అందించామని స్పష్టం చేశారు. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు, మత్స్యకారులకు రూ. 20 వేలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# మూడు గంటల హైడ్రామా ఎట్టకేలకు ఏపీ లిక్కర్ స్కాం నిందితుల విడుదల



**అమరావతి, సెప్టెంబరు7:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఎట్టకేలకు ముగ్గురు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప విడుదల అయ్యారు. వీరి రిలీజ్ సందర్భంగా విజయవాడ సబ్ జైలు వద్ద దాదాపు మూడు గంటల పాటు హైడ్రామా కొనసాగి ంది. అధికారులు జాప్యం చేయడంతో జైలు బయట న్యాయవాద ులు, లోపల నిందితులు ఆందోళనకు దిగారు. ఉద్రిక్తతల నేపథ్యంలో నిందితులను జైలు అధికారులు బయటకొచ్చారు.ఏపీ లిక్కర్ స్కాం కేసులో సీఎంవో మాజీ కార్యదర్శి కె. ధనంజయ రెడ్డి ఏ 31గా, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి ఏ32గా, బాలాజీ గోవిందప్ప ఏ33గా ఉన్నారు. వీరికి విజయవాడ ఏసీబీ కోర్టు శనివారం నాడు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో వారు నిన్న సాయంత్రమే జైలు నుంచి విడుదల కావాల్సి ఉంది. బెయిల్ ఆర్డర్లు తీసుకుని వారి తరపు న్యాయవాదులు విజయవాడ సబ్ జైలుకు వెళ్లారు. రాత్రి 8.30 గంటల వరకు జైలు వద్దే ఉన్నప్పటికీ.. సమయం అయిపోయాక వచ్చారనే సాకుతో నిన్న జైలు నుంచి విడుదల చేయలేదు. దీంతో ఉదయమే బెయిల్ ఆర్డర్లతో న్యాయవాదులు విజయవాడ సబ్ జైలుకు వెళ్లారు. కానీ జైలు సూపరింటెండెంట్ మచిలీపట్నం నుంచి బస్సులో వస్తున్నారని.. కాసేపు ఆగాలని చెబుతూ దాదాపు 3 గంటల పాటు వెయిట్ చేయించారు.జైలు అధికారుల తీరుపై మండిపడ్డారు. ఉద్దేశపూ ర్వకంగానే విడుదల ప్రక్రియను ఆలస్యం చేస్తు న్నారని సబ్ జైలు బయట ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సబ్ జైలులో నిందితులు కూడా చేపట్టారు. బెయిల్ ఇచ్చినా విడుదల చేయ కపోవడంతో జైలు లోపల గేటు దగ్గర నినాదాలు చేశారు. బెయిల్ వచ్చిన మమ్మల్ని జైల్లో బంధించారని ధనుంజయ్ రెడ్డి మండిపడ్డారు. కోర్టులంటే ప్రభుత్వానికి గౌరవం లేదని.. మళ్లీ ఏదో కేసు పెట్టి జైలులో బంధించా లని చూశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## శ్రీశైలం మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్




**శ్రీశైలం :** భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఆలయం రాజగోపురం వద్ద శ్రవణ్‌కు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదల ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జున మల్లికార్జున స్వామి, అలాగే, భ్రమరాంబ అమ్మవారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు చెప్పారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా.. అధికారులు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేసి సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, సతీమణి శోభమ్మ దంపతులకు ఆశీస్సులు ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఎంతటివారైనా కేసీఆర్ ముందు బాలాదూరేనంటూ కవితపై పరోక్షంగా విమర్శించారు. సంక్షోభాలు, సమస్యలు అధిగమించి మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ప్రభుత్వ వైఫల్యం, ముందు చూపు లేకపోవడంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ దేవాలయాల్లో ట్రస్ట్ బోర్డులో మెంబర్లుగా తెలంగాణ వాళ్లకు కూడా అవకాశం ఇస్తే బాగుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున అమ్మవార్ల దర్శనానికి తీసుకువస్తానన్నారు.

# దసరా ఉత్సవాలకు అదనపు శోభ తీసుకువచ్చేందుకు విజయవాడ ఉత్సవ్



**విజయవాడ, సెప్టెంబర్ 07:** దసరా ఉత్సవాలకు అదనపు శోభ తీసుకువచ్చేందుకు విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని వెల్లడించారు. ఆదివారం పోరంకిలో విజయవాడ ఉత్సవ్ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ.. దేశమంతా ఈ ఉత్సవాలను చూపించాలనే ఉద్దేశ్యంతో విజయవాడ ఉత్సవ్‌ను చేపడుతున్నట్లు వివరించారు. ఇది ప్రజల సహకారంతో.. ప్రజల కోసం జరిగే కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్సవ్ ద్వారా వ్యాపార రంగంతో సహా మిగిలిన అన్ని రంగాలు మరింత అభివృద్ధి జరిగేందుకు దోహదపడుతుందని ఎంపీ కేశినేని చిన్ని అభిప్రాయపడ్డారు. విజయవాడ అంటే వైబ్రెంట్ నగరమని అభివర్ణించారు. ఇక్కడ నుంచి వెళ్లిన వ్యక్తులు లక్షల ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ.. విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేసేందుకు అందరూ కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. మైసూర్‌లో జరిగే దసరా ఉత్సవాలను మించి ఈ విజయవాడ ఉత్సవ్ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విజయవాడ ప్రజలకు చేతకానిదంటూ ఏమీ లేదని చెప్పారు.విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. విజయవాడ.. రాజకీయ చైతన్యం కలిగిన నగరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిని ఘనంగా నిర్మించుకుంటు న్నామన్నారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద కార్యక్రమం జరగబోతుందని తాను ఊహించలేదన్నా రు. ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా ఈ విజయవాడ ఉత్సవ్ జరగనుందని ఆయన పేర్కొన్నారు.జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ.. విజయవాడ ప్రమోట్ అయ్యేందుకు ఈ ఈవెంట్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నటి సంయుక్త మీనన్, దివ్య హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా ఫేమినా మిస్ ఇండియా 2020 మానసా వారణాసి హాజరయ్యారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించారు.

## వైజాగ్ పెట్రోలియం కంపెనీపై పిడుగుపాటు భారీగా ఎగిసిపడిన మంటలు



**విశాఖపట్నం :** విశాఖపట్నంలోని ఈస్టిండియా పెట్రోలియం కంపెనీలో భారీ ప్రమాదం జరిగింది. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కంపెనీలోని పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగుపడింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. 20 ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కాగా, వైజాగ్‌లో అగ్నిప్రమాద ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. అగ్నిమాపక శాఖ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.పెట్రోలియం కంపెనీలో ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, ప్రజలు భయంపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు.

# సీఎం పర్యటన ఉంది తాడిపత్రి విడిచిపెట్టి వెళ్లండి.



**అమరావతి, సెప్టెంబరు7:** సుప్రీంకోర్టు పర్మిషన్‌తో తాడిపత్రిలోకి అడుగుపెట్టిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి పోలీసులు మరోసారి షాకిచ్చారు. వెంటనే తాడిపత్రి విడిచిపెట్టి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 10వ తేదీన అనంతపురంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో కేతిరెడ్డికి పోలీసులు ఈ సూచన చేయడం గమనార్హం.ఈ నెల 10వ తేదీన అనంతపురం జిల్లాలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ క్రమంలో పోలీసు బలగాలను ముఖ్యమంత్రి పర్యటనకు కేటాయించారు. దీంతో కేతిరెడ్డి పెద్దారెడ్డి భద్రత కల్పించడం వీలుకాదని.. అందుకే తాడిపత్రి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు పర్యటన అనంతరం తిరిగి తాడిపత్రికి రావాలని సలహా ఇచ్చారు. పోలీసుల సూచనలతో తాడిపత్రి నుంచి తన స్వగ్రామం తిమ్మంపల్లికి కేతిరెడ్డి వెళ్లిపోయారు.తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్సెస్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేతిరెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టనీయకుండా ఆయన్ను జేసీ అనుచరులు అడ్డుకుంటున్నారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు కూడా కేతిరెడ్డిని వెనక్కి పంపించేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించడంతో.. ఆగస్టు 18వ తేదీన పోలీసులే స్వయంగా కేతిరెడ్డిని తాడిపత్రిలో దించిరావాలని ఆదేశాలు ఇచ్చింది. కానీ అదే రోజున జేసీ వేరే ఈవెంట్ ఏర్పాటు చేయడంతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు తాడిపత్రికి రావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కేతిరెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు ఏపీ హైకోర్టును ఆశ్రయించడంతో.. కేతిరెడ్డిని తాడిపత్రికి రావద్దని ఆదేశించింది. దీనిపై తాజాగా కేతిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డికి అనుమతినిచ్చింది. అవసరమైతే ప్రైవేటు బందోబస్తును కూడా ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది. ఈ క్రమంలో ఆయన భారీ పోలీసుల బందోబస్తు నడుమ తాడిపత్రిలోకి అడుగుపెట్టారు. కానీ తాడిపత్రిలోకి వచ్చిన 24 గంటల్లోనే మళ్లీ పట్టణాన్ని విడిచి వెళ్లాల్సి రావడంపై ఇప్పుడు రాజకీయంగా పెద్ద చర్చ జరుగుతోంది.

## ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలని లోకేశ్ వినతి..



**అమరావతి:** కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలో మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఆయన సందర్శించారు. క్షేత్రంలోని శ్రీకాల భైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహకులతో మాట్లాడి మఠం ఆధ్వర్యంలో.. చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. మఠం అంత తిరిగి పరిశీలించారు. ఈ క్షేత్రానికి 1800 ఏళ్ల చరిత్ర ఉందని తెలిపారు. ఈ మేరకు మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ స్వామీ ఆశీర్వాదం పొందినట్లు లోకేశ్ స్పష్టం చేశారు. మఠం ఆధ్వర్యంలో పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీలను నిర్వహించడం గొప్ప విషయమని లోకేశ్ కితాబిచ్చారు. పాఠశాలల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు ఆయనకు చెప్పుకొచ్చారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వారు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. తన వినతికి పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ స్వామీ అంగీకారం తెలిపినట్లు లోకేశ్ వెల్లడించారు.

## చంద్రగ్రహణం సందర్భంగా తిరుమలలో శ్రీవారి ఆలయ ద్వారాలు మూసివేత



**తిరుమల :** చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వారాలను సాంప్రదాయ బద్ధంగా మూసివేసినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. రాత్రి 9.50 గంటల నుంచి సోమవారం తెల్లవారుజామున 1.31 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా శుద్ధి తదితర కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం ఉదయం 3 గంటలకు మళ్లీ శ్రీవారి ఆలయ ద్వారాలు తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు వివరించారు. అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లో వేచి ఉన్న భక్తులందరికీ నిర్దేశిత సమయానికి అనుగుణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం ఏర్పాట్లు కల్పించామని వివరించారు.చంద్రగ్రహణం కారణంగా అన్నప్రసాదం కాంప్లెక్స్, వకుళమాత, పిఏసి%-%2, వైకుంఠం వంటశాలలు మూసి వేసినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాద విభాగం భక్తుల కొరకు 50 వేల పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేసిందన్నారు. అన్నప్రసాద వితరణ సోమవారం ఉదయం 8 గంటల నుంచి పునః ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ అర్చకులు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామాకు జపాన్ ప్రధాని ఇషిబా నిర్ణయం



**టోక్యో:** జపాన్ ప్రధానమంత్రి పదవికి షిగేరు ఇషిబా రాజీనామా చేయనున్నారు. అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీలో చీలికను నిరోధించేందుకు ఆయన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఇషిబా ధ్రువీకరించినట్టు జపాన్ ప్రభుత్వరంగ టీవీ ఎన్‌హెచ్‌కే తెలిపింది. జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో ఇషిబా సారథ్యంలోని ఎల్‌డీపీ ఎగువ సభ, దిగువ సభ రెండింటిలోనూ మెజారిటీని కోల్పోయిన క్రమంలో ఆయన రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. ఎగువ సభలో 248 సీట్ల మెజారిటీని సాధించడంలో ఎన్‌డీపీ విఫలమైంది. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరగడంతో ఓటమికి బాధ్యత వహించాలంటూ పార్టీలోనే అసంతృప్తి పెరిగింది. ఎల్‌డీపీలోని రైట్ వింగ్ ఫాక్షన్ల ఒత్తిడిని గత నెలరోజులుగా తట్టుకుని నిలబడినప్పటికీ ఆయన నాయకత్వంపై పార్టీ అంతర్గత డివిజన్లలో అసంతృప్తులు తీవ్రమయ్యాయి. దీంతో ఆయన రాజీనామా నిర్ణయానికి వచ్చారు. ఇషిబా 1986లో తొలిసారి పార్లమెంటులో అడుగుపెట్టారు. గత ఎల్‌డీపీ ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారు. పలుమార్లు అధ్యక్ష పదవికి కూడా పోటీ చేశారు.

## యువకుడితో మహిళ సాన్నిహిత్యాన్ని చూసిన బాలిక ఇద్దరూ కలిసి చిన్నారిని హత్య




**లక్నో:** వివాహిత మహిళ, యువకుడు సాన్నిహిత్యంగా ఉండటాన్ని ఒక బాలిక చూసింది. తన తండ్రికి ఈ విషయం చెబుతానని ఆమె బెదిరించింది. ఈ నేపథ్యంలో వారిద్దరూ కలిసి ఆ బాలికను హత్య చేశారు. మృతదేహాన్ని బావిలో పడేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 30 ఏళ్ల వివాహిత మహిళకు, పొరుగున ఉండే 17 ఏళ్ల యువకుడి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. సెప్టెంబర్ 4న భర్త, అత్త బయటకు వెళ్లడంతో ఆ మహిళ యువకుడ్ని తన ఇంటికి పిలిచింది. కాగా, వారిద్దరూ సాన్నిహిత్యంగా ఉండటాన్ని ఆ ఇంటికి వచ్చిన ఆరేళ్ల బాలిక చూసింది. దీంతో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని ఆ బాలికను వారు బెదిరించారు. అయితే తన తండ్రికి చెబుతానని ఆ చిన్నారి చెప్పింది. ఈ నేపథ్యంలో మహిళ, ఆ యువకుడు కలిసి ఆ బాలిక గొంతునొక్కి హత్య చేశారు. మృతదేహాన్ని గోనె సంచిలో కుక్కి పాడుబడిన బావిలో పడేశారు. మరోవైపు బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఆ చిన్నారి కోసం వెతకగా బావిలో పడేసిన గోనె సంచిలో బాలిక మృతదేహం లభించింది. ఆమె మెడకు గుడ్డ బిగించి ఉండటంలో షాకయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి చేరుకున్నారు. బాలిక మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా గుడ్డతో గొంతుబిగించి హత్య చేసినట్లు నిర్ధారణ అయ్యింది. కాగా, బాలిక హత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. చివరకు నిందితులైన మహిళ, యువకుడ్ని అరెస్ట్ చేశారు. హత్య సందర్భంగా బాలిక పెనుగులాడటంతో ఆ మహిళ చేతిపై కొరికిన గుర్తులున్నాయని పోలీస్ అధికారి వెల్లడించారు.

## మూడో భార్య చేతిలో హత్యకు గురైన వ్యక్తి. బావిలో మృతదేహాన్ని గుర్తించిన రెండో భార్య



**భోపాల్:** ఒక వ్యక్తిని అతడి మూడో భార్య తన ప్రియుడితో కలిసి హత్య చేసింది. దుప్పట్లలో చుట్టి సంచిలో కుక్కి మృతదేహాన్ని బావిలో పడేశారు. అయితే రెండో భార్య అయిన మూడో భార్య సోదరి బావిలో తేలుతున్న మృతదేహాన్ని గుర్తించింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని అనుప్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సకారియా గ్రామానికి చెందిన 60 ఏళ్ల భయ్యాలాల్ రాజక్‌కు మూడు పెళ్లిళ్లు జరిగాయి. మొదటి భార్య అతడ్ని విడిచి వెళ్లిపోయింది. దీంతో గుడ్డి బాయిని రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు పిల్లలు పుట్టకపోవడంతో గుడ్డి చెల్లెలైన మున్నీని మూడో వివాహం చేసుకున్నాడు. ఆమె ద్వారా ఇద్దరు పిల్లలు పుట్టారు. కాగా, మూడో భార్య మున్నీ అలియాస్ విమలకు స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణ్ దాస్ కుష్వాహ అలియాస్ లల్లూతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భయ్యాలాల్ అడ్డు తొలగించుకునేందుకు ప్లాన్ వేశారు. కూలీ పని చేసే 25 ఏళ్ల ధీరజ్ సహకారం తీసుకున్నారు. ఆగస్ట్ 30న అర్ధరాత్రి వేళ నారాయణ్ దాస్, ధీరజ్ ఆ ఇంటికి చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇంట్లోని మంచంపై నిద్రిస్తున్న భయ్యాలాల్ తలపై సుత్తితో కొట్టి హత్య చేశారు. దుపట్లలో మృతదేహాన్ని చుట్టి సంచిలో కుక్కి గ్రామంలోని బావిలో పడేశారు. మరునాడు రెండో భార్య గుడ్డి బాయి ఆ బావి వద్దకు వెళ్లింది. అందులో ఏదో మూట తేలుతున్నట్లు గమనించి గ్రామస్తులకు చెప్పింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారి సమక్షంలో బావిలోని నీటిని తోడి ఆ మూటను బయటకు తీశారు. దానిని విప్పి చూడగా భయ్యాలాల్ మృతదేహం బయటపడింది. అతడి మొబైల్ ఫోన్ కూడా ఆ బావిలో దొరికింది. మరోవైపు ఈ హత్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. నారాయణ్ దాస్‌తో వివాహేతర సంబంధం నేపథ్యంలో మూడో భార్య మున్నీ తన భర్తను హత్యచేసిందని దర్యాప్తులో తెలుసుకున్నారు. హత్యకు సహకరించిన ధీరజ్‌తో సహా ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## దుబాయ్‌లో రూ.2500 కోట్ల డ్రగ్స్ రాకెట్ సూత్రధారి హై ప్రొఫైల్ లింకులు బహిర్గతం



**దుబాయ్ :** 2024 నవంబర్‌లో ఢిల్లీలో దాదాపు రూ. 2,500 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడింది. ఏకంగా 82 కిలోల హై-గ్రేడ్ కొకైన్ స్మగ్లింగ్ చేస్తూ నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. దేశంలోనే ఈ స్థాయిలో మాదకద్రవ్యాల పట్టివేత జరగడం ఇదే తొలిసారి. ఈ కేసులో పవన్ ఠాకూర్ అనే నిందితుడు ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ) తెలిపిన వివరాల ప్రకారం, సరుకును ట్రక్కులో దేశ రాజధానికి తరలించిన తర్వాత పంపిణీ కోసం గిడ్డంగిలో నిల్వ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పవన్ ఠాకూర్ దుబాయ్ కేంద్రంగా డ్రగ్స్ దందాను నడిపిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో నిందితుడ్ని పట్టుకునేందుకు ఎన్‌సిబి అధికారులు ఇంటర్నేషనల్ సిల్వర్ నోటీస్ జారీ చేశారు. దర్యాప్తు అధికారులు తెలిపిన ప్రకారం, మొదట ఢిల్లీలో హవాలా ఏజెంట్‌గా ప్రస్థానం మొదలుపెట్టి క్రమంగా పెద్ద ఎత్తున మాదకద్రవ్యాల అక్రమ రవాణాలోకి దిగాడు. ఇతడు భారతదేశం, దుబాయ్‌లలో డ్రగ్స్ దందా నిర్వహిస్తున్నాడు. మాదకద్రవ్యాల సరఫరా ద్వారా వచ్చే నల్లధనాన్ని హవాలా మార్గం ద్వారా మళ్లిస్తుంటాడు. భారతదేశం, చైనా, సింగపూర్, హాంకాంగ్, %ఖాజు%లలో క్రిప్టోకరెన్సీ ద్వారా నిందితుడు చేసి లావాదేవీలు, క్రాస్-బోర్డర్ షెల్ కంపెనీల ద్వారా చేసిన కార్యకలపాలకు సంబంధించిన ఆధారాలు సేకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇతడికి ఇప్పటికే పలుమార్లు ఈడీ సమన్లు జారీ చేసినప్పటికీ అధికారుల ముందు హాజరు కాలేదు. దీంతో ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు పవన్ ఠాకుర్ పై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇక, 2024 నవంబరులో ఢిల్లీలో కొకైన్ స్వాధీనం చేసుకున్న కొద్దికాలానికే పవన్ కుటుంబంతో సహా ఇండియా నుండి పారిపోయి దుబాయ్‌లో స్థిరపడ్డాడు. అక్కడ నుంచే స్మగ్లింగ్, మనీలాండరింగ్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## ధైర్యంగా అమెరికాపై 75% సుంకాలు వేయండి- మోదీకి కేజ్రీవాల్ సవాల్



**న్యూ ఢిల్లీ:** అమెరికా దిగుమతులపై ధైర్యంగా 75 శాతం సుంకం విధించాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు ప్రతిస్పందననగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిసెంబర్ 31వ తేదీ వరకు అమెరికా నుంచి పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని మినహాయించాలన్న కేంద్రం నిర్ణయం భారత పత్తి రైతులను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ఇది అమెరికా రైతులను ధనవంతులుగా, గుజరాత్ సాగుదారులను పేదలుగా మారుస్తుందని ఆయన అన్నారు. "ప్రధాని ధైర్యం చూపించాలని మేం కోరుతున్నాం. దేశం మొత్తం మీ వెనుక ఉంది. భారతదేశం నుంచి వచ్చే ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకం విధించింది. మీరు అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. దేశం దానిని భరించడానికి సిద్ధంగా ఉంది. దానిని విధించండి. అప్పుడు ట్రంప్ తలొగ్గుతుందో లేదో చూడండి" అని కేజ్రీవాల్ అన్నారు. మోకాళ్లపై మోదీ ప్రభుత్వం పడింది! అమెరికా నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం సుంకం విధించాలని, కనీస మద్దతు ధరను నిర్ణయించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. 20 కిలోలకు రూ. 2,100 చొప్పున పత్తిని సేకరించాలని, అలాగే ఎరువులు, విత్తనాలపై సబ్సిడీని కూడా ఆయన డిమాండ్ చేశారు. భారత్?పై అమెరికా విధించిన 50 శాతం సుంకం వజ్రాల కార్మికులను కూడా ప్రభావితం చేసిందని, ఎందుకంటే మోదీ ప్రభుత్వం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు మోకాళ్లపై పడిందని ఆరోపించారు. ప్రధాని ఎందుకు వంగి బలహీనంగా మారారుడిసెంబర్ 31 వరకు పత్తిపై దిగుమతి సుంకం మినహాయింపును పొడిగించాలనే నిర్ణయం ఎగుమతి మార్కెట్లలో భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ట్రంప్ భారత్?పై 50 శాతం సుంకం విధించినప్పుడు, మోదీ దానికి ప్రతిగా పెంచలేదని తెలిపారు. కానీ దానిని (అమెరికా నుంచి పత్తి దిగుమతులపై) 11 శాతం తగ్గించారని, ప్రధాని ఎందుకు వంగి బలహీనంగా మారారని ప్రశ్నించారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అని, ఇక్కడి ప్రజలు మోదీ వెనుక నిలబడతారని అన్నారు. "దేశం మొత్తం మోదీజీ వెనుక నిలబడి ఉంది. ఆయన (ట్రంప్) 50 శాతం సుంకం విధించారు. మోదీజీ పత్తిపై 100 శాతం సుంకం విధించి ఉండాలి. ట్రంప్ తలవంచాల్సి వచ్చేది. ట్రంప్ ఒక పిరికివాడు. తనను ధిక్కరిస్తే అన్ని దేశాల ముందు ఆయన తలవంచుతారు. నాలుగు అమెరికన్ కంపెనీలను మూసివేయండి, వారు ఇబ్బందుల్లో పడతారు" అని ఆయన పేర్కొన్నారు. అమెరికా నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం సుంకాన్ని తొలగించాలనే భారత్ విధాన నిర్ణయం కారణంగా, అక్టోబర్-నవంబర్‌లో రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చినప్పుడు వారి ఉత్పత్తులను విక్రయించబోమని కేజ్రీవాల్ అన్నారు. "అమెరికా నుంచి పత్తి (భారతదేశంలోకి) వచ్చినప్పుడు, ఇక్కడి రైతులకు మార్కెట్లో రూ. 900 కంటే తక్కువ లభిస్తుంది. రైతుల విషయంలో ఇదే జరుగుతోంది. అమెరికా రైతులు ధనవంతులుగా మారుతున్నారు. గుజరాత్ రైతులు పేదలుగా మారుతున్నారు" అని తెలిపారు. "ఇప్పుడు మన దేశంలోని రైతులు తమ పత్తిని అమ్మడానికి మార్గం లేదు. మన దేశంలోని రైతు రుణం తీసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేశాడు, (వ్యవసాయ) కార్మికులకు డబ్బు చెల్లించారు. ఇప్పుడు ఆయన రుణాన్ని ఎలా తిరిగి చెల్లిస్తాడు? బలవన్మరణకు పాల్పడడం తప్ప వేరే మార్గం ఉండదు" అని ఆప్ కన్వీనర్ పేర్కొన్నారు. అమెరికా ముందు భారత్ నిస్సహాయతను కూడా ఆయన ప్రశ్నించారు. ట్రంప్ సుంకాలు విధించిన ఇతర దేశాలు తీవ్రంగా స్పందించాయని కేజ్రీవాల్ తెలిపారు. కానీ భారత్ ఎటువంటి చర్య తీసుకోలేదని పేర్కొన్నారు.

## 11 ఏళ్ల బాలికపై అత్యాచారం పుట్టిన గంట తర్వాత ఆ బిడ్డ.



**ఉత్తర ప్రదేశ్:** ఉత్తర ప్రదేశ్ లో దారుణం చోటుచేసుకుంది. 31 ఏళ్ల ఓ వివాహితుడు 11 ఏళ్ల బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడు. అతడి కారణంగా బాలిక గర్భం దాల్చింది. ఏడు నెలలకే డెలివరీ అయింది. పుట్టిన బిడ్డ గంట తర్వాత ప్రాణాలు విడిచింది. పోలీసులు, బాలిక అన్న చెప్పిన వివరాల మేరకు.. బరేలీ జిల్లాలోని నవాబ్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన 31 ఏళ్ల రషీద్‌కు పెళ్లై ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఇంటి దగ్గరలో నివసించే 11 ఏళ్ల బాలికపై అతడి కన్నుపడింది. తినడానికి పండ్లు ఇస్తానని చెప్పి బాలికను ఇంటికి తీసుకెళ్లాడు. తర్వాత అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇది ఎనిమిది నెలల క్రితం జరిగింది. ఇక అప్పటి నుంచి బాలికను భయపెట్టి తరచుగా అత్యాచారం చేస్తూ ఉన్నాడు. గురువారం బాలిక తీవ్ర కడుపునొప్పికి గురైంది. తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయగా బాలిక ఏడు నెలల గర్భంతో ఉన్నట్లు తేలింది. ఇక, అదే రోజు బాలికను తల్లిదండ్రులు డిస్ట్రిక్ట్ ఉమెన్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాలిక ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ఏడు నెలల్లోనే పుట్టడంతో గంట తర్వాత బిడ్డ చనిపోయింది. బాలిక పరిస్థితి ఇప్పుడిప్పుడే మెరుగుపడుతోంది. డెలివరీకి ముందు బాలిక రషీద్ పేరును కుటుంబసభ్యులకు చెప్పింది. వారు పోలీస్ స్టేషన్‌లో అతడిపై కేసు పెట్టారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శనివారం అతడ్ని అరెస్ట్ చేశారు. చనిపోయిన బిడ్డనుంచి డీఎన్‌ఏ సాంపిల్స్ సేకరించి టెస్ట్‌కు పంపారు. ఈ సంఘటనపై నవాబ్ గంజ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అరుణ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. 'అత్యాచారం గురించి బయటకు చెబితే ఇంట్లో వాళ్లను చంపేస్తానని రషీద్ బాలికను బెదిరించాడు. వీడియో తీసి బ్లాక్ మెయిల్ చేశాడు. పలుమార్లు అత్యాచారం చేశాడు. శుక్రవారం రషీద్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. బిడ్డ, రషీద్ నుంచి డీఎన్‌ఏ సాంపిల్స్ సేకరించి టెస్టుకు పంపాము' అని తెలిపారు.

## ప్రజ్వల్ రేవణ్ణకు జైలులో లైబ్రరీ క్లర్క్‌గా పని రోజుకు రూ.522 జీతం



**బెంగళూరు:** అత్యాచారం కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న కర్ణాటకలోని హసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు పరప్పన అగ్రహార జైలులో లైబ్రరీ క్లర్క్‌గా పని కేటాయించారు. తోటి ఖైదీలకు పుస్తకాలు జారీ చేయడం, వాటి రికార్డులను నిర్వహించడం వంటి బాధ్యతలు ఆయన నిర్వహించాలి. ఈ పని చేసినందుకు రోజుకు రూ. 522 చెల్లిస్తారు. కాగా, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడు, జేడీ(ఎస్) సీనియర్ నేత, హొలెనరసిపుర ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ కుమారుడైన ప్రజ్వల్ రేవణ్ణపై నమోదైన అత్యాచారం కేసులో ట్రయల్ కోర్టు జీవిత ఖైదు విధించింది. జైలు నిబంధనల ప్రకారం జీవిత ఖైదు శిక్ష పడిన వారు జైలులో ఏదో ఒక పని చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పరిపాలనా పరమైన పనులు చేయడానికి రేవణ్ణ ఆసక్తి చూపినట్లు జైలు అధికారులు తెలిపారు. అయితే ఆయనకు లైబ్రరీ క్లర్క్ పని అప్పగించినట్లు చెప్పారు. మరోవైపు ఖైదీలు సాధారణంగా వారానికి మూడు రోజులు, నెలలో కనీసం 12 రోజులు జైలులో పని చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం కోర్టు విచారణలకు హాజరు కావడం, న్యాయవాదులను కలిసేందుకు ప్రజ్వల్ రేవణ్ణ ఎక్కువ సమయం కేటాయిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనకు కేటాయించిన లైబ్రరీ క్లర్క్ పని షెడ్యూల్ పరిమితంగా ఉన్నదని వెల్లడించారు.

## నోట్లో యాసిడ్ పోస్తా బీజేపీ ఎమ్మెల్యేకు టీఎంసీ నేత వార్నింగ్



**పశ్చిమబెంగాల్:** పశ్చిమబెంగాల్ లో ఓ బీజేపీ ఎమ్మెల్యే పై తృణమూల్ కాంగ్రెస్ నేత అబ్దుర్ రహీం చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఓ కార్యక్రమంలో మాల్దా జిల్లా టీఎంసీ అధ్యక్షుడు అబ్దుర్ రహీం బక్షి మాట్లాడుతూ.. బీజేపీ ఎమ్మెల్యే శంకర్ ఘోష్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ నుంచి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన 30 లక్షల మందిని బంగ్లాదేశీయులు, రోహింగ్యాలుగా అభివర్ణిస్తూ అసెంబ్లీలో శంకర్ ఘోష్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఆయన నోట్లో యాసిడ్ పోసి బూడిద చేస్తానంటూ హెచ్చరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ వాసులను వేధిస్తున్నారని, నిర్బంధ శిబిరాల్లో ఉంచుతున్నారని ఆరోపించారు. బెంగాల్ ప్రజలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్న బీజేపీని రాష్ట్రం నుంచి బహిష్కరించాలని ప్రజలను కోరారు. అబ్దుర్ రహీం వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. అధికార టీఎంసీ రాష్ట్రంలో హింస, బెదిరింపు సంస్కృతులను పెంచుతోందని ఆరోపించింది. త్వరలో ఎన్నికలు రానుండటంతో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందనే భయంతో టీఎంసీ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని బీజేపీ నేత ఖాగెన్ ముర్ము అన్నారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను నిరోధించడంలో విఫలమైనందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా శిరస్సు ఖండించి బల్లపై ఉంచాలంటూ టీఎంసీ ఎంపీ మహువా చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఇటీవల దుమారం రేపిన విషయం తెలిసిందే. వివాదాల జోలికి పోవద్దని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సూచించినప్పటికీ.. వరుసగా టీఎంసీ నేతలు తమ వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుండటం గమనార్హం.

## ఉత్తర కొరియాలో అమెరికా సీక్రెట్ ఆపరేషన్



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ 2019లో వియత్నాంలో దౌత్య చర్చలకు సిద్ధమవుతున్న వేళ అమెరికా ఒక రహస్య ఆపరేషన్‌ను చేపట్టిందట. ఉత్తర కొరియాలో కిమ్‌కు సంబంధించిన ప్రైవేటు సమాచారాన్ని నిరోధించేందుకు ఒక ఎలక్ట్రానిక్ పరికరాన్ని అమర్చాలని అగ్రరాజ్యం భావించింది. అత్యంత రహస్యంగా ఒసామా బిన్ లాడెన్‌ను మట్టుబెట్టిన నేవీ సీల్ టీమ్ 6 రెడ్ స్క్వాడ్రన్‌కు ఈ బాధ్యత అప్పగించింది. అయితే, ఈ ఆపరేషన్ అమలు చేసే క్రమంలో ఓ మత్స్యకార బోటు రావడం, కమాండోలు జరిపిన కాల్పుల్లో అందులోని వారు ప్రాణాలు కోల్పోవడంతో ఆ పరికరాన్ని అమర్చకుండానే 'సీల్' టీమ్ వెనుదిరగడం జరిగింది. దీంతో ఈ ఆపరేషన్ అమెరికా నిలిపివేసినట్టు 'ది న్యూయార్క్ టైమ్స్' తాజా కథనంలో పేర్కొంది. నాకేమీ తెలియదునార్త్ కొరియాలో అమెరికా సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించడంపై డొనాల్డ్ ట్రంప్‌ను మీడియా శుక్రవారం నాడు ప్రశ్నించినప్పుడు దాని గురించి తనకేమీ తెలియదని చెప్పారు. ఈ మిషన్ గురించి తాను వినడం ఇదే మొదటిసారని అన్నారు. ఆపరేషన్ జరిగిందిలా. కిమ్ ప్రైవేటు సమాచారాన్ని నిరోధించేందుకు ఎలక్ట్రానిక్ పరికరాన్ని అమర్చాలని అమెరికా భావించిందనేది ది న్యూయార్క్ టైమ్స్ కథనం. ఇది రిస్క్‌తో కూడిన ఆపరేషన్ అయినందున అధ్యక్షుడి ఆమోదం తప్పనిసరని, అప్పట్లో అధ్యక్షుడిగా ఉన్న ట్రంప్ ఇందుకు ఆమోదించారని సమాచారం. ఉత్తర కొరియా సరిహద్దు ఆంక్షలు విధించడం సీల్‌కు సవాలుగా మారిందట. అయినప్పటికీ కొన్ని నెలల పాటు రిహార్సల్స్ చేసిన సీల్ టీమ్ రంగంలోకి దిగింది. బ్లాక్ సూట్‌లు, నైట్ విజన్ అద్దాలు, నిఘాకు చిక్కని ఆయుధాలతో ఉత్తర కొరియా తీరానికి చేరింది. అయితే అనూహ్యంగా అటువైపు చేపలు పట్టే బోటు ఒకటి వచ్చింది. దీంతో మిషన్ కమాండర్‌తో కమ్యూనికేషన్ పంచుకునే అవకాశం లేకపోవడంతో సీల్ టీమ్ ఆ బోటుపై కాల్పులు కాల్చిచంపింది. మృతదేహాలను ఛిద్రం చేసి నీటిలో పడేసింది. మిషన్‌ను రద్దు చేసి ఎలక్ట్రానికి పరికరాన్ని అమర్చకుండానే వెనుదిరిగింది. ఆ తర్వాత వియత్నాం సదస్సులో కిమ్‌తో ట్రంప్ చర్చలు జరిపినప్పటికీ ఎలాంటి ఒప్పందం కుదరలేదు. దీంతో నార్త్ కొరియా మేలో క్షిపణి పరీక్షలు తిరిగి ప్రారంభించింది. కాగా, ఈ ఆపరేషన్ గురించి ట్రంప్ యంత్రాంగం అమెరికా కాంగ్రెస్‌లోని కీలక సభ్యులకు కూడా తెలియజేయలేదట. 2019 మిషన్‌పై తాజా కథనం వెలువడేంత వర కూ బయట ప్రపంచానికి ఈ విషయం తెలియదు. ఈ ఆపరే షన్‌లో పాల్గొన్న వారిని ఆ తర్వాత ప్రమోట్ చేశారని సమా చారం. అయితే ఈ మిషన్‌పై ఇన్వెస్టిగేషన్ చేపట్టడంతో 2021 లో బైడెన్ యంత్రాంగం కాంగ్రెస్ కీలక సభ్యులతో ఈ ఆపరేషన్ గురించి టూకీగా వివరించారట. అయితే ఇన్వెస్టిగేషన్‌లో ఏమి తేలిందనేది మాత్రం ఇప్పటికీ రహస్యంగానే ఉండిపోయింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వెళ్లి మళ్లీ వస్తాను అంటూ నిమగ్నానికి బయలుదేరిన గణపయ్య.



**అల్లూరి: మారేడుమిల్లి**

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి గ్రామం నందు నవరాత్రులు పూర్తి చేసుకుని నిమగ్నానికి బయలుదేరిన గణపయ్య శనివారం గ్రామమంతటా ప్రారంభమైన ప్రధాన రహదారి వెంబడి భక్తుల కోలాటాల నడుమ గణపతి బప్పా మోరియా అనే నినాదాన్ని మారుమోగిన వీధిలో డప్పులు మోతలతో ఆనందాల మధ్య గణనాథుడికి గంగమ్మ ఒడికి తరలి వెళ్లారు. దారి పడుకున్నా భక్తులు నృత్యం చేస్తూ పూలతో స్వామివారికి వీడ్కోలు పలికారు. ఇటువంటి అవంచనాలు సంఘటనలు జరగకుండా మారడమిల్లి గణేష్ యూత్ కమిటీ కుర్రోళ్ళు మరి పోలీసు వారు ఎక్కడ గొడవలు తావు లేకుండా ప్రశాంతంగా నిమగ్నం జరిపించారు.

## చింతలపూడి ఏఎంసీ చైర్మన్ దుర్గా పార్వతి మధుబాబులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ఏలూరు జిల్లా**

: చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ సీతారాల దుర్గా పార్వతి మధుబాబు ని కలసి భూకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ సినీకధారచయిత ,రియల్టర్ చీదరాల చెన్నారావు, రాష్ట్ర కాపు సంఘ ప్రచార కార్యదర్శి ఆది సత్యనా రాయణ డాకర్ రెడ్డి హెమంత్ కుమార్ .

## రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్ గూడపాటి కేశవరావు.



**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా.... కామ వరపుకోట మండలం ఆడమిల్లి పంచాయతీలో ఈరోజు పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డులను ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జురి బాబ్జి,ఆర్.మోహన్ రావు, భాస్కరరావు, జె.కొండయ్య, ఎం. రమేష్, పి. పుల్లారావు, ఆంజనేయులు, డి అబ్రహం, నాగే శ్వరరావు, భుజంగరావు, విజయ్ బాబు, తదితరుకూటమి నాయకులు కార్యకర్తలు భిమానులు పాల్గొన్నారు.

## దీపిక హాస్పిటల్ ను సీజ్ చేయాలి

**- నిందితుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**- యాజమాన్యం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి**
**- ఐపి రోగి పై అత్యాచారం అమానుషం**
**- ఆసుపత్రి నిర్వహణ పై అధికారులు పర్యవేక్షించాలి**
**- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్**



**అనంతపురం :** చికిత్స కోసం దీపిక ఆసుపత్రిలో డాక్టర్ సూచన ల మేరకు అడ్మిట్ అయిన యువతి కి మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేసిన కాంపౌండర్ దీక్షిత్ అని పిలువబడే దక్షిణామూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ డిమాండ్ చేశారు. ఇన్ పేషెంట్ కు రక్షణ కల్పించలేకపోయిన ఆసుపత్రి యాజమాన్యంపై, పరారీలో ఉన్న డాక్టర్ వెంకటేశ్వర్లు పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో ఇలాంటి సంఘటన లను పోలిన ఘటనలు పలు ఆసుపత్రులలో జరిగినప్పటికీ, ఉన్నతాధికారులు పర్యవేక్షించక పోవడం వల్ల అవి పునరావృత్తం అవుతున్నాయి అన్నారు. బాధిత యువతకి న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తామన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం :** అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న జరగనున్న సూపర్ సిక్స్.సూపర్ హిట్ భారీ బహిరంగ సభ కోసం నేడు జిల్లా కేంద్రానికి చేరుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ కు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నందు ఘనంగా అపూర్వ స్వాగతం పలికిన కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దాగుబాటి వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, స్థానిక టీడీపీ నాయకులతో కలసి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ తో సభ వేదిక, ఇతర ఏర్పాట్ల పనులు పూర్తవుతున్న విషయాన్ని చర్చించారు.ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నానని ఇంత త్వరగా పనులు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## ధర్మాజీ గూడెం పరిసర ప్రాంతాల్లో కరెంటు నిలుపుదల వినియోగదారులు. సహకరించవలెను.

**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం ధర్మాజీగూడెం సెక్షన్ పరిధిలో ఉన్న 33/ 11 కెవి ధర్మాజీగూడెం సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల పనుల కొరకు ది. 8వ. తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2. గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును. అందువల్ల 33 / 11 కె.వి ధర్మాజీ గూడెం. కాటమరారెడ్డిపల్లి కొనిజర్ల మట్టం గూడెం టి సి హెచ్ ఆర్ పాలెం అయ్యప్పరాజు గ్రామాలు పరిసర ప్రాంతాలకు ఏర్పడులు కావున వినియోగదారులు గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాము కే యం అంబేద్కర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏలూరు.

# అక్షరమే పదునైన ఆయుధం - జ్ఞానమే మహోన్నత వ్యక్తిత్వం

**(08 సెప్టెంబర్ "అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం" సందర్భంగా)**

అక్షరాస్యత ఒక ప్రధాన మౌళిక మానవ హక్కు. మన తలరాతను మనమే రాసుకోవడానికి అక్షర జ్ఞానం కావాలి. "ప్రపంచ ప్రగతి రథానికి శక్తివంతమైన ఇంధనం విద్య మాత్రమే" అని నెల్సన్ మండేలా అనడం మనకు గుర్తుంది. మనిషికి ధైర్యాన్ని, నైపుణ్య జ్ఞానాన్ని, అద్భుత గుణాన్ని, ఆకర్షణీయ వేతనాన్ని, సమాజంలో గౌరవాన్ని ఇవ్వగలిగేది, ఎవరూ దోచుకోలేని ఏకైక అదృశ్య నిధి అక్షరాస్యతతో కూడిన జ్ఞాన సంపదే. ఆలోచనాశక్తి, విశ్లేషణాత్మక యుక్తి, వ్యక్తిత్వ వికాస జ్యోతి అక్షరం నేర్పిన సుజ్ఞానమే. ప్రపంచ గుర్తింపును, ఎనలేని ఆత్మ విశ్వాసాన్ని నింపగలిగే సామర్థ్యం అక్షర జ్ఞానానికే ఉన్నది. మనిషిని మహా మనీషిగా, సామాన్యున్ని అసమాన్యుడిగా, సాధారణ వ్యక్తిని వివేకవంతుడిగా నిలుపగలిగే శక్తి ఒక్క అక్షరానికి మాత్రమే ఉంటుంది. పేదరిక నిర్మూలన, ఆరోగ్యకర కుటుంబ జీవనం, ఆనంద తోరణాల నీడలను ఇవ్వగలిగేది అక్షరం నేర్పిన జ్ఞానమే. నిరక్షరాస్యత ఉన్న సమాజంలో నిలువు దోపిడీ, శ్రమ దోపిడీ, వెనుకబాటుతనం, అజ్ఞాన అంధకారం, అశాంతి మంటలు, రాక్షసుల కేరింతలు రాజ్యమేలుతాయి. ఒక వ్యక్తి బాధ్యతగా జీవించడానికి చదవడం, రాయడం, సంఖ్యా జ్ఞానం కనీసంగా అవసరం అవుతాయి.

**అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం-2025 ఇతివృత్తం:** ప్రపంచాభివృద్ధిలో ప్రధాన అంశంగా అక్షర జ్ఞానం నిలుస్తున్నదని గుర్తించిన ఐరాస-యునెస్కో 1967 నుంచి ప్రతి ఏట 08 సెప్టెంబర్ రోజున "అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం (ఇంటర్నేషనల్ లిటరసీ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. అక్షరాస్యత పట్ల అవగాహన, అక్షరాస్యత అవసరం, అక్షరాస్యత అద్భుత ప్రయోజనాలను ప్రచారం చేయడానికి ఈ వేదికలు వినియోగపడుతున్నాయి. నాటి సాంప్రదాయ బోధనా పద్ధతుల నుంచి నేటి డిజిటల్ యుగపు సాంకేతికాభివృద్ధి బోధనల వరకు అనంత మార్పులు చోటుచేసుకున్నాయి. అక్షరాస్యత అంటే రాయగలగడం, చదువగలగవడం మాత్రమే కాదని, అక్షర జ్ఞానం అంటే స్వతంత్రంగా ఆలోచించగలగడం, మంచి చెవులను విశ్లేషించగలగడం, స్వయం నిర్ణయాలు తీసుకోగలగడం, సామాజిక మూఢ విశ్వాసాలను సరి చేసుకోగలగడం, వ్యక్తిగా ఎదగడం అని అర్థం చేసుకోవాలి. 2025 అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ ఇతివృత్తంగా "డిజిటల్ యుగంలో అక్షరాస్యత ప్రోత్సాహం (ప్రమోటింగ్ లిటరసీ ఇన్ ది డిజిటల్ ఏరా)" అనే అంశాన్ని తీసుకొని డిజిటల్ సాంకేతికలను జోడించి అక్షర జ్ఞానాన్ని పెంచడం జరుగుతోంది. అనేక భాషలు మాట్లడే మానవాళి మధ్య భాషా అంతరాలను తగ్గిస్తూ, ప్రపంచవ్యాప్త అవగాహన కల్పిస్తూ, విశ్వ శాంతికి ఊతం ఇస్తూ, అక్షరాస్యతను పెంచడం ఒక సవాలుగా మారింది. నేడు సాధారణ అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యత కూడా కనీస అవసరం అవుతున్నది.

**అక్షరాస్యతలో భారతం:** ప్రపంచవ్యాప్తంగా 739 మిలియన్ల యువత, వయోజనులు ఉన్నట్లు 2024 గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ అక్షరాస్యత రేటు 86 శాతంగా నమోదు అయ్యింది. ప్రతి పది మందిలో నలుగురు పిల్లలు కనీసం రాయగలగడం లేదని, 272 మంది పిల్లలు, కౌమార యువత బడులకు దూరంగా ఉన్నారనే కఠోర వాస్తవాలు మనసులను కలచి వేస్తున్నాయి. 2023-24 గణాంకాల ప్రకారం భారత్‌లో 80 శాతం వరకు అక్షరాస్యత రేటు నమోదు అయ్యింది. పాఠశాలలు నలుమూలలకు విస్తరించడం, మౌళిక సదుపాయాలు అందుబాటులోకి రావడం, ప్రజల్లో అవగాహన పెరగడం, మధ్యాహ్న భోజన పథకం అమలు, 14 ఏండ్ల వరకు ఉచిత నిర్బంధ విద్య చట్టం అమలు, ప్రభుత్వాలు నిధులను కేటాయించడం లాంటి అంశాలు అక్షరాస్యత రేటు పెరగడానికి ఉపయుక్తంగా ఉన్నాయి. నేడు పట్టణాలతో పోల్చితే గ్రామీణంలో అక్షరాస్యత రేటు తక్కువగా ఉండడం విచారకరం. గ్రామీణంలో 77.5 శాతం నమోదు కాగా పట్టణ ప్రాంతాల్లో 89 శాతం వరకు నమోదు అవుతున్నది. పట్టణాల్లో పాఠశాలల అందుబాటు, చక్రాల వసతులు, సాంకేతిక మౌళిక వనరులు, ఆర్థికంగా బలపడిన కుటుంబాలు, సుశిక్షితులైన టీచర్స్ ఉండడంతో అక్షరాస్యత రేటు అధికంగా నమోదు అవుతున్నది. నేడు సంప్రదాయ అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యతను కూడా నేర్పాల్సిన సమయం ఆసన్నం అయ్యింది, ఇదో సవాలుగా నిలువనుంది. భాషా అంతరాలను తగ్గించడం, సామాన్యప్రజను అక్షర జ్ఞానంలో శక్తివంతులుగా చేయడం, టెక్నాలజీని మనకు అనుకూలంగా మార్చుకోవడం, సామాజిక ఏకీకరణకు ప్రాధాన్యం ఇవ్వడం, అవగాహన పెంచడం, ఉద్యోగ ఉపాధులను కల్పించడం, సృజనకు పెద్ద పీట వేయడం, ఆవిష్కరణలకు పదును పెట్టడం, గ్రామీణులను జనజీవన స్రవంతిలోకి ఆహ్వానించడం లాంటివి అక్షర జ్ఞానంతో మాత్రమే సుసాధ్యం అవుతాయని తెలుసుకొని, మన వంతు బాధ్యతను నిర్వహిద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# వృద్ధుల అనారోగ్య సమస్యలకు వరంగా మారిన ఫిజియోథెరపిస్టుల సేవలు

**(08 సెప్టెంబర్ "ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం" సందర్భంగా)**

పుట్టిన వారు గిట్టక తప్పదు. చిన్న పిల్లలు యువకులుగా, యువత వయోజనులుగా, వయోజనులు వృద్ధులుగా మారడం అనివార్యం. వయస్సు పెరిగిన కొలది అనారోగ్య సమస్యలు, శరీర కదలికలు, కీళ్ల కదలికలు, శ్రేయస్సు, జీవన నాణ్యత, స్వయం ప్రతిపత్తితో జీవితం క్రమంగా తగ్గుతాయి. వయోవృద్ధుల్లో అనారోగ్య సమస్యలు పెరగడమే కాకుండా శరీర కదలికలు, చురుకుగా కదలడం క్రమంగా తగ్గడంతో ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు శక్తి సామర్థ్యాలు, సంతులిత జీవన విధానం, ఆత్మ విశ్వాసం నూరి పోయడానికి "ఫిజియోథెరపీ" వైద్య విధానాలు, ఫిజియోథెరపిస్టు"ల అమూల్య సేవలు అత్యంత ప్రయోజనకరంగా ఉపయోగపడతాయి. ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా క్రమంగా పెరుగుతున్నట్లు జనాభా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2019లో ప్రపంచ జనాభాలో 1 బిలియన్ 60 ఏండ్లు దాటిన సీనియర్ సిటిజన్స్ ఉన్నారని తేలింది. 2030 వరకు వీరి సంఖ్య 1.4 బిలియన్లు, 2050 నాటికి 2.1 బిలియన్ల వృద్ధులు ఉంటారని అంచనా వేస్తున్నారు. 2050 నాటికి 80 ఏండ్లు దాటిన వయోవృద్ధులు 426 మిలియన్లు అందవచ్చని అంచనా.

**ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం-2025:** ఫిజియోథెరపీ వైద్య విధానంతో పాటు ఫిజియోథెరపిస్టుల పాత్రను వివరించడానికి, సామాన్యులకు అవగాహన పర్చడానికి, వయస్సు మళ్లిన లేదా ప్రమాదాలకు గురైన లేదా ఎముకల సంబంధ ఇబ్బందులతో సతమతం అవుతున్న రోగులకు ఫిజియోథెరపిస్టుల సేవలను గుర్తించడానికి ప్రతి ఏట సెప్టెంబర్ 08న విశ్వ మానవాళి "ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం (వరల్డ్ ఫిజియోథెరపీ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ఫిజియోథెరపీ వైద్య సేవలతో శారీరక చురుకుదనం పెరగడం, స్వతంత్రంగా జీవించడం, భవిష్యత్తులో ఆరోగ్యంగా జీవించడం సుసాధ్యం అవుతున్నది. వయోవృద్ధులు నిత్యం పలు ఆరోగ్య సమస్యలతో సతమతం కావడం, పడి పోవడంతో గాయాల పాలు కావడం తరుచుగా జరుగుతుంది. వయోవృద్ధుల జనాభా పెరగడంతో వారి చురుకుదనం, శరీర అవయవాల కదలికలు, శారీరక బలం, శ్రేయస్సుకు భంగం కలుగుతోందని, ఈ వర్గానికి ఫిజియోథెరపిస్టులు లేదా ఫిజియోథెరపీ వైద్యం ఒక అద్భుత వరంగా మారుతున్నది.

**ఫిజియోథెరపీ వైద్య విధాన ప్రయోజనాలు :** వయస్సును మరిచి ప్రతి ఒక్కరు శారీర క్రమ లేదా వ్యాయామాలు చేయడం తప్పనిసరి. ఫిజియోథెరపిస్టులు వ్యక్తుల సమస్యలను బట్టి శారీరక వ్యాయామాలు సూచిస్తారు. కండరాల పటుత్వం, అవయవాల కదలికలు, సమతుల్య జీవన విధానం కొనసాగడానికి ఫిజియోథెరపీ ఎంతగానో ఉపయోగపడుతున్నది. శరీరం బలహీనంగా మారకుండా ఉండడానికి ప్రతి రోజు విధిగా ఫిజియోథెరపిస్టుల సూచన మేరకు వ్యాయామాలు చేయడం జరుగుతున్నది. వయోవృద్ధుల ఆరోగ్య సౌభాగ్యానికి, నాణ్యమైన జీవితాన్ని గడపడానికి ఫిజియాథెరపీ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటున్నది. ఫిజియోథెరపీ సేవలతో శరీర అవయవాల కదలికలు సాధారణ స్థితికి రావడం, నొప్పులు తప్పడం, స్వతంత్రంగా జీవించగలగడం, గాయాల నుంచి బయట పడడం, ఆరోగ్య సమస్యలు రాకుండా చూడడం, శారీరక శక్తిని పెంచడం, శరీర అవయవాల చురుకుదనం, ఎముకలు విరిగిపడడు పూర్వ స్థితికి తీసుకురావడం, ఊపిరితిత్తులను చైతన్య పరచడం, కీళ్ల నొప్పులను తగ్గించడం, జ్వరం తగ్గడం లేదా సర్జరీ అనంతర సేవలు లాంటి ప్రయోజనాలు ఒనగూడుతాయి. ఇలాంటి రోగులకు సరైన వ్యాయామాలు, మ్యాన్యువల్ థెరపీ, ఆరోగ్య పరిరక్షణ విద్య, ఆధునిక సాంకేతిక చికిత్సా మార్గాలతో ఆరోగ్యం కుదుట పడుతుందని గమనించాలి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అన్ని వయస్సుల వారికి ఫిజియోథెరపీ సేవలు విధిగా అవసరం అవుతున్నాయి. ఆర్థోపెడిక్, న్యూరో, చెస్ట్, లేజర్ థెరపీ, వెన్ను నొప్పి లాంటి వర్గాల చికిత్సకు ఫిజియోథెరపీ సేవలు అందుతున్నాయి. ఒక ప్రమాదం లేదా చికిత్స తర్వాత, దీర్ఘకాలిక న్యూరో సమస్యలు, భవిష్యత్తు సమస్యల నివారణ, రోగులకు అవసర అవగాహన లాంటివని ఫిజియోథెరపీ వైద్య సేవల కిందికి వస్తాయి. ఫిజియోథెరపీస్టులు వాడే ప్రధాన టెక్నిక్స్‌లో బలాన్ని పెంచడం, శరీర సమతుల్యత - సమన్వయ వ్యాయామాలు, స్ట్రెచ్చింగ్, పోస్చర్ కరెక్షన్ వ్యాయామాలు, శ్వాస వ్యాయామాలు, మాన్యువల్ థెరపీ, లేజర్ థెరపీలు లాంటివి వస్తాయి. నేటి వైద్య విధానాల్లో ఫిజియోథెరపీ కూడా ఒక ముఖ్య భాగం అయ్యింది. అవసరం అయినపుడు ఫిజియోథెరపిస్టును సంప్రదించడం తప్పనిసరి అని తెలుసుకుందాం, తుది శ్వాస వరకు సంపూర్ణ ఆరోగ్యంతో స్వతంత్రంగా జీవిద్దాం. ఫిజియోథెరపిస్టులకు కృతజ్ఞతలు తెలియజేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభాకార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం..

**అనంతపురం :** 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం సమన్వయంతో విజయవంతం చేయండి అనంతపురం...ఈనెల 10న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక జిఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్ సవిత, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా. పి నారాయణ , ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సంయుక్తంగా సభా వేదిక ఏర్పాటు, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్,



పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , అహుడా ఛైర్మెన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కే. రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిలక మధుసూదన్ రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బి. వి . వెంకట రాముడు తో పాటు పలువురు కూటమి ముఖ్య నాయకులతో కలిసి సమీక్షించి మాట్లాడుతూ సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతోకార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఇబ్బందులు లేకుండా బాధ్యత యుతంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పార్కింగ్, భోజన వసతి, వేదిక ఏర్పాటు, భద్రత, ట్రాఫిక్ సడలింపు చర్యలు, త్రాగునీటి సౌకర్యం ,నిరంతర విద్యుత్ సరఫరా ,పారిశుద్ధ్య పనులు తదితర మౌలిక వసతుల కల్పన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేయాలని మంత్రులు సభా కార్యక్రమాల నిర్వహణ బృందానికి సూచించారు. అనంతరం ప్రెస్ మీట్ లో మంత్రులు మాట్లాడుతూ ఈ నెల 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం సమన్వయంతో విజయవంతం చేయండని పిలుపునిచ్చారు.

# పరిటాల స్వగ్రామం వెంకటాపురంలో మంత్రులు, ఎమ్మెల్యేల సందడి

**పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు**
**మహాలయ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, టిడిపి నేతలు**
**పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ తో ఆత్మీయ కలయిక**
**సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంపై సమీక్ష**





**రాప్తాడు :** రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి రాష్ట్ర నాయకులు రాకతో పరిటాల స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో సందడి వాతావరణం కనిపించింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కోసం జిల్లాకు వచ్చిన మంత్రులు.. ఆదివారం వెంకటాపురంలో పర్యటించారు. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్,రవాణా శాఖా మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, ఉగ్ర నరసింహా రెడ్డి, ఆనంద్ రావు, రాష్ట్ర మారీ టైం బోర్డు ఛైర్మెన్ దామాచర్ల సత్యతో పలువురు రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జి శ్రీరామ్ ఆహ్వానం మేరకు వెంకటాపురం వచ్చారు. ముందుగా వారు పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను పరిశీలించారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్ తో కలసి మహాలయ పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10 న జరగనున్న "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి సమీక్షించడంతో పాటు జిల్లా రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించుకున్నారు. పరిటాల రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో ఆయన చేసిన రాజకీయం రాష్ట్రంలో ఎంతో మందికి ధైర్యాన్ని ఇచ్చిందని సీనియర్ నాయకులు అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు రావడంతో వెంకటాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి నాయకులు తరలివచ్చి మంత్రులు ఎమ్మెల్యేలను కలిశారు.

# రక్షితను ఆశీర్వదించి పట్టు వస్త్రాల బహుకరణ

**చిలువేరు సమ్మి గౌడ్**



**కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అమీనాపురం గ్రామాని కి చెందిన ఇనుముల సుజాత-కర్ణాకర్ (ఫోటోగ్రాఫర్) దంపతుల కుమార్తె రక్షిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వేడుకలో పాల్గొని చిన్నారి రక్షిత కి నూతన పట్టు వస్త్రాలు బహు కరించి,చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రా లు అందజేసి చిన్నారి ని నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రక్షితని ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,రవి, కృష్ణ మలిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి ర్యాలీ శాంతియుతంగా జరుపుకోవాలి జిల్లా ఎస్పీ



**నారాయణపేట్ జిల్లా** / సోమవారం రోజు మిలాద్-ఉన్-నబి ర్యాలీ ఉన్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ. నారాయణపేట జిల్లాలో మిలాద్-ఉన్-నబి పండగ ర్యాలీనీ శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. ముస్లిం కమిటీ సభ్యులు మిలాద్ ఉన్ నబి ర్యాలీని శాంతియుతంగా, సామరస్యంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం మరియు పోలీస్ పికెట్స్ ఏర్పాటు, ప్రధాన చౌరస్తాలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందరూ శాంతియుతంగా కులమతాలకతీతంగా పండుగ ర్యాలీని నిర్వహించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ లలో అనుచిత పోస్టులు పెట్టరాదని ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాపై, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతలకు అనుమతులు ఇప్పించాలి



**నారాయణపేట్ జిల్లా** / నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించే మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కు అన్ని రకాల అనుమతులు ఇప్పించుటకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ కృషి చేయాలని జల సాధన సమితి కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ లో వేసిన కేసు ను వెంటనే విచారణ చేపించి అనుమతులు ఇప్పించుటకు పాలమూరు ఎంపీ డి కె అరుణ కేంద్ర జల శక్తి మంత్రి తో మాట్లాడాలని కోరారు. ముఖ్యమంత్రి ,మంత్రి మరియు ఎమ్మెల్యే ఈ ఎత్తిపోతలపై ప్రత్యేక దృష్టి పెట్టి కాలయాపన చేయకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న నర్సిములు, కుర్మప్ప,కిష్టప్ప, మహేష్,గోవింద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం





**నారాయణపేట్ జిల్లా** / నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనం అర్ధరాత్రి వరకు కొనసాగగా పోలీస్ అధికారులు సిబ్బందితో, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గణేష్ నిమజ్జనం పూర్తి అయ్యే వరకు సలహాలు, సూచలనలు చేస్తూ గణేష్ నిమజ్జనం సజావుగా ముగిసినందుకు గణేష్ ఉత్సవ సమితి సభ్యులను, ప్రజలను, ఈ కార్యక్రమంలో శ్రమించి పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందినీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారి చిత్రపటానికి ప్రజలతో కలిసి క్షీరాభిషేకం చేసిన బిజెపి నాయకులు




**తలకొండ పల్లి** :భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారత ప్రజలను దృష్టిలో ఉంచుకుని బలుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీఎస్టీ టాక్స్ తగ్గించి పేద ప్రజల అభివృద్ధి కి నిత్యం పాటు పడుతున్న సందర్భంగా. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ప్రజలతో కలిసి బిజెపి పార్టీ బూత్ అద్యక్షులు. కల్వకోలు యాదగిరి. Ch రాము అధ్వర్యంలో. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చెయ్యటం జరిగింది. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్. మైనారిటి జిల్లా అధ్యక్షుడు సాదక్ అల్లీ. పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు పల్లి వెంకటయ్య. మల్లేష్ గౌడ్. Md ఆరీఫ్. రాఘవేందర్ గౌడ్.అశోక్ చారి . శరత్ చారీ. సతీష్ చారి శివ.అంజనేయులు గౌడ్ . రాజు.. బిజెపి కార్యకర్తలు. అభిమానులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ

**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం**
**మాజీ ఎంపీటీసీ కోతి కొమరయ్య గౌడ్ - గంధసిరి శ్రీనివాస్ గౌడ్**
**అనంతరం కోతి పద్మ కుటుంబానికి 1 క్వి బియ్యం రూ.3000 అందజేత**





**కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులు కోతి అరుణ్,సందీప్ మాతృమూర్తి కోతి పద్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి పద్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి1క్వి బియ్యంరూ 3,000 ఆర్థిక సహాయంగా.అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కోతి కొమరయ్య గౌడ్ మాట్లాడుతూ.మా ఇంటి కన్నె గ్రామంలోనే కాకుండా ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట వరదెల్లి వెంకటేశ్వర్లు,పెదగాని వెంకటేశ్వర్లు,గంధసిరి వెంకటేశ్వర్లు,కోతి వెంకటరమణ,బుర్ర కుమార స్వామి, గంధసిరి శ్రీనివాస్, అంబాల మురళి,వర్దిల్లి సంపత్,మునికుంట్ల కన్నయ్య,బుర్ర ప్రభాకర్, బుర్ర శీను,కదిర సమ్మయ్య కదిర రాజు,వర్దెల్లి రాజు,కారుపోతుల శ్రీను,బుర్ర అశోక్, బండారు నరసయ్య, బండారు యుగంధర్, గంధసిరి మల్లేష్,కోతి బాల జగన్ గౌడ్, గిరగాని శ్యామ్,కారు పోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు త్వరలోనే తీపి కబురు అందిస్తాము

**అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అక్రెడిటేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇస్తాము**
**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**మంత్రికి వినతిపత్రం ఇచ్చిన టీయూడబ్ల్యూజే (ఐజేయు)జర్నలిస్టులు**



**షాద్ నగర్ సెప్టెంబర్07**:అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలోనే తీపి కబురు అందించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. శనివారం రాత్రి నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఉపాధ్యక్షుడు భాస్కర్, సంయుక్త కార్యదర్శి ధన్నారం రమేష్, షాద్ నగర్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) డివిజన్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర, ప్రధాన కార్యదర్శి నీరటి శివకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి ఫయాజ్, సవ్వాల రాజు లు కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని మంత్రిని కోరారు. హెల్త్ కార్డులు లేక జర్నలిస్టులు ఆరోగ్యపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని త్వరగా హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు విన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. కొన్ని ఇబ్బందుల కారణంగా సమస్యల పరిష్కారంలో కొంత జాప్యం ఏర్పడుతున్న మాట వాస్తవమే నాని, మరో మారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వివరించారు. ఈనెల చివరినాటికి జర్నలిస్టులకు ముఖ్యమంత్రి నుండి తీపి కబురు వచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని తెలిపారు. అంతలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్పించుకొని తాను కూడా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ స్పందన పై స్థానిక జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# శభాష్ మరిపెడ పోలీస్ వారంలోనే వీడిన మర్డర్ మిస్టరీ



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమయ గూడెంలో మహిళ హత్యకు సంబంధించిన కేసును మరిపెడ పోలీసులు వారం రోజుల్లోనే ఛేధించారు. డబ్బు, నగల కోసం నిందితుడు మహిళను దారుణం గా హతమార్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం మరిపెడ పోలీస్ స్టేషన్లో తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి చెందిన బంటు వెంకటమ్మ (55) కూలీ మేస్త్రిగా జీవనం సాగిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆమెకు తాపీ మేస్త్రీగా పనిచేస్తున్న సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన సాగర్ల వీరన్నతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం తోనే వీరన్నకు వెంకటమ్మ అప్పుడప్పుడు డబ్బు సహాయం అందించేది. కాగా ఆగస్టు 31వ తేదీన డబ్బులు కావాలంటూ వీరన్న వెంకటమ్మకు ఫోన్ చేసి మరిపెడకు వచ్చాడు. మరిపెడకు వచ్చాక ఆమెను కలిసి ఇద్దరు మద్యం (బీరు) కొనుగోలు చేసి పురుషోత్తమయ్యా గూడెం శివారు వెళ్లారు. అక్కడ మద్యం సేవిస్తుండగా వీరన్న డబ్బులు ఇవ్వాల్సిందిగా అడగగా వెంకటమ్మ లేపని, డబ్బులు ఇవ్వనని కరాకండిగా చెప్పేసింది. దీంతో ఆమె ఒంటి పై ఉన్న నగలు ఎలాగైనా అపహరించాలని వాటిని బలవంతంగా గుంజుతుండగా ఆమె ప్రతిఘటించింది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో సజావుగా యూరియా అమ్మకాలు. ఈ క్రమంలోనే బీరు సీసాని పగలగొట్టి ఆమె ముఖం పై దాడి చేశాడని తెలిపారు. అనంతరం ఆమె స్కార్ఫ్ తోనే ఆమె గొంతు కు బిగించి హతమార్చి పక్కనే ఉన్న నీటి గుంటలో పడేసి నగల తో పరారయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో సీఐ రాజ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో హత్య కేసుగా నమోదు చేసి టెక్నాలజీ, హ్యూమన్ ఇన్ఫర్మేషన్ సహకారంతో వారం రోజుల్లోనే నిందితుడిని. పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలు, బైకు, సెల్ ఫోన్: స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. కాగా హత్య చేసి వెళ్తున్న క్రమంలో నిందితుడు అధికంగా మద్యం సేవించి ఉండడంతో మార్గమధ్యంలో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. హత్య కేసును చాకచక్యంగా వారం రోజుల్లోనే ఛేధించిన సీఐ రాజ్ కుమార్, ఎస్సై బోలగాని సతీష్, కానిస్టేబుల్లు రమేష్, స్వామి, వేణు, మహేష్,రమ్య,శాంత, సందీప్ (డ్రైవర్)లను డీఎస్పీ అభినందించి ప్రత్యేక రివార్డ్ కోసం జిల్లా కార్యాలయానికి సిఫారసు చేశారు.

# ఘనంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు



**మక్తల్** : స్థానిక మక్తల్ పట్టణంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆజాద్ నగర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్ ఆధ్వర్యంలో స్వాగత వేదికను ఏర్పాటు చేయడం జరిగింది స్థానిక గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారి సతీమణి వాకిటి లలితా శ్రీహరి గారు ఆజాద్ నగర్ లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక దగ్గరకు చేరుకొని గణేష్ ఉత్సవాలు ప్రారంభించిన మహనీయుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించినారు అనంతరం ఆజాద్ నగర్ చౌరస్తా కు చేరుకున్న ఉమామహేశ్వర ఆలయం గణేష్ ఉత్సవ కమిటీ వారు రథంపై ప్రతిష్టించి నిమజ్జనానికి తరలిస్తున్న వినాయక స్వామి వారికి పూజలు గావించి మెమొంటోను అందజేశారు పట్టణంలోని వివిధ మండపాల నుండి బయలుదేరి ఆజాద్ నగర్ చౌరస్తాకు చేరుకున్న గణేష్ రథాలకు విశ్వహిందూ పరిషత్' బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి వినాయక స్వామివారికి పూజలు గావించి ప్రతి ఉత్సవ కమిటీ వారికి విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెమొంటోలను అందజేయడం జరిగింది అదేవిధంగా,BKR ఫౌండేషన్ వ్యవస్థాపకులు సంగం బండ గ్రామ వాస్తవ్యులు, గవినోల్ల బాల కృష్ణారెడ్డి , ఆజాద్ నగర్ చౌరస్తా కు చేరుకున్న అన్ని ఉత్సవ కమిటీల వారికి మరియు భక్తులకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల ప్రముఖులు, విశ్వ హిందు పరిషత్, బజరంగదళ్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వివిధ ధార్మిక సంస్థల సభ్యులు, భజన మండలిల సభ్యులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఊడిగ శ్రీనివాసరావు సొసైటీ చైర్మన్ పదవికి అర్హుడు : ఆచంట ఎమ్మెల్యే పితాని





**పోడూరు, సెప్టెంబర్ - 7** : ఊడిగ శ్రీనివాసరావు టిడిపి కార్యకర్తగా నాయకుడిగా పార్టీ నిబంధనలకు కట్టుబడి నీతి, నిబద్ధత, పట్టుదల, అంకితభావం, కార్యదీక్ష, ఐక్యమత్యం, అన్యోన్యత కలిగిన నిజాయితీపరుడనే కవిటం విశాల సహకార పరపతి సంఘం (సొసైటీ) త్రిసభ్య కమిటీ చైర్మన్ పదవికి అన్ని విధాల అర్హుడనే ఎంపిక చేశానని, ఆయన ఆ పదవికి వన్నె తీసుకువస్తారని మాజీమంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, పోలిట్ బ్యూరో సభ్యుడు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం కవిటంలో త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా టిడిపి గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్నస్వామి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత త్రిసభ్య కమిటీ చైర్మన్ ఊడిగ శ్రీనివాసరావు, సభ్యులు గుత్తుల త్రిమూర్తులు కడలి వెంకటేశ్వరరావులు ప్రమాణం చేశారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ వారికి సాలువాలను కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊడిగ శ్రీనివాసరావు ప్రారంభ నుండి టిడిపిలోనే ఉంటూ పార్టీ ప్రతిష్టకు, బలోపేతానికి కృషి చేసిన నిజమైన కార్యకర్త నాయకుడు అన్నారు. కూటమి ప్రభుత్వం సొసైటీలకు త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబును గ్రామం, నాయకుల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీల బలోపేతానికి ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసినందుకు ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టి దాడులు నిర్వహించారు అన్నారు. తమ ప్రభుత్వం తప్పు చేస్తే ప్రశ్నించే అధికారాన్ని ప్రజలకే ఇచ్చామన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను 90 శాతం అమలు చేసి మిగిలిన పథకాలు అమలు చేయడానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన ప్రభుత్వం అమలుకు సిద్ధంగా ఉందన్నారు. కె విటమి సొసైటీ చైర్మన్లు గా పదవీ బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు అందరికి జ్ఞాపికలు అందజేసి సాలువాలు, పుష్పగుచ్చాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పాలకొల్లు ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్, కవిటం గ్రామ సర్పంచి చిట్టిగుల్ల పూర్ణిమ, సొసైటీ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచి, మాజీ ఎంపీటీసీ, టిడిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు మేడపాటి గంగాధర్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ రెడ్డి, పాలకొల్లు డిసి చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణ, టిడిపి అధ్యక్షుడు వెలగల బుల్లి రామిరెడ్డి, పోడూరు మండల టిడిపి అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు రుద్రరాజు రవిరాజు, గణపతినీడి రాంబాబు, జిన్నూరు మాజీ సర్పంచి పాలవలస తులసిరావు తదితరులు మాట్లాడుతూ కార్యకర్తలను నాయకులను గుర్తించి, నామినేటెడ్ పదవులను అందించి పార్టీపై బాధ్యత కలిగిన నేతలుగా తయారు చేయడంలో ఆచంటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆయనకు ఆయనే సాటి అన్నారు. కవిటం సొసైటీ చైర్మన్ గా ఊడిగ శ్రీనివాసరావును ఎంపిక చేయడం పట్ల ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి శ్రీనివాస్ రెడ్డి, పోడూరు సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తం, పోడూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు బొంతు కాశి విశ్వనాథ్ పోడూరు వైస్ సర్పంచ్ జయ రామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, జిన్నూరు మాజీ వైస్ సర్పంచి యరకల శ్రీనివాస్, పోడూరు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్, కవిటం, జగన్నాథపురం, పి పోలవరం, కొమ్ముచిక్కాల రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై త్రిసభ్య కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

## మల్లికార్జున కాలనీ అభివృద్ధి కమిటీ ఎంపిక

**అధ్యక్ష, కార్యదర్శులుగా బర్మలి జంగయ్య, మంచన్ పల్లి రమేష్ గౌడ్**





**షాద్ నగర్ :**పట్టణంలోని పరిగి రోడ్డులో గల మల్లికార్జున కాలనీలో నూతనంగా కాలనీ అభివృద్ధి కమిటీనీ కాలనీ వాసులు ఎంపిక చేసుకున్నారు. మల్లికార్జున కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు ఈ నూతన కమిటీ పనిచేస్తుంది. రెండు సంవత్సరాలు కొనసాగనున్న ఈ కమిటీ అధ్యక్షుడిగా బర్మలి జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా మంచన్ పల్లి రమేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ఆగిరు శ్రీనివాస్, పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బెన్నూరి రాజేష్, గుర్రంపల్లి మల్లేష్, కోశాధికారిగా రఘు నాయక్, కార్యదర్శులుగా పరమేశ్వర్ రెడ్డి, రమేష్ గౌడ్, మల్లారెడ్డి, హరీష్, కార్యవర్గ సభ్యులుగా సాయి కుమార్, మధు సుధన్ రెడ్డి, దొంతుల సురేష్, జగన్ ముదిరాజ్, వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, కావలి శ్రీనివాస్, గండి మహేష్, కొటేష్, నర్సింలు, సలహా దారులుగా బద్రప్ప, రామచంద్రాచారి, శేఖర్ గౌడ్ , చెగురి రాఘవేందర్ గౌడ్ , నిజలిగం, సంజీవ్ రెడ్డి, బలవంత రెడ్డి తదితరులు ఎంపికయ్యారు. ఆదివారం ఎంపికైన నూతన కమిటీ కార్యవర్గాన్ని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు.

## ప్రజసేవలో పోలీస్

**విశేషంగా ఆకట్టుకుంటున్న కైండ్ నెస్ వాల్**
**గొప్ప ఆలోచనగా ప్రశంసిస్తున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, మేధావులు**













**నాగర్ కర్నూల్ :**ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టుతున్న నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న పెట్రోల్ బంక్ లో ఏర్పాటు చేసిన కైండ్ నెస్ వాల్ కి విశేష ఆదరణ లభిస్తుంది.మొట్టమొదటి సారిగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన కైండ్ నెస్ వాల్ లో ప్రజలకు అవసరం లేని వస్తువులు బట్టలు ఎలక్ట్రానిక్ పరికరాలు బొమ్మలు ఏవైనా తెచ్చి పెడితే వాటి అవసరం ఉన్న వారు వాటిని తీసుకొని వెళ్ళొచ్చు. ఈ విధంగా ఒక మంచి ఆలోచన మన జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వైభవ్ గైక్వాడ్ కు రావడం వెనువెంటనే సబ్ ఇన్స్పెక్టర్ గౌస్ పాష ప్రోద్బలం తో వెంటనే ప్రారంభమైన కైండ్ నెస్ వాల్ చాలా మంచి ఆదరణ సంపాదించుకుంది. ఎంతో మంది పేదవాళ్లు అక్కడకి వచ్చి వారికి కావాల్సిన వస్తువులు, బట్టలు తీసుకోనివెళ్తున్నారు ఈ చూసిన ప్రజలు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీస్ శాఖ వారిని అభినందిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేసి ఫ్రెండ్లీ పోలీస్ అనే విధంగా ముందుకు సాగాలని కోరుతున్నారు.

## అభివృద్ధి పనుల గురించి స్థానిక ఎమ్మెల్యేలు కలిసిన పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



**వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సెప్టెంబర్ 8** పూడూరు మండల పరిధిలో తుర్కు ఎంకేపల్లి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ పూడూరు మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు సంబంధించిన ఆధ్వర్యంలో గ్రామం నుండి 15 నుండి 20 మంది సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలను స్థానిక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి గ్రామానికి సంబంధించిన అబి. వృద్ధి కార్యక్రమాల గురించి ఆయనతో చర్చించి గ్రామానికి సంబంధించిన అభివృద్ధి కార్య క్రమాల గురించి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డితో చర్చించడం జరిగింది.. గ్రామానికి సంబం ధించిన సిసి రోడ్లు గాని అండర్ డ్రైనేజ్ గాని విద్యుత్ కొరత ఇలా పండ్ల గురించి ఆయనతో చర్చించి ఆయన మాట్లాడుతూ మీ గ్రామానికి సంబంధించిన పనులను వెంటనే మీ గ్రామానికి అభివృద్ధి పనులను సాంక్షన్ చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది..ఇంతే కాకుం డా ఇంకా ఏమీ అభివృద్ధి పనులు వచ్చిన మీ గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా మీ గ్రామానికి అభివృద్ధి పనులు చేస్తానని చెప్తున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ అనంతయ్య జి ప్రకాష్ చుక్క అనంతయ్య మంటి కుమార్ సిహెచ్ రాఘవేందర్ రాజేందర్ టీచర్ మాల చెన్నమ్మ కొత్త లక్ష్మి మంటి మైసమ్మ ఇలా చాలామంది గ్రామస్తులు పాల్గొనడం జరిగింది...

## ఫతేనగర్ సీనియర్ బీజేపీ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో కన్నుల విందుగా సాగిన శోభాయాత్ర



**కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫతేనగర్ బ్రిడ్జ్ వద్ద గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కంచి మహేందర్ ఆధ్వర్యంలో 11 రోజులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా పూజలతో 5000 మందికి అన్నదానంతో ప్రతి ఏటా ఫతేనగర్ వాసులకి అందరికీ అష్టైశ్వర్యాలు కలగాలని ఈసారి కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యంత వైభవంగా ఫతేనగర్ పురవీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అంగరంగ వైభవంగా కంచి మహేందర్ సారథ్యంలో సాగిన శోభాయాత్ర కనులారా తిలకించి పులకించి పోయారు. ముఖ్యంగా మహిళలు దాండియా నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మేరకు పరిసరాల్లో ప్రతి ఇంటి ఇంటికి గణనాథులు ఆశీర్వాదాలు ఉండాలని బీజేపి నేత కంచి మహేందర్ విశ్వసించారు.

# తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది

**సూర్యాపేటలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..**



**సూర్యాపేట జిల్లా :**జగదీష్ రెడ్డి కామెంట్స్.
తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది.
మంత్రులకు పాలన చేతకాక.. పోలీస్ లను ముందుపెడు తున్నారు. ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారు..BRS నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతున్నారు.యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా. కేసులు పెట్టడం దుర్మార్గం.అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం.ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో మాపార్టీ సీనియర్ నాయకున్ని అరెస్ట్ చేయడం దుర్మార్గం, ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గింద్రు చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దు ప్రజల ఒత్తిడితోనే ప్రభుత్వం మెడల వంచాలి.ఇటువంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కొనసాగుతాయి రెండేళ్లు గడువిచ్చినం ఇంకా సరిపోలేదా ఈ ప్రభుత్వానికి రెండేళ్లు గడువు ఇవ్వడం అంటేనే.. అది కేసీఆర్ విజ్ఞతకు నిదర్శనం,6 గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడతాం.ఎన్ని కేసులు పెడతారో. ఎంత మందిని జైల్లో పెడతారో తేల్చుకుంటాం ఉద్యమాలు ఇటువంటి కేసులు మాకు కొత్త కావు,ప్రజా ఉద్యమాలు మొదలైతే.. పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరు,ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవు సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్న లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొద్దు.పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చేయండి.ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంది.ముందు వాటిపై దృష్టి పెట్టండి.ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడం పై పెడితే బాగుంటుంది.చిల్లర కేసులకు BRS శ్రేణులు, భయపడే పనిలేదు.పార్టీ నాయకున్ని కాపాడుకోవడానికి వచ్చిన కార్యకర్తలకు, మహిళలకు అభినందనలు..

# బి ఆర్ ఎస్ పార్టీ కోసం అందరూ కలిసి కట్టుగా పని చేయండి - మర్రి జనార్దన్ రెడ్డి - మాజీ ఎమెల్యే

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లింగాల మండలంలో గులాబీ జెండా రెపరెపలాడుతుంది**
**జడ్పిటిసి,ఎంపీపీ మెజారిటీ గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుందాం**
**తెలంగాణకు కేసీఆర్ పాలననే శ్రీరామరక్ష అని గ్రామాల్లో ప్రతి ఒక్కరిని చైతన్యం చేయండి**
**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**
**- అచ్చంపేట BRS పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ :**అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో మండల పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ ,అచ్చంపేట %దీ=ూ% పార్టీ సమన్వయకర్త నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,అచ్చంపేట పార్టీ సీనియర్ నాయకులు పోకల మనోహర్ గారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ%ూ
అచ్చంపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్తగా లింగాల మండలంలో ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటా రాబోయే రోజుల్లో లింగాల మండలంలోని ప్రతి గ్రామ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుస్తా,సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి .రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలు లేకుండా సమన్వయంతో పార్టీ కోసం కష్టపడి పనిచేయండి.పార్టీలో వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు,పార్టీలు మాత్రం శాశ్వతంగా ఉంటుంది .పార్టీను కాపాడే శక్తి ఒకే కార్యకర్తలకు మాత్రమే వుంటుంది అని,ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఒక బలమైన సంకేతం ఇచ్చారు,అందరూ సమన్వయంతో వుండండి,ప్రలోభాలకు లొంగకుండా పార్టీ కోసం నిబద్ధత పని చేయండి,పార్టీలో మంచి గుర్తింపు ఉంటుంది అని అన్నారు .అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల వారీగా పార్టీ కార్యకర్తల మీటింగ్ స్ పెడుతున్నాము కార్యకర్తలకు బరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలు అవుతుంది,అధికారంలోకి రావడం కోసం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు .బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్ళాలి .రాబోయే రోజుల్లో మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ నే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు.తెలంగాణకు కేసీఆర్ పాలననే శ్రీరామరక్ష అని ప్రజలను చైతన్యం చేయండి .ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు,లింగాల మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్తున్న దానికి భిన్నంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతుంది.**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ**
**జిల్లా మంత్రి ప్రవర్తిస్తున్న తీరు మంచిగా లేదు- ఎస్ ఎం డి ఫయాజ్**



**నాగర్ కర్నూల్ :**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలు ఇందిరమ్మ అధ్యక్షతన జరిగాయి ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు చేయడానికి సిపిఐ శ్రేణులు ప్రజా సంఘాలు సిద్ధం కావాలని ఆయన అన్నారు.అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయకపోతే సిపిఐ పక్షాన కొల్లాపూర్ నియోజకవర్గ లో త్వరలోనే అన్ని మండల కేంద్రాలను సిపిఐ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఒకవైపు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కమ్యూనిస్టులు ముందుంటారని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్తున్న దానికి భిన్నంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతుందని కమ్యూనిస్టులు ఎన్నికల అప్పుడు మాత్రమే అవసరం తర్వాత వారి అవసరం లేదనే విధంగా మంత్రివర్యులు జూపల్లి ప్రవర్తిస్తున్న తీరు సరైనది కాదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందాలని లేకపోతే విడతలవారీగా ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేయడానికి వెనకడుగు వేసేది లేదని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ బలం ఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, శంకర్ గౌడ్, బిజ్జా శ్రీను, బండి లక్ష్మీపతి, శివశంకర్, రవీందర్, తుమ్మల శివుడు, మల్లేష్, పరశురాములు, గడ్డం శ్రీను, గోపాల్, మధు గౌడ్, నరేష్, మద్దిలేటి తదితరులు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# చిల్లర గాళ్ళ పంచాయతీని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టాలనుకుంటున్న రాజకీయ అవివేకి

**దిగజారి మాట్లాడటం మానుకో జగదీశ్ రెడ్డి**



**సూర్యాపేట జిల్లా :**సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి మాట్లాడుతూ ఇది చిల్లరగాళ్ల పంచాయతీ ఆ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీకి ఎం సంభంధం
5వ వార్డుకు చెందిన నాయకుడి అరెస్టుకు కాంగ్రెస్ పార్టీకి సంభందమే లేదు ఫిర్యాదుదారుడే నేను కాంగ్రెస్ లో లేను బిఆర్ఎస్ పార్టీ వ్యక్తిని అని సోషల్ మీడియాలో పెట్టిన ఈ రాజకీయ అవివేకులకు ఎందుకు అర్థం కావడం లేదు జిల్లా పరిషత్ కో అప్షన్ సభ్యుడిగా రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలో చేరి డబ్బులు పెట్టి కౌన్సిలర్ పదవి కొనుకున్న బాషా ప్రజల మద్దతుతో ఏనాడూ గెలవలేదు . అతను ప్రజా నాయకుడెలా అయ్యాడు బాషా చరిత్ర ఏమిటో దురాజ్ పల్లి లోని రాయి రాయిని, పెద్ద గట్టు లింగన్నను అడుగు ,అక్కడి ప్రజలను అడిగి తెలుసుకో చిల్లరగాళ్ల పంచాయతీని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నావ్ నువ్వన్న తాగుబోతు మీ పార్టీలోని కార్యకర్తే అనే విషయం మర్చిపోకు తాగుబోతుని చేసింది మిరే అని పిర్యాదుదారుడు సోషల్ మీడియాలో పెట్టిన విషయం గుర్తు తెచ్చుకో నిత్యం మీడియాలో ఉండాలనుకోవడం కోసమే ఇలాంటి పత్రిక సమావేశాలు సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్ గా ఐతున్నావ్ రోజురోజుకు నువ్వు మాకు రెండేళ్లు గడువిచ్చినం అంటున్నవ్ కదా తెలంగాణ ప్రజలు మీకు ఐదేండ్లు గడువిచ్చింద్రు కాంగ్రెస్ పార్టీ పై బురద చల్లే బుద్ధి ఇకనైనా మానుకో ఒక వ్యక్తి పై పిర్యాదు వస్తే పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారించడం తప్ప
శాంతి భద్రతలను కాపాడే భాద్యత పోలీసులది అలాంటి పోలీస్ వ్యవస్థనే హెచ్చరిస్తావా జయహో లు కొట్టించుకొని, పార్టీ కార్యక్రమాలకు గిన్నెలు మోయించినట్లుగా మేము ఆలా ఎం చేయించట్లే వారి పట్ల మేము ఎప్పుడైనా గౌరవంగానే ఉన్నాం
అధికారం లో ఉన్న అనే భ్రాంతిలో ఉన్నావ్ ఇంకా నీకు అధికార మత్తు దిగలేదు ప్రతి విషయాన్నీ రాద్ధాంతం చేయాలనే దిశగా ఉన్నావ్ ఇకనైనా ఇలాంటి ప్రకటనలు మానుకో జగదీశ్ రెడ్డి

# కష్టాల్లో ఉన్నవారికి ఆపన్నహస్తం : ఎమ్మెల్సీ బల్మూరి బరోసా



**హుజురాబాద్, సెప్టెంబర్ 07** : ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటానని, కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్సీ డా.బల్మూర్ వెంకట్ అన్నారు. హుజురాబాద్ మండలం, కాట్రపల్లి గ్రామానికి చెందిన కన్న ప్రతాప్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ ద్వారా ఈ విషయాన్ని ఎమ్మెల్సీ డా. బల్మూర్ వెంకట్ కి తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ, మరణించిన కన్న ప్రతాప్ గౌడ్ కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక సహాయాన్ని పంపించారు. పంజాల అరవింద్ ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందించిన ఆయన, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి అండగా నిలబడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో, హుజురాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్, హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, సందీప్, కాట్రపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భిక్షపతి, యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు, నాగరాజు, సురేందర్, అమర్, కాంగ్రెస్ నాయకులు ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07, :** శేరిలింగంపల్లి డివిజన్ ఓల్డ్ లింగంపల్లి విలేజ్ లో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమర్జన వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జన సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు, మతపరమైన ఘర్షణలకు పాల్పడవద్దని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, రాజు యాదవ్, శ్రీ గణేష్ యూత్ మెంబర్స్, సైదులు యాదవ్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంకమ్మతోట లోని మోర్ సూపర్ మార్కెట్ లో కుళ్ళిన గుడ్లు

**- ఒక్కో గుడ్డు 6 గుడ్ల ప్యాక్ ని 69 రూపాయలకు అమ్ముతున్న మోర్ యాజమాన్యం**
**- ఒక్కో గుడ్డు 11.50**






**కరీంనగర్, సెప్టెంబర్ 07,** :ఆకర్షణీయమైన ప్యాకింగ్ లో కనీసం శుభ్రం చేయకుండా గుడ్లు ను పెట్టి మంకమ్మ తోటలోని మోర్ మార్కెట్లో అమ్ముతున్నారు. గుడ్డు పగలగొట్టి చూడగా పచ్చసొనలో రక్తం వుండి దుర్వాసనతో ఉన్నదని పలువురు తెలిపారు. మోర్ సూపర్ మార్కెట్ సిబ్బందిని కస్టమర్ నిలదీయగా ఆ గుడ్ల కంపెనీ కస్టమర్ కేర్ కి కంప్లైంట్ చేయాలని సిబ్బంది కస్టమర్ తో హేళనగా మాట్లాడినట్లు తెలిపారు. చేసేదేమీ లేక ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కి కస్టమర్ ఫిర్యాదు చేయగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి ఆధ్వర్యం లో మోర్ సూపర్ మార్కెట్ లో తనిఖీలు నిర్వహించారు.

# ఇస్సిపేట పీఏసి ఎస్ లో ప్రశాంతంగా యూరియా పంపిణీ



**మొగుళ్ళ పల్లి, సెప్టెంబర్ 07** : మొగుళ్ళ పల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ద్వారా యూరియా పంపిణీ జరినట్లు నాయకులు యార ముకుందా రెడ్డి,పెండ్లి ఇంద్రసేన రెడ్డి , యార అనంత రెడ్డిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న యూరియా ను రైతులు సామరస్యంగా తీసుకొని వెళ్లారని తెలిపారు. యూరియా కొరత లేదని,ప్రతి రైతుకు కావలసిన యూరియా సొసైటీ ద్వారా అందడం సంతోష కరణమన్నారు.

# కుల సంఘ భవనాలు "ఆత్మగౌరవ ప్రతీకలు"

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- వేములవాడ పట్టణ పరిధిలో 43 కుల సంఘాలకు 2 కోట్ల 58 నిధులు మంజూరు**



**వేములవాడ, సెప్టెంబర్ 07, :** కుల సంఘ భవనాలు ఆత్మగౌరవ ప్రతీకలు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ప్రభుత్వ విప్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కుల సంఘ భవనలు పలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. ఆరు మాసాల క్రితం వేములవాడ పట్టణ పరిధిలో 43 కుల సంఘాలకు 1 కోటి 26 లక్షలు ఇచ్చామని మళ్ళీ ఇప్పుడు 1 కోటి 32 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని రెండు విడుతులగా 2 కోట్ల 58 నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. కుల సంఘ భవనాలు నిర్మించు కోవడం వలన ఫంక్షన్లు, కమ్యూనిటీ సమావేశలకు ఉపయోగ పడుతుందన్నారు. రానున్న రోజుల్లో వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను గాలికి వదిలేశారు

**-వైద్యం కోసం వచ్చే రోగుల ప్రాణాలతో చెలగటం ఆడుతున్న కొంత మంది వైద్యులు.**
**-వైద్యుల హాజరు అస్పత్రిలో ఉండేది హైద్రాబాద్ లోనా?**
**-హైదరాబాద్ లో ఉంటూ గోదావరిఖని ఆసుపత్రి విధులు నిర్వహించే వైద్యులను తొలగించాలి.**
**-ఎమ్మెల్యే గారు వైద్యుల హాజరు పై విజిలెన్స్ విచారణ జరిపించండి**
**-ఆసుపత్రి కి నూతన సూపరింటెండెంట్ ను నియమించండి**
**-మద్దెల దినేష్**



**(గోదావరిఖని) సెప్టెంబర్ 7** :రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖని లో ఉన్న అతి పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహణను వైద్యాధికారులు గాలికి వదిలేశారని, వివిధ రకాల వ్యాధులతో ఆసుపత్రి కి వచ్చే పేషేంట్లకు అందించే వైద్యం కూడా నిర్లక్ష్యం గా అందిస్తూ వారి ప్రాణాలతో ఇక్కడి వైద్యులు చెలగాటమాడుతున్నారని, ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలను పట్టించు కోకుండా అధికారం ఉందనే అహంకారంతో నిర్లక్ష్యంగా వ్యవహ రించడం, ప్రజా పాలన అంటే ఇదేనేమో అని ప్రజలు అనుకుం టున్నారని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు అనేక పోరాటాల ఫలితంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం గత ఇరవై సంవత్సరాల క్రితం వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, ఇట్టి ఆసుపత్రి కి వైద్యం కోసం ఇక్కడి వారు కాకుండా మంథని, చెన్నూరు,మంచిర్యాల, తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు రావడం వల్ల ఆసుపత్రి స్థాయి సరిపోవడం లేదని, పూర్తి స్థాయిలో ప్రజల కు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక రాజ కీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు దీని పరిధి పెంచాలని పోరాటాలు, ఉద్య మాలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి స్థాయి నుంచి 350 పడకల స్థాయి కి పెంచి కోట్లాది రూపాయ లు ఖర్చుపెట్టి వివిధ రకాల వ్యాధులకు మెరు గైన వైద్యం అందించాలని ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం 520 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం అనంతరం, దానికి అనుబంధంగా వంద పడకల ఆసుపత్రి 350 పడకలుగా మార్చి ఇంకా కొన్ని వైద్య విభాగాల ఏర్పాటు కోసం బిల్డింగ్ల నిర్మాణం జరుగుతోం దని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేశారని, ఇంకా కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణను వైద్యాధికారులు సరిగా నిర్వహించకుం డా హైదరాబాద్లో ఉంటూ ఇక్కడ హాజరుపడు తూ నిర్వహనను గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఆసుపత్రి కి వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన సేవలు అందిం చే పరిస్థితి లేదని, ఇక్కడ పని చేసే వారు హైదరాబాద్ లో ఉండడం వల్ల రోగులకు సరైన వైద్య సేవలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకుండా అధికారం ఉందనే అహంకారంతో ఆసుపత్రి నిర్వహణను గాలికి వదిలేశారనిముఖ్యంగా సూపరిండెంట్ కి ప్రిన్సిపాల్ కే వత్తాసు పలకడాన్ని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి ఆసుపత్రి నిర్వహణ ను మెరుగు పరచడానికి తగు చర్యలు తీసుకోవాలని, మెడికల్ సూపరింటెం డెంట్ ను నియమించాలని, హైదరాబాద్ లో ఉంటూ ఇక్కడ విధులు నిర్వహించే డాక్టర్ లను తొలగించాలని, అస్పత్రిలో లేని వైద్యులు హాజరు వేసుకోవడం పట్ల దాని పై విజిలెన్స్ విచారణ చేపించాలని స్థానిక ఎమ్మెల్యే ని డిమాండ్ చేసారు.అదేవిధంగా స్థానికంగా ఉండే వారిని మాత్రమే వైద్యులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఆందోళన తప్పవని దినేష్ హెచ్చరించారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో వరద కాలువ సమస్యపై బిజెపి ధ్వజం

**- జమ్మికుంట మున్సిపాలిటీకి వచ్చిన మూడు కోట్ల నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి**
**- అంబేద్కర్ కాలనీ సందర్శించి, అభివృద్ధి పై ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించిన బిజెపి నాయకులు**
**- బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు డిమాండ్**





**జమ్మికుంట, సెప్టెంబర్ 07** : జమ్మికుంట మున్సిపాలిటీలో వరద కాలువ సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రోజున కురిసిన చిన్నపాటి వర్షానికే మురుగునీరు పొంగిపొర్లి, ఎనిమిదో వార్డులోని అంబేద్కర్ కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆయన ఆవేదన చెందారు. ఇంటి పన్నులు, నల్ల పన్నులు ముక్కుపిండి వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు, పేద ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. ఇంటి పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానం లో ఉందని గొప్పలు చెప్పుకుంటున్న అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన మూడు కోట్ల రూపాయల ప్రత్యేక గ్రాంట్ నిధులను వరద ముంపు ప్రాంతాల అభివృద్ధికి ఎందుకు ఖర్చు చేయడం లేదని రాజు ప్రశ్నించారు. ఈ నిధుల నుంచి ఏఏ పనులకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేసి, ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, వినతి పత్రాలు సమర్పించిన అధికారులు స్పందించడం లేదని రాజు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు తక్షణమే అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, లేని పక్షంలో స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, గిరవేన విజేందర్, ఉడుగుల మహేందర్, వేముల జగన్, ఎగ్గని చందు, ఆకుల పోషయ్య, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్, అంబేద్కర్ కాలనీ ప్రజలు కనుమల లక్ష్మి, సులోచన, అశ్విని, భోగం లక్ష్మి, ఓదేన్న, శోభ, విమల, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కారాదు

**- జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం**
**- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు**
**- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
**- జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్**
**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**





**హుజురాబాద్, సెప్టెంబర్ 07** జర్నలిస్టు సంఘాలు అధికార పదవుల కోసం పాలక పక్షాలకు అమ్ముడుపోతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షాన ఉండాలే తప్ప, పాలక పక్షం ఉండరాదని అన్నారు. ఆదివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతుందని, ఈ వైఖరిని జర్నలిస్టులు సమిష్టిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో, రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా నేటికీ జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పై ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు, జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ, జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, అందుకే నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున తమ సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి, పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్దమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్, పంతాటి రవీందర్, పోలుమారి గోపాల్, సీనియర్ జర్నలిస్టు ఎండి సాదిక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్, అడ్ హక్ కమిటీ కన్వీనర్ రంజిత్, కో-కన్వీనర్ మురళీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

భూపాలపల్లి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా, జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడుగా బండారి రాజు (హెచ్ ఎం టీవీ), ఉపాధ్యక్షులుగా కటకం రాజు (ఆంధ్రప్రభ), నాగుల సంతోష్ (విజయక్రాంతి), తోట చంద్రశేఖర్ (విజన్ ఆంధ్ర), కార్యదర్శి మార్క మురళీకృష్ణ (మెట్రో ఈవెనింగ్), సహాయ కార్యదర్శి పిల్లి రామలింగం (సీ2 తెలంగాణ), బాసాని రాజబాబు (ఐన్యూస్), కోశాధికారి గుర్రపు రాజేందర్ (మనం), కార్యవర్గ సభ్యులు మైదం మహేష్, దేవేంద్ర చారి, సదాశివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గైని రమేష్ (వార్త), పెండ్యాల రంజిత్ (వీ6), నేషనల్ కౌన్సిల్ సభ్యులు పర్కాల సమ్మయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకం కావాలి

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07, :** శేరిలింగంపల్లి డివిజన్ లో గల దూబే కాలనీ మెయిన్ రోడ్డు వద్ద నిరూస బ్యాంక్వెట్ హాల్ లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన బీసీ కులాల, బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. 80 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా తీవ్రమైన అన్యాయం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గత పాలకుల బీసీల పట్ల వహించిన నిర్లక్ష్యం వలన బీసీలకు నష్టం జరిగిందని, ఒక గొప్ప సంకల్పంతో పోరాడి కృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిన ఘనత సీఎం కి చెందుతుందని తెలిపారు. అందులో భాగంగా బీసీలకు వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై ఒకే నినాదంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్ అరుణ్, ఓ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మహిపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సైదులు యాదవ్, వెంకటేష్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్వర్ణగిరిఆలయ గిరి ప్రదక్షణలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**వంగపల్లి అంజయ్య స్వామి.**



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్, 07** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువన గిరిపట్టణ సమీపంలో ఉన్న స్వర్ణ గిరి పుణ్యక్షేత్రం లో శ్రవణా నక్షత్రం సందర్భంగా ఆదివారంఘనంగా గిరిప్రదక్షిణ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడారు. స్వర్ణగిరి పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతుందని, శ్రావణ నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షణ లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ నాయకులు కుక్కుటకు చంద్రశేఖర్, బిజ్జాల శ్రీనివాస్, లెంకల్లపల్లి శ్రీనివాస్, తాటిపల్లి రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్.. సిమ్మింగ్ పూల్ రాష్ట్రస్థాయి సెలక్షన్ పోటీలు

**-జిల్లా జనరల్ సెక్రటరీ ట్రైసన్ శ్రీను**



**(గోదావరిఖని) సెప్టెంబర్ 7** :తెలంగాణ రాష్ట్ర ట్రైతలాన్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 న రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ స్విమ్మింగ్ పూల్ అంబర్ పేట్ హైదరాబాద్ నందు సబ్ జూనియర్స్. జూనియర్స్ విభాగలలో రాష్ట్ర స్థాయి సెలక్షన్ పోటీలు నిర్వహించబడుతాయి.ఇందులో పాల్గొనబోవు సబ్ జూనియర్స్ 13 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు మరియు జూనియర్స్ 16 సంవత్సరాలనుండి 18 సంవత్సరాల వరకు ఈ యొక్క పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. సబ్ జూనియర్స్ 350 మీటర్స్ స్విమ్మింగ్ మరియు 3 కిలో మీటర్స్ రన్నింగ్ చేయాల్సి ఉంటుంది. అదే విధంగా జూనియర్స్ విభాగం వారు 750 మీటర్స్ స్విమ్మింగ్ మరియు 5 కిలోమీటర్లు రన్నింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ యొక్క రాష్ట్ర స్థాయి పోటీలలో సెలక్షన్ అయిన క్రీడాకారులు అక్టోబర్ నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని భోపాల్ లో10 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరుగబోవు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాల్సిఉంటుంది కావున ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 10 వ తేదీ లోగ ఆరెపల్లి శ్రీనివాస్ (ట్రైసన్ శ్రీను)జనరల్ సెక్రటరీ పెద్దపల్లి జిల్లా 9491104610 నెంబర్ లో సంప్రదించి 500 రూపాయలు ఎంట్రీ ఫీజు కట్టి పేర్లు నమోదు చేయించు కోవాల్సిందిగా పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ ట్రైసన్ శ్రీను ఒక ప్రకటన లో తెలిపారు.

# గృహహింస కేసు నమోదు : కట్నం వేధింపులకు ఏడుగురిపై కేసు

**జమ్మికుంట, సెప్టెంబర్ 07** : కట్నం కోసం ఓ వివాహితను వేధించిన కేసులో ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విలాసాగర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి మౌనిక కు, కొత్తపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి శివాజీ తో 2021లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో మౌనిక తల్లిదండ్రులు ఆరు లక్షల రూపాయల నగదు, ఆరు తులాల బంగారం, ఇతర పెట్టిపోతలు సమర్పించారు. వివాహమైన మొదటి సంవత్సరం అంతా బాగానే ఉన్నప్పటికీ, ఆ తర్వాత శివాజీ ప్రతిరోజు మద్యం తాగి వచ్చి భార్య మౌనిక ను వేధించడం మొదలుపెట్టాడు. మానసికంగా, శారీరకంగా హింసిస్తూ తన పుట్టింటికి వెళ్లిపోవాలని ఒత్తిడి తెచ్చాడు. ఈ క్రమంలో శివాజీతో పాటు అతడి తల్లి మిడిదొడ్డి చిలుకమ్మ, తండ్రి మిడిదొడ్డి రాజయ్య, బావ మిడిదొడ్డి శంకర్, యారాలు మిడిదొడ్డి సంధ్య, ఆడపడుచు, ఆమె భర్త అంబాల స్రవంతి, అంబాల రంజిత్, అందరూ కలిసి మౌనిక ను అదనంగా రూ.10 లక్షల కట్నం తీసుకురావాలంటూ వేధించారు. ఆమెను శారీరకంగా, మానసికంగా హింసిస్తూ ఇంట్లోంచి బయటకు గెంటేశారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకుడికి గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శ





**జమ్మికుంట, సెప్టెంబర్ 07** : తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి మల్లయ్య ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో, మాజీ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదివారం రోజున జమ్మికుంట మండలం, రామన్నపల్లి గ్రామంలోని సంపత్ స్వగృహానికి వెళ్లారు. అక్కడ మేడిపల్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# ఎర్రం ఇంద్రసేనారెడ్డి తల్లికి గెల్లు శ్రీనివాస్ యాదవ్ నివాళులు





**కమలాపూర్, సెప్టెంబర్ 07** :హుజురాబాద్ నియోజకవర్గం, కమలా పూర్ మండలం పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనా రెడ్డి తల్లి ఇటీవల స్వర్గస్థులయ్యారు. ఈ సంద ర్భంగా వారి స్వగ్రామం గోపాల్పూర్ లో మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంద్రసేనారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ మాజీ ఎంపీటీసీ సంపత్ రావు, కాంత్రికుమార్, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రావు, వీణవంక మండలం పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా పంపిణీ చెయ్యాలి,వారి ఇబ్బందులను తొలగించాలి

**-రైతులు, పలు పార్టీల నాయకులు డిమాండ్.**



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్, 07** )యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలో యురియా కోసం రైతన్నలు బారులు తీరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చే హామీలు రైతు సంక్షేమం అంటూ రైతుల కోసం ప్రభుత్వాలు పని చేస్తాయంటూ ప్రగల్భాలు పలకడం రైతుల పాలిట శాపంగా మారుతోందని ఆలేరు మండల కేంద్రంలో రైతు సహకార కేంద్రం వద్ద రైతులు బారులు తీరడం స్వరాష్ట్రం సిద్ధించినా రైతుల పరిస్థితి గోదు మాత్రం మారడం లేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఈ స్థితికి చేరడం కొసమేనా అని నేతలు అంటున్నారు. కేంద్రంలో రాష్ట్రంలోనూ ఉన్న ప్రభుత్వాలు జవాబు చెప్పాలి రైతాంగం కేంద్రానికి జీఎస్టీ కడుతోంది. పన్నులు కడుతోంది కానీ రైతుల కోసం అవసరమైన యూరియా ఎరువుల సరఫరా అందిం చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. రైతులు పొద్దస్తమానం పడిగా పులు కాస్తూ లైన్లలో రైతులు నిలబడాల్సిన పరిస్థితి దాపురిం చిందని, రైతుల ఆవేదనను పట్టించుకొనే నాథుడే కరువయ్యాడు. రైతుల ప్రాణాలు పణంగా పెట్టి పోరాడినా అదే రైతుల యూరి యా కోసం బారులు తీరి రోడ్ల పైకి రావడం ఎంత దురదృష్ట కరమో నాడు పట్టుబట్టి పోరాడిన రైతు గడ్డ నేడు అవమానానికి గురవుతోంది. రాష్ట్రంలో దిగుమతి అయ్యిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతు సమస్యలకు పరిష్కారం మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందం గాతయారైందని,అన్నారు.ప్రభుత్వాల నిర్లక్ష్యమా మండలంలో బారులు తీరిన రైతన్నల మధ్య చిన్న పాటి తోపులాట చోటుచేసు కుంది. పోలీసులు రంగప్రవేశం చేసి వారిని క్యూ లైన్లలో నిలబెట్టి రైతులకు పంపిణి చేయించారు. ఇకనైనా ప్రభుత్వాలు రైతుల కష్టాలను, సమస్యల్ని గుర్తించి పరిష్కరించాలని పలువురు వివిధ ప్రాంతాల రైతులు కోరుతు న్నారు. ఒక వ్యక్తికి రెండు బస్తాల చొప్పన పంపిణీ చేస్తున్నామని, ఇబ్బందులు లేవని సరఫరాను బట్టి రైతులకు యూరియా అందిస్తున్నామని పి ఏ సీ ఎస్ సిబ్బంది తెలిపారు. గురువారం 444 బస్తాలు వచ్చాయని ఒక ఎకరానికి ఒక బస్తా చొప్పున ఇవ్వ డం జరిగిందని మిగిలిన రైతులకు రేపు మళ్ళీ స్టాక్ వచ్చిన తరు వాత ఇస్తామని ఆలేరు పి ఏ సీ ఎస్ కార్యాలయ సిబ్బంది చెప్పారు.మొదటి విడతగా 1030 మెట్రిక్ టన్నులు, పంపిణి చేశామని,ఇంకా 400మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని, రైతులకు యూరియా వచ్చిన వెంటనే అందిస్తామని మండలవ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,కమిటీ సభ్యులు తెలిపారు.

# రంగనాయక స్వామి ఆలయం లో ఘనంగా అనంత కోటి వత్తుల పూజలు

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**







**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 07, ):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని శ్రీ లక్ష్మి గోదా సమేత రంగనాయక దేవాలయంలో శనివారం అనంత పద్మనాభ వ్రతం సందర్భంగా భాద్రపద శుక్ల చతుర్దశి రోజు "అనంత చతుర్దశి వ్రతం","అనంత పద్మనాభ వ్రతం.గురించి ఆలయ పూజారులు ఈ రోజు ప్రత్యేకతలను వివరించారు. "శ్రీకృష్ణుడు అనంత పద్మనాభ వ్రతాన్ని ధర్మరాజుకు వినిపించినట్లు పురాణాల ద్వారా తెలిశాయని అన్నారు.భాద్రపద శుక్ల చతుర్దశి నాడు శు చిగా స్నానమాచరించి, గృహాన్ని, పూజా మందిరాన్ని శు భ్రపరుచుకోవాలని, పూజా మందిరములో అష్ట దళ పద్మాన్ని తీర్చిదిద్దాలని ఆ పద్మం చుట్టూ రంగవల్లికలతో అలంకరించుకోవాలన్నారు. దానికి దక్షిణ భాగంలో నీరు నింపిన కలశం ఉంచాలని, పద్మానికి నడుమ దర్భలతో తయారు చేసిన ఏడు పడగలతో ఉన్న అనంత పద్మనాభ స్వామి బొమ్మను పెట్టా లని దర్భలతో చేసిన ఆ బొమ్మలోకి అనంత పద్మనాభ స్వామిని ఆవాహన చేయాలని చెప్పారు.ఎర్రని రంగులో ఉండే 14 ముదు లతో ఉన్న తోరాన్ని స్వామి దగ్గర ఉంచాలని, షోడశోపచార పూజ చేయాలని పురోహితులు చెబుతున్నారు. ఇలా పద్మనాభ వ్రతాన్ని ఆచరించే వారికి సకల సౌభాగ్యాలు కలుగు తాయని, ఈ వ్రతమహిమతో కృతయుగం లో సుశీల-కౌండిన్య దంపతుల సకల సంపదలు, సుఖసంతో షాలతో జీవించినట్లు పెద్దలు ద్వారా తెలిసినట్లు పూజలో పాల్గొన్న వారికీ తెలిపారు. అనం తరం శ్రీ లక్ష్మీ గోదా సమేత రంగనాయక స్వామి దేవాలయంలో భాద్రపద శుద్ధ చతుర్దశి సందర్భంగా అనంత కోటి వత్తుల పూజ సంప్రదాయ రీతిలో నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి, వరదరాజులు వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆతరువాత పూజారి సమక్షంలో మహిళలు ఆలయ ధ్వజస్తంభ వద్ద అనంత కోటి వత్తులను వెలిగించారు. కార్యక్రమంలో సముద్రాల కుమార్, రాములమ్మ, సోమలక్ష్మి, మంచన మల్లేశం, సముద్రాల ప్రభా శ్రీనివాస్, సముద్రాల పద్మ, శ్రీధర్,బెలిదే స్వప్న, శ్రీధర్, పడకంటి సుప్రియ, సందీప్, కాసం నాగయ్య, వీరలక్ష్మి, వివిధ ప్రాంతాల నుండి అధికసంఖ్యలో భక్తులు హాజరైయ్యారు.

# మోడీ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టండి

**-టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం**




**(గోదావరిఖని) సెప్టెంబర్ 7** :గోదావరిఖనిలో టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా కమిటీ సమావేశం ఆదివారం రోజు జరిగింది.జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశానికి హాజరైన టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం మాట్లాడుతూకేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ఏదేచ్ఛగా కార్మిక వ్యతిరేక విధానాలను అమల్లోకి తీసుకొస్తున్నారు. 29 కార్మిక చట్టాలను నాశనం చేసి కేవలం పారిశ్రామికవేత్తలు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ ను ఆమోదించడం జరిగింది. ఆ లేబర్ కోడ్స్ లలో పని గంటల పెంపు అన్నది కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరంగా మారింది. వాటి ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 గంటల పని 282 జీవోను అమల్లోకి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోడీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ తిరిగి మోడీ విధానాలను ఆమోదించడము సరైనది కాదు.ఈజీ డూయింగ్ బిజినెస్ సులభతరమైన వ్యాపార విధానాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దానిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం ఏదేచ్ఛగా అమలు చేయడం జరిగింది. దాని ఫలితమే పాశమైలారం శిగాచి పరిశ్రమలో 56 మంది కార్మికులు ఆహుతి అయ్యారు. సిగాచి పరిశ్రమకు ఎలాంటి ప్రమాదం లేదని ఫ్యాక్టరీ అధికారులు సర్టిఫై చేయడము సిగ్గుచేటైన విషయం. ఈ పద్ధతుల వలన కార్మిక వర్గానికి ఎలాంటి భద్రత లేని జీవితాలతో కొట్టుమిట్టాడుతున్నారు. కార్మిక వర్గానికి సామాజిక భద్రతా కింద వచ్చిన పిఎఫ్ మరియు ఈఎస్ఐ చట్టాలను యాజమాన్యాలు నిరాఘటంగా ఉల్లంఘిస్తున్నారు. యజమాన్యం యొక్క కార్మిక వ్యతిరేక విధానాలను గుడ్డప్పగించి అటు కేంద్రము ఇటు రాష్ట్రము చూస్తుంది.సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో తీర్పు వచ్చింది. 9 సంవత్సరాలు గడుస్తున్న అతీగతీలేని తీర్పు. చాలీచాలని జీతాలతో జీవిస్తున్న శ్రామిక వర్గానికి సరైన వేతనాలు లేక తీవ్ర ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ జీవోలను ప్రభుత్వము ఎందుకు సవరించడం లేదని ప్రశ్నిస్తు_న్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లాలో ఎదుర్కొంటున్న కార్మిక వర్గ సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ కార్యదర్శి ఈసం పల్లి రాజేందర్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్,మార్త రాములు గూడూరి వైకుంఠం, కలువల రాయ మల్లు, పుల్లూరి నాగభూషణం, తూళ్ళ శంకర్,చిలుక రాజు, మాటేటి పోషం, మాట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 3 న దసరా పండుగ సెలవు ప్రకటించండి

**-యాజమాన్యం కు నెల క్రితమే లేఖ రాసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి.**
**-గాంధీ జయంతి, దసరా పండుగలు విరుద్ధమైన పండుగలు.**

**(గోదావరిఖని) సెప్టెంబర్ 7** :సింగరేణి లో అక్టోబర్ 3 న దసరా పండుగ సెలవు ప్రకటించాలని కోరుతూ సింగరేణి సి అండ్ ఎండి కి ఆగస్ట్ 9 న లేఖ రాయడం జరిగిందని గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. అక్టోబర్ 2 న గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు రావడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతారని, ఎందుకంటే దసరా మరియు గాంధీ జయంతి విరుద్ధమైన పండుగలు అని ఆయన అన్నారు. అదేవిధంగా గాంధీ జయంతి రోజున అహింస దినం పాటించాలని, కానీ దసరా పండుగ అలా కాదని దీనికి విరుద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. దీని పై సి అండ్ ఎండి మరియు డైరెక్టర్ ఫా గార్లతో చర్చించగా రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 3 న దసరా పండుగ సెలవు ప్రకటిస్తే సింగరేణి లో కూడా అమలు చేస్తామని చెప్పారని, కానీ ఏఐటియుసి యూనియన్ ప్రభుత్వ ప్రకటన తో సంబంధం లేకుండా ఖచ్చితంగా అక్టోబర్ 3 న దసరా పండుగ సెలవు ప్రకటించాలని డిమాండ్ చేయడం జరుగుతుందని, అదేవిధంగా కార్మికులు పండుగ సెలవు కోల్పోయి ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కనుక తెలంగాణ లో ఉన్న సింగరేణి లో దసరా పండుగ కార్మికుల కు అతిముఖ్యమైన పండుగ అని చాలా సంతోషంగా జరుపుకుంటారని, దీనిని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం దసరా పండుగ సెలవు ను అక్టోబర్ 3 న ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కొన్ని కార్మిక సంఘాలు దసరా పండుగ సెలవు విషయం లో వివిధ రకాల ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకునే విధంగా వ్యవహరిస్తున్నారని, కానీ గుర్తింపు సంఘం ఏఐటియుసి గత నెలలోనే యాజమాన్యం కు అక్టోబర్ 3 న దసరా పండుగ సెలవు ఇవ్వాలని లేఖ రాయడం జరిగిందని, కనుక కార్మికులు యూనియన్ కృషిని గమనించాలని ఆయన పేర్కొన్నారు.




# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**జమ్మికుంట, సెప్టెంబర్ 07 :** సైదాబాద్ గ్రామానికి చెందిన రైతు అరబాటి గోపాలరావు (68) ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటన శనివారం రోజున సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అరబాటి గోపాలరావు సాయంత్రం 06:30 గంటల సమయంలో తన బర్రెకు గడ్డి కోసం పొలానికి వెళ్తున్నానని భార్య శకుంతల కు చెప్పి వెళ్లారు. అయితే, ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన శకుంతల, తన మరిది కొడుకు అరబాటి గణేష్ ను వెళ్లి చూసి రమ్మని పంపారు. గణేష్ పొలం దగ్గరికి వెళ్లి చూడగా, గోపాలరావు పొలంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని గణేష్ వెంటనే శకుంతల కు తెలిపారు. అక్కడికి చేరుకున్న శకుంతల, తన భర్త ఆర్థిక సమస్యలతో కొంతకాలంగా బాధపడుతున్నారని, దాని వల్లే మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారని, వారికి వివాహాలు కూడా చేశారని శకుంతల తెలిపారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఆరోజు నేను 'ఉపవాసం'అయినా పాకిస్థాన్‌పై సెంచరీతో చెలరేగాను

ప్రపంచ క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఫ్యాన్స్ ఎక్కడలేని ఆసక్తి చూపిస్తారు. అందుకే దాయదుల పోరుకోసం కళ్లలో వొత్తులు వేసుకొని ఎదరుచూస్తారు అభిమానులు. ఇక చిరాకాల ప్రత్యర్థిపై వీరావేశంతో ఆడుతుంటారు టీమిండియా క్రికెటర్లు. సచిన్ టెండూల్కర్ నుంచి విరాట్ కోహ్లీ వరకూ పాక్‌పై రెచ్చిపోయిన ఆడిన ఆటగాళ్లను చూశాం. వీళ్లలో వీరేంద్ర సెహ్వాగ్ కూడా ఒకరు. అది కూడా ఉపవాసం ఉంటూనే శత్రు దేశంపై వీరూ విధ్వంసక సెంచరీతో చెలరేగాడు. దాదాపు పదిహేడేళ్ల క్రితం నాటి మ్యాచ్‌ను గుర్తు చేసుకున్న ఈ మాజీ ఓపెనర్ ఏం చెప్పాడంటే..భారత జట్టు చివరిసారిగా 2008లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లింది. కరాచీలో జరిగిన వన్డే మ్యాచ్‌లో ప్రత్యర్థి నిర్దేశించిన 302 పరుగుల ఛేదనలో సెహ్వాగ్ విశ్వరూపం చూపించాడు. దూకుడుకు కేరాఫ్ అయిన వీరూ పాక్ ప్రధాన బౌలర్లను ఊచకోత కోస్తూ స్కోర్‌బోర్డును ఉరికించాడు. కేవలం 95 బంతుల్లోనే 119 రన్స్ బాది జట్టు విజయానికి బాటలు వేశాడు. అయితే.. ఆ మ్యాచ్ రోజున సెహ్వాగ్ ఉపవాసం ఉన్నాడట. ఈ విషయం ఇప్పటివరకూ అతడు చెబితేగానీ ఎవరికీ తెలియదు.'అవును.. ఆరోజు నేను ఉపవాసం ఉన్నాను. ఖాళీ కడుపుతోనే బ్యాటింగ్‌కు




వెళ్లాను. నా ఆకలి తీరాలంటే ఎక్కువ రన్స్ చేయాలి అనుకున్నాను. అనుకున్నట్టే జట్టు విజయానికి తోడ్పడే ఇన్నింగ్స్ ఆడాను' అని గుర్తు చేసుకున్నాడీ నజఫర్‌గఢ్ నవాబ్. ఆ మ్యాచ్‌లో 125.6 స్ట్రయిక్ రేటుతో విరుచుకుపడిన వీరూ 12 ఫోర్లు, 5 సిక్సర్లతో శతకగర్జన చేశాడు. దాంతో.. టీమిండియా ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది.మరో విషయం.. భారత్ తరఫున టెస్టుల్లో తొలి ట్రిపుల్ సెంచరీ వీరుడిగా చరిత్ర సృష్టించిన వీరు.. పాక్‌పైనే ఆ రికార్డు సాధించాడు. ఇప్పుడు అతడి కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ సైతం జూనియర్ స్థాయిలో దుమ్మురేపుతున్నాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఈ చిచ్చరపిడుగు తండ్రిని తలపించే బ్యాటింగ్‌తో అలరిస్తున్నాడు.

# సంజూ శాంసన్ ప్లేస్‌లో జితేష్ శర్మ

దుబాయ్ వేదికగా ఆసియా కప్-2025 ( 2025) మరో రెండ్రోజుల్లో ప్రారంభం కాబోతోంది. పూర్తిగా టీ-20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీలో ఆసియా ఖండానికి సంబంధించిన జట్లు పాల్గొనబోతున్నాయి. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా ఇప్పటికే దుబాయ్‌లో ల్యాండ్ అయ్యి ప్రాక్టీస్ ప్రారంభించింది. ఈ టోర్నీలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10వ తేదీన ఆడబోతోంది. ఈ మ్యాచ్‌కు ఓపెనర్ సంజూ శాంసన్ అందుబాటులో ఉండడం అనుమానాస్పదంగా మారిందిసంజూ శాంసన్ ప్రస్తుతం పూర్తి ఫిట్‌గా లేదని వార్తలు వస్తున్నాయి. ప్రాక్టీస్ సెషన్‌లో సంజూ పాల్గొనకుండా ఒక పక్కన కూర్చుని బ్యాటింగ్ కోచ్‌తో మాట్లాడుతున్నాడు. ఈ నేపథ్యంలో సంజూ ఫిట్‌నెస్‌పై అనుమానాలు మొదలయ్యాయి. సెప్టెంబర్ 10వ తేదీన యూఏఈ జరిగే తొలి మ్యాచ్‌కు సంజూ అందుబాటులో ఉండడంటూ వార్తలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో సంజూ ప్లేస్‌లో జితేష్ శర్మను ఆడిస్తారని తెలుస్తోంది. తాజా ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన జితేష్ శర్మ అద్భుతంగా రాణించాడు ఆసియా కప్ కోసం శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేసినపుడే సంజూ స్థానంపై అనుమానాలు మొదలయ్యాయి. అయితే అభిషేక్ శర్మతో కలిసి సంజూనే




ఓపెనింగ్ చేస్తాడని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ ఏడాది సంజూ టీ-20 క్రికెట్‌లో అమోఘంగా రాణించాడు. ఇటీవల జరిగిన కేరళ క్రికెట్ లీగ్‌లో 5 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 30 సిక్స్‌లు కొట్టాడు. అయితే ఫిట్‌నెస్ రూపంలోనే సంజూకు సమస్య ఎదురైంది. మరి, ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో సంజూకు ఛాన్స్ దక్కుతుందో, లేదో చూడాలి.

# వన్డేల్లో తోపులు భయ్యో

వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక బౌలర్ మెయిడెన్ ఓవర్ వేయడం అంటే అద్భుతమనే చెప్పాలి. ఒక బౌలర్ తన కెరీర్‌లోని తొలి వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లోనే తన తొలి ఓవర్ మెయిడెన్ వేస్తే, అది అతనికి గొప్ప విజయంగా భావిస్తుంటారు. భారతదేశంలోని 8 మంది బలమైన బౌలర్లు తమ వన్డే అంతర్జాతీయ కెరీర్‌లోని తొలి మ్యాచ్‌లోనే తమ తొలి ఓవర్ మెయిడెన్ వేశారు. అలాంటి 8 మంది స్టార్ బౌలర్లను ఓసారి పరిశీలిద్దాం.1. ప్రవీణ్ కుమార్: భారత ఫాస్ట్ బౌలర్ ప్రవీణ్ కుమార్ 2007 నవంబర్ 30న పాకిస్థాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.2. ఆశిష్ నెహ్రా: భారత ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా జూన్ 24, 2001న జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.3. భువనేశ్వర్ కుమార్: భువనేశ్వర్ కుమార్ డిసెంబర్ 30, 2012న పాకిస్థాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.

4. మహ్మద్ షమీ: మొహమ్మద్ షమీ 2013



జనవరి 6న పాకిస్థాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.5. జయదేవ్ ఉనద్కట్: భారత ఫాస్ట్ బౌలర్ జయదేవ్ ఉనద్కట్ జులై 24, 2013న జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.6. ముఖేష్ కుమార్: భారత ఫాస్ట్ బౌలర్ ముఖేష్ కుమార్ జులై 27, 2023న వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన వన్డే కెరీర్‌లో మొదటి ఓవర్ మెయిడెన్ వేశాడు.7. సుదీప్ త్యాగి: భారత ఫాస్ట్ బౌలర్ సుదీప్ త్యాగి డిసెంబర్ 27, 2009న శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.8. టిను యోహన్నన్: భారత ఫాస్ట్ బౌలర్ టిను యోహన్నన్ మే 29, 2002న వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.

# పాక్ క్రికెట్ స్టేడియంలో పేలుడు ఒకరు మృతి

వాయువ్య పాకిస్థాన్ ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఒకరు చనిపోగా.. చాలామంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. బజౌర్ జిల్లాలోని ఖర్ తహసీల్‌లోని కౌసర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ పేలుడు సంభవించింది. ఈ పేలుడు అత్యాధునిక సాంకేతికను ఉపయోగించి పేలుడుకు పాల్పడ్డారని బజౌర్ జిల్లా పోలీసు అధికారి వకాస్ రఫీక్ తెలిపారు. లక్ష్యంగా చేసుకొని జరిపిన దాడిగా కనిపిస్తోందని పేర్కొన్నారు. అయితే, ఇప్పటి వరకు ఏ గ్రూప్ పేలుడుకు బాధ్యత వహించలేదు.అయితే, గత నెలలో భద్రతా



దళాలు ప్రారంభించిన ఆపరేషన్ సర్బకాఫ్ దృష్ట్యా.. పోలీసు అధికారులు ఉగ్రవాదుల చర్యగా భావిస్తున్నారు. శనివారం ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన రెండు వేర్వేరు సంఘటనలలో కనీసం ముగ్గురు ఉగ్రవాదులు, ఒక పోలీసు అధికారి మరణించారు. ప్రావిన్స్‌లోని కోహత్ జిల్లాలోని లాచి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారని పోలీసులు తెలిపారు. మరొక సంఘటనలో లాచి తహసీల్‌లోని దర్మలక్ పోలీస్ చెక్‌పోస్ట్ సమీపంలో గుర్తు తెలియని దుండగులు పోలీసు వ్యాన్‌పై మెరుపుదాడి చేయడంతో ఒక కానిస్టేబుల్ మరణించాడు.

# బీమా లాభం అంతంతే

జీఎస్టీ ఎత్తేసినా పాలసీదారులకు పూర్తిస్థాయిలో దక్కని ప్రయోజనం కంపెనీలకు కొత్తగా ఐటీసీ నష్టాలు.. భర్తీకి కొనుగోలుదారులపైనే భారం బేస్ ప్రీమియం ధరలు 5% పెరగొచ్చు.. ఆర్థిక, బీమా రంగ నిపుణుల ఆందోళనజీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకూ ఉన్న 18 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను మినహాయిస్తూ జీఎస్టీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకోగా ఇది చారిత్రాత్మకమని కేంద్రంలోని మోదీ సర్కారు ప్రచారం చేసుకొంటున్నది. కానీ, తాజా నిర్ణయంతో బీమా పాలసీలు కొనే కోట్లాదిమందికి దక్కే ప్రయోజనం అంతంతేనని తెలుస్తున్నది.బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించినప్పటికీ పాలసీదారులకు ఆ స్థాయిలో ప్రయోజనం చేకూరబోదని పరిశ్రమ వర్గాలే చెప్తున్నాయి మరి. ఈ క్రమంలోనే బీమా బేస్ టారిఫ్ రేట్లు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తునే చర్చ జరుగుతున్నది. లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై ఇప్పటివరకూ 18 శాతం జీఎస్టీ అమల్లో ఉండేది. దీనిని ప్రస్తుతం పూర్తిగా మినహాయించారు. అంటే జీఎస్టీ సున్నా శాతానికి చేరిందన్నమాట.ఈ నెల 22వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నది. తాజా నిర్ణయంతో బీమా పాలసీలు చవగ్గా అందుబాటులోకి వస్తాయని.. మరింత మంది సామాన్యులు పాలసీలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారని.. ఇది వారిపై ఆర్థిక భారం తగ్గిస్తుందని కేంద్రంలోని పెద్దలు చెప్తున్నారు. అయితే బీమాపై జీఎస్టీని జీరోకి చేర్చినంత మాత్రాన పూర్తిగా ఈ ప్రయోజనాలు పాలసీదారులకు అందుతాయని చెప్పలేమని బీమా, ఆర్థిక రంగా నిపుణులు చెప్తున్నారు. కంపెనీలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ప్రయోజనాలు అందకపోవడమే దీనికి కారణమని విశ్లేషిస్తున్నారు.ఏమిటీ ఐటీసీప్రస్తుతం బీమా కంపెనీలు పాలసీలను అమ్మేటప్పుడే కొనుగోలుదారుల నుంచి 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నాయి. అలాగే ఈ సంస్థలు




తాము పెట్టుకున్న కార్యాలయా లకు చెల్లిస్తున్న అద్దెకు, ఏజెంట్లకు ఇస్తున్న కమీషన్లకు, మార్కెటింగ్ తదితర కార్యకలాపాల కుగాను అన్ని దశల్లో ప్రభుత్వానికి జీఎస్టీని చెల్లిస్తూపోతున్నాయి. చివరకు ఈ మొత్తాన్ని పాలసీ అమ్మకాల ద్వారా వచ్చే జీఎస్టీ ఆదాయంలో మినహాయించుకొని మిగిలిన దాన్నే సర్కారుకు చెల్లిస్తున్నాయి. ఈ సర్దుబాటు సౌకర్యమే ఐటీసీ.పాలసీలు మరింత ప్రియంజీఎస్టీ ఎత్తివేతతో ఐటీసీ క్లెయిములకు ఆస్కారమే లేకుండా పోతున్నది. దీంతో తమ వ్యాపార కార్యకలాపాలకు చేసే చెల్లింపుల భారం ఇకపై కంపెనీలపైనే పడబోతున్నది. అందుకే ఈ భారాన్ని పాలసీదారులపైనే కంపెనీలు వేసే వీలుందని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. ఇదే జరిగితే పాలసీల బేస్ ప్రీమియం ధరలు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని అంటున్నారు. కాబట్టి పాలసీదారులు చెల్లించే మొత్తాలు తగ్గినా.. ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేత పూర్తి ప్రయోజనం మాత్రం అందకపోవచ్చనే పేర్కొంటున్నారు.ఉదాహరణకు.. గతంలో బేస్ ప్రీమియం నెలకు (జీఎస్టీని మినహాయించి) రూ.3,000 అనుకొంటే, ఇప్పుడు తాజా నిర్ణయంతో అది రూ.3,150 వరకూ పెరగొచ్చని అంచనా. ఇదే విషయాన్ని హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సీఎఫ్‌వో సమీర్ షా ఊటంకించారు. 'బీమాపై జీఎస్టీని ఎత్తివేసినప్పటికీ, ఐటీసీపై ఆందోళనలు నెలకొన్నాయి. దాని ప్రభావం వినియోగదారులపై ఉంటుంది' అని ఆయన తెలిపారు. బేస్ టారిఫ్ పెరగొచ్చుబీమాపై జీఎస్టీని ఎత్తేయడంతో కంపెనీలు ఐటీసీ నష్టాలను భర్తీ చేసుకోవడానికి బేస్ టారిఫ్‌లను 3 నుంచి 5 శాతం పెంచే అవకాశం ఉన్నది. దీంతో ప్రీమియంలో పెరుగుదల కనిపించవచ్చు.-కొటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ రీసెర్చ్‌ప్రయోజనానికి కత్తెరపలసీదారులకు జీఎస్టీ లాభం అంతంతే. ఇన్సూరెన్స్ కంపెనీలు బేస్ టారిఫ్‌లను పెంచే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.-టిజో జోసెఫ్, సీఎఫ్‌వో, ఆనంద్ రాఠీ ఇన్సూరెన్స్ బ్రోకర్స్‌బీమా సంస్థలు ఆలోచించాలిఐటీసీ నష్టపరిహారం విషయంలో బీమా కంపెనీలు సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే జీఎస్టీ ఎత్తివేత పూర్తి ప్రయోజనాలు పాలసీదారులకు అందవు.-రూరాష్ ఫైనాన్షియల్స్ ఎండీ రంజిత్ ఝా

# పసిడి పరుగో పరుగు

బంగారం భగ..భగ మండుతున్నది. ఇప్పటికే లక్ష రూపాయల పైకి చేరుకున్న పుత్తడి రోజుకొక గరిష్ఠ స్థాయిని తాకుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ ఉండటంతోపాటు దేశీయంగా పండుగ సీజన్ కూడా తోడవడంతో పుత్తడి పరుగు పందెంలో విజేతగా నిలుస్తున్నది. ప్రస్తుతం రూ.1.08 లక్షల స్థాయిలో కదలాడుతున్న గోల్డ్ ధర త్వరలో రూ.1.10 లక్షలు అధిగమించే అవకాశాలున్నా యని బులియన్ వర్తకులు చెబుతున్నారు.దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ తులం ధర రూ.850 అధికమై రూ.1,08,620కి చేరుకోగా, 22 క్యారెట్ ధర రూ.800 పెరిగి రూ.99,600 పలికింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.870 అధికమై రూ.1,08,490 పలికింది. అంతకుముందు ఇది రూ.1,07,620గా ఉన్నది. అలాగే 22 క్యారెట్ తులం ధర రూ.800 ఎగబాకి రూ.98,650 నుంచి రూ.99,450 పలికింది. మొత్తం మీద గడిచిన నెల రోజుల్లో గోల్డ్ ధర రూ.7,500 ఎగబాకినట్టు అయింది. వచ్చే రెండువారాల్లో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.ఆగని వెండి రేట్లుబంగారంతోపాటు వెండి పరుగులు పెడుతున్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. ఇదే క్రమంలో శనివారం కిలో ధర మరో రూ.2 వేలు ఎగబాకి రూ.1,38,000కి చేరుకున్నది. రిటైల్ మార్కెట్‌తోపాటు ఎంసీఎక్స్



ఫ్యూచర్ మార్కెట్లోనూ పుత్తడి రాకెట్ వేగంతో దూసుకుపోతున్నది. ఈ నెల మొదటి నుంచి ఇప్పటివరకు ఎంసీఎక్స్ ఫ్యూచర్ మార్కెట్లో తులం ధర రూ.3 వేలు ఎగబాకి రూ.1,06,856కి చేరుకున్నది. ప్రస్తుతం స్వల్పంగా తగ్గినప్పటికీ ధరలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చునని వర్తకులు హెచ్చరిస్తున్నారు.బంగారం ధరలు పెరగడానికి కారణాలువచ్చే సమీక్షలో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు ఒడటంపలు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గే అవకాశాలు లేకపోవడదేశ వృద్ధిరేటు పరుగులు పెడుతుండటం పెట్టుబడిదారులను కొనుగోళ్ల వైపు నడిపించాయి.పలు దేశాల సెంట్రల్ బ్యాంకులు పసిడినిల్వలను పెంచుకోవడంబ ంగారంపై పెట్టుబడులు పెట్టే దేశీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లు భారీగా పెరుగుతు న్నారు. దీంతో పసిడికి డిమాండ్ అనూహ్యంగా పెరుగుతు న్నది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం, పలు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు అలాగే ఉండటం ఇందుకు కారణం.%-% అక్ష కాంబోజ్, ఐబీజేఏ వైస్ ప్రెసిడెంట్‌దీపావళి నాటికి రూ.1.25 లక్షలకు!ఈ దీపావళి నాటికి తులం బంగారం ధర రూ.1.25 లక్షలకు చేరుకునే అవకాశాలున్నాయని బంగారం వర్తకులు చెబుతున్నారు. గడిచిన నెల రోజుల్లోనే ఇంచుమించి పదిగ్రాముల ధర రూ.10 వేల వరకు పెరగడంతో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయని, కొనేవారు కరువయ్యారని చెప్పారు. గోల్డ్ ధర లక్ష రూపాయలు దాటి నుంచి కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయని, వచ్చేది పండుగ సీజన్ కావడంతో ఈసారి కూడా పెద్దగా విక్రయాలు ఉండే అవకాశాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మైతే తప్పా కొనుగోలు చేయడానికి సామాన్యులు ముందుకు రావడం లేదన్నారు.

# 6 నెలల్లో మల్టీబ్యాగర్‌కే మెంటలెక్కించిన పెన్నీ స్టాక్

భారత స్టాక్ మార్కెట్లు వరుస లాభాల తర్వాత శుక్రవారం మధ్యాహ్నం యూ టర్న్ తీసుకున్నాయి. గతవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల నేపథ్యంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. ఆ తర్వాత జీఎస్టీ సంస్కరణలతో భారీగా లాభాలు అందుకున్నాయి. ఇక చివరకు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపగా.. షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో చివరకు నష్టాల్లోనే ముగిశాయి.మార్కెట్ల లాభనష్టాలతో సంబంధం ఆకట్టుకుటోంది. రోజురోజుకూ అప్పర్ సర్క్యూట్ చేరుతూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. అదే అవాన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్. ఈ మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్ ఏకంగా 39వ సెషన్‌లోనూ అప్పర్ సర్క్యూట్ తాకింది. ఈ క్రమంలో ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర (రూ. 1.98) చేరడం గమనార్హం. కాగా, 52 వారాల కనిష్ట ధర రూ. 0.52 వద్ద ఉంది. ఇక మార్కెట్ విలువ రూ. 386.38 కోట్లుగా ఉంది. భారత స్టాక్ మార్కెట్‌లో అవాన్స్ టెక్నాలజీస్ షేర్ ధర అసాధారణమైన పెరుగుదలను నమోదు చేస్తోంది. ఇది వరుసగా 39 ట్రేడింగ్




సెషన్ల పాటు అప్పర్ సర్క్యూట్‌ను తాకి, కురిపించింది. ఈ షేర్ కేవలం ఆరు నెలల కాలంలోనే లక్ష రూపాయలను రూ. 3.10 లక్షలుగా మార్చింది. అంటే, గత 6 నెలల కాలంలో ఏకంగా 209 శాతం పెరిగింది. గత 5 ఏళ్ల వ్యవధిలో ఏకంగా 3800 శాతానికిపైగా పెరిగింది. అంటే రూ. 1 లక్ష పెట్టిన వారికి రూ. 39 లక్షల లాభం తెచ్చిపెట్టింది. ఈ అద్భుతమైన వృద్ధి వెనుక ఉన్న కారణాలు, సంస్థ భవిష్యత్తుపై విశ్లేషణ ఇక్కడ తెలుసుకుందాం.సాధారణంగా ఒక పెన్నీ స్టాక్ (తక్కువ ధర గల షేర్) ఇలాంటి అద్భుతమైన ప్రదర్శన కనబరచడం అరుదు. అవాన్స్ టెక్నాలజీస్ షేర్ ధర ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం, సంస్థ చేపట్టిన వ్యూహాత్మక చర్యలు. ముఖ్యంగా, 'ఎక్సెస్2సెల్.కామ్' అనే బి2బి ఇన్వెంటరీ లిక్విడేషన్ మార్కెట్‌ప్లేస్‌ను కొనుగోలు చేసేందుకు సంకేతాలు ఇవ్వడమే ఈ ర్యాలీకి ఊతమిచ్చింది. ఈ ప్రకటన కంపెనీ వ్యాపారంలో కొత్త వృద్ధి అవకాశాలను తెరిచింది.ఎక్సెస్2సెల్.కామ్ కొనుగోలు: ఎక్సెస్2సెల్.కామ్ అనేది మిగిలిపోయిన స్టాక్‌ను విక్రయించే ఒక టెక్నాలజీ ఆధారిత మార్కెట్‌ప్లేస్. ఈ రంగం ఇంకా పూర్తిగా వృద్ధి చెందలేదు. ఈ అక్విజిషన్ ద్వారా అవాన్స్ టెక్నాలజీస్ ఈ రంగంలోకి అడుగుపెట్టి, మార్కెట్లో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవాలని చూస్తోంది.సానుకూల ఆర్థిక ఫలితాలు: ఇటీవలి త్రైమాసిక ఫలితాలలో కంపెనీ సానుకూల 2024-25లో మొత్తం ఆదాయం, లాభాలు గణనీయంగా. ఇది పెట్టుబడిదారులలో కంపెనీపై విశ్వాసాన్ని పెంచింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నాకు డ్యాన్స్ చేయాలనే ఊపు తెప్పించావు



పవన్ కళ్యాణ్ హీరోగా, హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై ఫ్యాన్స్ లో భారీ అంచనాలున్నాయి. గతంలో వీరి కలయికలో వచ్చిన 'గబ్బర్ సింగ్' సూపర్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో ఇప్పుడు ఈ చిత్రం కూడా భారీ హిట్ అవుతుందనే నమ్మకంతో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన స్పెషల్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మైఖేల్ జాక్సన్ లుక్‌లో కనిపించిన పవన్.. మళ్లీ డ్యాన్స్ మూడ్‌లోకి వచ్చారనే సంకేతాలు అందజేశారు. దీనిపై తాజాగా సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సైమా అవార్డ్స్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..' 'సినిమా సూపర్‌గా వస్తోంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ గారిపై ఓ సాంగ్ షూట్ చేశాం. ఆయన అద్భుతంగా డ్యాన్స్ చేశారు. షూటింగ్ తర్వాత ఆయన నన్ను చూసి, 'అదరకొట్టేశావు దేవీ! చాలా కాలం తర్వాత మళ్లీ డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావు. నాతో డ్యాన్స్ చేయిస్తున్నావ్ నువ్వు' అన్నారు. ఈ మాటలు వింటున్నప్పుడు నా మనసు గాల్లో తేలిపోయింది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ డ్యాన్స్ హైలైట్ అవుతుంది అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అలాగే దర్శకుడు హరీష్ శంకర్ గురించి మాట్లాడుతూ, ఈ సినిమా మాస్, క్లాస్ అన్ని వర్గాల ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా ఉందని, పక్కా ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోంది అన్నారు. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో పార్థిబన్, కె.ఎస్. రవికుమార్, ఎల్బీ శ్రీరామ్, సత్యం రాజేష్, ప్రభాస్ శ్రీను, రాంకీ తదితరులు ముఖ్య పాత్రలలో కనిపించను న్నారు. 13 ఏళ్ల తర్వాత పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్, దేవిశ్రీ ప్రసాద్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం భారీ హైప్ క్రియేట్ చేస్తుంది. ఇప్పటి వరకు వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, మ్యూజిక్ అప్‌డేట్స్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంపై అంచనాలు పెంచుతున్నాయి. సంక్రాంతి సీజన్‌కి ఈ సినిమా విడుదల కావొచ్చన్న టాక్ ఉన్నప్పటికీ, అధికారిక విడుదల తేదీ కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# మోక్షజ్ఞ సినీ ఎంట్రీపై కొనసాగుతున్న సస్పెన్స్





నందమూరి నటసింహం బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ వెండితెర ఎంట్రీ కోసం నందమూరి అభిమానులు ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్నారు. వయసు 30 దాటినా ఇంకా హీరోగా పరిచయం కాకపోవడంపై ఇప్పటికే చాలామంది అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 6న మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో అని అందరు అనుకున్నారు. కానీ ఈసారి కూడా నిరాశే మిగిలింది. గత ఏడాది మోక్షజ్ఞ బర్త్‌డే సందర్భంగా బాలకృష్ణ స్వయంగా మోక్షజ్ఞ సినిమాను ప్రకటించారు. హనుమాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమా రూపొందనుందని అన్నారు. ఇక ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేయడంతో అభిమానుల ఆనందం అవధులు దాటింది. "సింబా ఈజ్ కమింగ్" అంటూ ప్రచారం జరిగింది. బాలయ్య చిన్న కూతురు తేజస్విని సమర్పణలో సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందనున్నట్లు ప్రకటించారు. అయితే అంత హైప్ తెచ్చుకున్న ఈ సినిమా ముందుకెళ్లడంలేదు. ముహూర్తం ఖరారు చేసినప్పటికీ, పూజా కార్యక్రమాలు జరగకుండానే ప్రాజెక్ట్ నిలిచిపోయింది. అప్పట్లో బాలకృష్ణ మాట్లాడుతూ, "మోక్షజ్ఞకు జ్వరం వచ్చింది, త్వరలో మళ్లీ ముహూర్తం చూసి స్టార్ట్ చేస్తాం," అని చెప్పారు. కానీ ఆ కొత్త ముహూర్తం ఇప్పటివరకు ఫిక్స్ చేయలేదు. తాజాగా ప్రశాంత్ వర్మ సైమా అవార్డ్స్ కోసం దుబాయ్ లో ప్రత్యక్షం కాగా , "మోక్షజ్ఞ ప్రాజెక్ట్ ఇంకా పైప్‌లైన్‌లో ఉందా?" అని విలేకర్లు ప్రశ్నించారు. దానికి స్పందించిన ప్రశాంత్ వర్మ.. అది నిర్మాతలు చెప్పాల్సిన విషయం. ప్రస్తుతం నేను దానిపై ఏమీ చెప్పలేను," అని సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు అభిమానుల్లో తీవ్ర నిరాశను కలిగించాయి. ఎందుకంటే, ఒకవేళ ప్రాజెక్ట్ అఫీషియల్‌గా కొనసాగుతుంటే, దర్శకుడు "త్వరలో షెడ్యూల్ మొదలవుతుంది" వంటి మాటలు చెప్పేవారు. కానీ ఇప్పుడు మాత్రం బంతిని పూర్తిగా నిర్మాతల కోర్టులో పడేయడం, ఈ ప్రాజెక్ట్ వాయిదా పడిందనే సందేహాలను మరింత బలపరిచింది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నారా రోహిత్ మాట్లాడుతూ.. "మోక్షజ్ఞ మంచి లవ్ స్టోరీ కోసం వెతుకుతున్నాడు," అని వెల్లడించారు. ఈ వ్యాఖ్యలతో, ఇప్పటికే స్క్రిప్ట్ ఫిక్స్ అయిందని, ఆ లవ్ స్టోరీతో మోక్షజ్ఞ సెట్స్ మీదకు వెళతాడని అనుకుంటున్నారు.

# తనొక డైమండ్ అనుష్క అంటే ఇంత ఇష్టమా




సూపర్', 'విక్రమార్కుడు'లాంటి గ్లామర్ పాత్రలే కాదు.అనుష్క శెట్టి గుర్తుకొస్తే 'అరుంధతి', 'బాహుబలి'వంటి అనేకచిత్రాల్లో ఆమె నట విశ్వరూపం దర్శనం ఇస్తుంది. అందుకే అనుష్కను సామాన్యులే కాదు... దర్శకులు కూడా ఇష్టపడతారు.రెండేళ్ల విరామం తర్వాత 'ఘాటీ'తో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ ఎవర్‌గ్రీన్ హీరోయిన్‌తో... తమకున్న అనుబంధాన్ని, ఆమెతో కలిసి పనిచేసినవారు ఇలా పంచుకున్నారు...తనంటే గౌరవంస్వీటీ (అనుష్క) గురించి చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే... తను చుట్టూ జరిగే ప్రతీ విషయాన్ని చాలా జాగ్రత్తగా గమనిస్తుంటుంది. 'విక్రమార్కుడు' చేసినప్పుడు ప్రతీ షాట్‌ని చేసి చూపించమనేది. నేను చేసి చూపిస్తే, దాన్ని తనకు అనుగుణంగా మార్చుకుని చకచకా చేసేది. రవితేజతో ఉన్న రొమాంటిక్ సీన్స్ కూడా యాక్ట్ చేసి చూపించమనేది. ఆ సినిమా షూటింగ్ సమయంలోనే తను మా కుటుంబానికి బాగా దగ్గరైంది. ఒక వ్యక్తిగా, నటిగా తనంటే నాకు ఎంతో గౌరవం. నా హృదయంలో ఆమెకు ప్రత్యేక స్థానం ఉంటుంది.– ఎస్.ఎస్.రాజమౌళిఎందరికో స్ఫూర్తి'సూపర్' కోసం హీరోయిన్ వేట మొదలెట్టిన రోజులవి. నా ఫ్రెండ్ చెబితే ముంబయి వెళ్లాను. హొటల్‌లో వెయిట్ చేస్తుండగా ఒక అమ్మాయి వచ్చింది. చూడగానే ఆకర్షణీయంగా అనిపించింది. 'మీ ఫొటో ఏదైనా ఉంటే ఇవ్వండి' అని అడిగితే.. పర్సులోంచి స్టాంప్ సైజులో ఉన్న ఒక ఫొటో ఇచ్చింది. నేను షాక్... నాకు అర్థమైపోయింది ఆమె సినిమా పక్షికాదని. ఆ తర్వాత తనని హైదరాబాద్ తీసుకువచ్చాం. ఎంతో శ్రద్ధగా యాక్టింగ్, డ్యాన్స్ నేర్చుకుంది. 'సూపర్' షూటింగ్ ప్రారంభమయ్యాక.. నాగార్జున 'నీ పేరేంటి' అని అడిగారు. 'స్వీటి' అని చెప్పింది. 'ఈమెకు ఏదైనా పేరు పెడదాం' అని ఆలోచిస్తుండగా మా సినిమాలో పాట పాడడానికి ఒక అమ్మాయి వచ్చింది. తన పేరు అనుష్క. ఆ పేరు అందరికీ నచ్చడంతో అనుష్క పేరు పెట్టాం. అలా ఏమీ తెలియని స్టేజ్ నుంచి ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా ఎదిగిన తీరు అమోఘం. తనలాంటి వాళ్లు అరుదునేను, అనుష్క 'సింగం' కోసం మొదటిసారి కలిసి పనిచేశాం. చెప్తే నమ్మరు... సినిమా విడుదలైన రోజు మూవీ టీమ్ అంతా ఒక థియేటర్‌కు వెళ్లాం. నా ఎంట్రీ కన్నా తన ఎంట్రీ సీన్‌కే థియేటర్‌లో ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. ఒకటే ఈలలు, చప్పట్లు. అనుష్క నటనకు, స్క్రీన్ ప్రజెన్స్‌కు నేనే కాదు... జ్యోతిక కూడా ఫిదా అయిపోయింది. తను చాలా సింపుల్ పర్సన్. తనలాంటి వారు చాలా అరుదు.– సూర్యపెద్ద స్టార్ హీరోఅనుష్క ఎవరినైనా తన మంచితనంతో చంపేయగలదు. 'అరుంధతి' చూశాక తనకి పెద్ద ఫ్యాన్ అయిపోయా. తనకు చరిత్రలో కొన్ని పేజీలు కాదు... ఒక పుస్తకమే ఉంటుంది. నా దృష్టిలో తనొక పెద్ద స్టార్ హీరో. మేమిద్దరం ఒకరినొకరం సరదాగా 'బ్రో' అని పిలుచుకుంటాం.– రానా దగ్గుబాటిక్రేజీ అలవాటుంది...నేను ఇప్పటివరకు చూసిన వాళ్లలో మోస్ట్ స్వీటెస్ట్ పర్సన్ అనుష్క. నిజంగా తను ఒక డైమండ్. ఇండస్ట్రీలో నాకు సాయం చేసిన మొదటి హీరోయిన్ తనే. సెట్‌లో ఎంత జాలీగా ఉన్నా... టేక్ మొదలవ్వగానే చిటికెలో తన పాత్రలోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. తను నవ్వడం మొదలెడితే... ఆపడం ఎవరితరం కాదు. అలా నవ్వుతూనే ఉంటుంది. ఆరోజుకి షూటింగ్ ప్యాకప్ చెప్పేయాల్సిందే. తనకు ఉన్న క్రేజీ అలవాటు ఏమిటంటే... ఫోన్‌ను ఎప్పుడూ సైలెంట్ మోడ్‌లోనే ఉంచుతుంది. మెసేజ్‌లు, కాల్స్ ఏమైనా వస్తే.. ఎప్పటికో చూసుకుని కాల్‌బ్యాక్ చేస్తుంది.

# అల్లరి నరేశ్ కొత్త సినిమా షురూ




అల్లరి నరేశ్ కొత్త సినిమా హైదరాబాద్‌లో మొదలైంది. ఫాంటసీ, కామెడీ కలగలుపుగా రూపొందుతున్న ఈ చిత్రానికి చంద్రమోహన్ దర్శకుడు. రాజేశ్ దండ, నిమ్మకాయల ప్రసాద్ నిర్మాతలు. హాస్య మూవీస్ సంస్థతోపాటు ప్రతిష్ఠాత్మక అన్నపూర్ణ స్టూడియోస్ కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగం కావడం విశేషం. ముహూర్తపు సన్నివేశానికి హీరో నాగచైతన్య క్లాప్ ఇవ్వగా, అగ్ర దర్శకుడు బాబీ కెమెరా స్విచాన్ చేశారు. దర్శకుడు వి.ఐ.ఆనంద్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్‌ని నిర్మాతలకు అందజేశారు.హర్ష్‌కుమార్, సుప్రియ యార్లగడ్డ, అనిల్ సుంకర, జెమినీ కిరణ్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అతిథులంతా చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. ఇది నటుడిగా అల్లరి నరేష్ 65వ సినిమా అని, ఇందులో ఆయన పాత్ర సరికొత్తగా ఉంటుందని, కథ, కథనాలు కూడా కొత్తగా ఉంటాయని మేకర్స్ తెలిపారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానున్న ఈ చిత్రంలో నరేశ్ వీకే, వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి, మురళీధర్‌గౌడ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రాంరెడ్డి, సంగీతం: చేతన్ భరద్వాజ్.

# బిగ్ బాస్ 9 గ్రాండ్ లాంచ్ ప్రోమో వచ్చేసింది



బిగ్ బాస్ తెలుగు 9 గ్రాండ్ లాంచ్‌కు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. ఆదివారం (సెప్టెంబర్ 7) సాయంత్రం 7 గంటలకు బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 గ్రాండ్ లాంఛ్ జరగనుంది. దీనికి సంబంధించి తాజాగా ఓ ప్రోమోను తాజాగా రిలీజ్ చేశారు.సుమారు 2 నిమిషాల 29 సెకన్ల నిడివి ఉన్న ఈ ప్రోమోలో చాలా మంది కంటెస్టెంట్లను మనం అంచనా వేయచ్చు. 'ఊహకందని మార్పులు.. ఊహించని మలుపులు.. డబుల్ హౌజ్‌తో.. డబుల్ జోష్‌తో మీ ముందుకు వచ్చేసింది బిగ్ బాస్ సీజన్ 9ః అని నాగార్జున వాయిస్‌తో ప్రోమో ప్రారంభమైంది. ఎప్పటిలాగే కలర్ ఫుల్ సూట్ లో బిగ్ బాస్ లోకి ఎంట్రీ ఇచ్చారు నాగ్. ముఖ్యంగా నాగార్జున స్టైలిష్ లుక్, స్టైల్, స్వాగ్ అదిరిపోయింది. మరీ ముఖ్యంగా బిగ్ బాస్ హౌస్ ఓ రేంజ్‌లో ఉందనే చెప్పాలి. అయితే ఎప్పటిలాగే ఈ ప్రోమోలో కంటెస్టెంట్ల ఫేస్‌ను రివీల్ చేయకుండా చూపించారు. ప్రోమోలో ఒక సూట్ కేసు పట్టుకుని నడుచుకుంటూ వస్తున్నది మరెవరో కాదు జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్. నిజంగా బిగ్ బాస్ సీజన్ 9 ఇందు వదన, సుందర వదనా వావ్' అంటూ మెగాస్టార్ చిరంజీవి స్లాంగ్ లో చెప్పిన వాయిస్ ను బట్టి అతను కచ్చితంగా ఇమ్మాన్యుయేలే అని అర్థమై పోతుంది. ఇక 'పిక్చర్ అబీ బాకీ హై' అని లక్స్ పాప, హీరోయిన్ ఆశా శైనీ అనడం చూడొచ్చు. ఇక హాకీ స్టిక్ తో కనిపించినది సీరియల్ నటుడు భరణి అని చెప్పవచ్చు.తర్వాత ఓ మేల్ కంటెస్టెంట్ ఒక బాక్స్ పట్టుకుని బిగ్ బాస్ వేదిక పైకి వస్తాడు. 'బాక్స్‌ను తీసుకెళ్లడానికి పర్మిషన్ ఉందా' అని నాగార్జున అడుగుతాడు. 'బిగ్ బాస్ ఇది నా బాడీలో ఓ భాగం. దయచేసి లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి ఇవ్వండి' అని బిగ్ బాస్‌తో చెప్పుకుంటాడు ఆ కంటెస్టెంట్. 'ఏం మీతో తెచ్చుకోడానికి వీల్లేదు' అని బిగ్ బాస్ చెబుతాడు. 'అయితే నేను తిరిగి ఇంటికి వెళ్లిపోతాను' అంటూ ఆ కంటెస్టెంట్ సెల్ఫ్ ఎలిమినేట్ అవుతాడు . దీనికి 'అది మీ ఇష్టం' అని బిగ్ బాస్ అంటాడు. దీంతో 'నువ్వు ఇంటికి వెళ్లిపోవచ్చు. కానీ, బిగ్ బాస్ హౌజ్‌లోకి కాదు' అని నాగార్జున చెబుతాడు. దాంతో ఆ కంటెస్టెంట్ బిగ్ బాస్ హౌస్ లోకి రాకుండానే బయటకు వెళ్లిపోతాడు. ఇక కామనర్స్ క్యాటగిరీలో కల్కి, దాలియాలతో నాగ్ ముచ్చటించిన తీరు నవ్వులు తెప్పించింది.

# నెట్టింట వైరలవుతోన్న హీరో ప్రభాస్ ఆధార్ కార్డు



గతేడాది కల్కి సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగులో బిజీగా ఉంటున్నాడు. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ హారర్ థ్రిల్లర్ కామెడీలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ లో ది రాజా సాబ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది కాకుండా స్పిరిట్, ఫౌజి, సలార్2, కల్కి2 ఇంకా చాలా సినిమాలు ప్రభాస్ పూర్తి చేయాల్సి ఉంది. సినిమాల సంగతి పక్కన పెడితే.. ప్రస్తుతం ప్రభాస్ కు సంబంధించిన ఒక విషయం నెట్టింట బాగా వైరలవుతోంది. అదేంటంటే.. ప్రభాస్ ఆధార్ కార్డు అంటూ ప్రస్తుతం ఒక చిన్న వీడియో నెట్టింట బాగా చక్కర్లు కొడుతోంది. ఈ ఆధార్ కార్డు ప్రకారం ప్రభాస్ అసలు పేరు ఉప్పలపాటి వెంకట సూర్యనారాయణ ప్రభాస్. అతని పుట్టిన తేది 23-10-1979గా ఉంది. ఇందులో కనిపించిన ఆధార్ నంబర్: 5986 6623 9932. అయితే ఇది ఒరిజినల్ నా? లేక ఫేకా అన్నది ఇంకా క్లారిటీ లేదు. అయితే మొత్తానికి సోషల్ మీడియాలో ఇది బాగా వైరలవుతోంది. దీనిని చూసి ప్రభాస్ ఫ్యాన్స్ తెగ మురిసిపోతున్నారు. ముఖ్యంగా ఆధార్ కార్డులో ప్రభాస్ అప్పటి లుక్ చూసి మురిసిపోతున్నారు. ఆధార్ పిక్ లో కూడా డార్లింగ్ హ్యాండ్సమ్ గా ఉన్నాడే! అంటూ క్రేజీ కామెంట్లు పెడుతున్నారుకాగా ఈ ఆధార్ కార్డు ప్రకారం ప్రభాస్ పుట్టిన తేదీ 23-10-1979 అని ఉంది. అంటే ఇప్పుడు డార్లింగ్ వయసు సుమారు 46 సంవత్సరాలు అని తెలుస్తోంది. అయితే ఇప్పటికీ బ్యాచిలర్‌గానే ఉన్నాడు. అభిమానులు మాత్రం తమ హీరో పెళ్లెప్పుడు చేసుకుంటాడా? ఎవరితో ఏడడుగులు నడుస్తాడా? అని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. మరోవైపు ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి కూడా ఈ హీరో పెళ్లి చూడాలని ఆత్రుతగా ఉన్నానంటున్నారు.

# చీరకట్టులో కుర్రాళ్లకు చమట్లు పట్టిస్తున్న యంగ్ బ్యూటీ రమ్య



టాలీవుడ్‌లో కొత్త కొత్త అందాలు ప్రేక్షకులను పలకరిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది ముద్దుగుమ్మలు తమ అందాలతో ఆకట్టుకుంటున్నారు. ఇప్పుడు ఈ బ్యూటీ కూడా తన అందంతో కుర్రాళ్లను కట్టిపడేస్తుంది. ఆమె రమ్య పసుపులేటి.ఈ బ్యూటీ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే.చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ.. రీసెంట్ గా ఓ బ్లాక్ బస్టర్ హిట్ కూడా అందుకుంది. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం ఆమె సొంతం.. ఇప్పటికే కుర్రాళ్ళ గుండెల్లో గూడు కట్టుకుంది ఈ చిన్నది.చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ.. రీసెంట్ గా ఓ బ్లాక్ బస్టర్ హిట్ కూడా అందుకుంది. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం ఆమె సొంతం.. ఇప్పటికే కుర్రాళ్ళ గుండెల్లో గూడు కట్టుకుంది ఈ చిన్నదిసోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. రమ్య పసుపులేటి హుషారు సినిమాతో హీరోయిన్ గా వరుసగా అవకాశాలు అందుకుంటుంది ఈ చిన్నది.సోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. రమ్య పసుపులేటి హుషారు సినిమాతో హీరోయిన్ గా అయ్యింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుం టుంది ఈ చిన్నది.అందం, అభినయం ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్‌తో సినిమాల్లోకి అడుగు పెట్టింది. టిక్ టాక్ వీడియోలు, ఇన్ స్టా గ్రామ్ రీల్స్ ద్వారా ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. హుషారు, ఫస్ట్ ర్యాంక్ రాజు, మైల్స్ ఆఫ్ లవ్, కమిట్‌మెంట్, మారుతి నగర్ సుబ్రమణ్యం అనే సినిమాలు చేసింది.అందం, అభినయం ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్‌తో సినిమాల్లోకి అడుగుపెట్టింది. టిక్ టాక్ వీడియోలు, ఇన్ స్టా గ్రామ్ రీల్స్ ద్వారా ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. నెట్టింట ఈ బ్యూటీ తన అందాలతో కవ్విస్తుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861